

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 243 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, డిసెంబర్, 5, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## యువ వికాసానికి ఇందిరమ్మ రాజ్యంలో...

# బాటలు వేసాం

- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- బస్టాండ్ వద్ద 4 ఎకరాల 31 గుంటల భూమి బస్ డిపో కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ
- గుజరాత్ రాష్ట్రంలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చర్చకు కేంద్ర మంత్రులు సిద్ధమా
- 66 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించాం
- రాబోయే 10 సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం - పేదవాడికి విద్య ఉపాధి వస్తే ఒక తరం బాగు పడుతుంది - పెద్దపల్లి జిల్లాలో నేడు డిపో ఏర్పాటు చేశాం, రేపు రామగుండానికి విమానాశ్రయం తెస్తాం
- పెద్దపెల్లి జిల్లాలో నిర్వహించిన యువ వికాసం విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్.

12లో..

## నిఖార్సైన హైదరాబాదీ

# కొణిజేటి రోశయ్య..



-రోశయ్య సమర్థత వల్లే తెలంగాణ మిగులు
- బడ్జెట్ రాష్ట్రంగా ఆవిష్కృతమైందన్న సీఎం
- నెంబర్ 1గా ఎంతమంది మారినా నెంబర్2 మాత్రం రోశయ్యే ఉండేవారన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్, 4 ,తెలంగాణ పత్రిక :** దివంగత మాజీ సీఎం కొణిజేటి రోశయ్య నిఖార్సైన హైదరాబాదీ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. తనకు రెండు తెలుగు రాష్ట్రాలు సమానమేనని ఆయన ఎప్పుడూ చెప్పేవారన్నారు. రోశయ్య మూడో వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని హైటెక్స్ సెం టర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రోశయ్య నిబద్ధత, సమర్థత వల్లే తెలంగాణ మిగులు బడ్జెట్‌గా ఆవిష్కృతమైందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రోశయ్య తనను ఛాంబర్‌కు పిలిపించుకొని ఎన్నో విలువైన సూచనలు చేశారన్నారు. బాగా మాట్లాడు తున్నానంటూ తనపై ప్రశంసలు కురిపించడంతో పాటు మరింత అధ్యయ నం చేసి శాసనసభకు రావాలని చెప్పారని గుర్తు చేసుకున్నారు. తమిళనాడు గవర్నర్‌గా అద్భుతంగా పని చేశారన్నారు. పాలకపక్షంలో ఉంటే ప్రతిపక్షాన్ని.. ప్రతిపక్షంలో ఉంటే అధికార పార్టీని, సీఎంను ఇరుకున పెట్టే విధానాన్ని ఆయన నుంచి నేర్చుకోవాలన్నారు. అప్పుడు ఎవరు ముఖ్యమంత్రులుగా ఉ న్నా.. నెంబర్ 2 పొజిషన్ మాత్రం రోశయ్యదే అని గుర్తు చేశారు. నెంబర్ వన్‌లో ఉన్న సీఎం మాత్రమే మారుతుం డేవారన్నారు. మర్రి చెన్నారెడ్డి, నేదురమల్లి జనార్ధన్ రెడ్డి, భవనం వెం కట్రామ్, అంజయ్య, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి... ఇలా ఎందరో సీఎంల వద్ద నెంబర్ 2గా ఉన్నారన్నారు. వీరంతా ప్రభుత్వాన్ని ప్రశాంతంగా నడిపించడానికి కారణం రోశయ్యే అన్నా రు. సీఎం కావాలని రోశయ్య ఎప్పుడూ కోరుకోలేదని, కానీ సమయం వచ్చిన ప్పుడు సోనియాగాంధీ ఆయనకు అవకాశం ఇచ్చారని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో...

# బకాసురుడు...?



- అధికారి కానీ అధికారే ... కర్త,క్రియ,కర్మ
- రైతుల సొమ్ము బకాసురుడుగా మింగేస్తున్న వైనం
- ట్యాబ్ ఎంట్రీ పేరుతో లారీలను సరఫరా చేపిస్తున్న ఘనుడు
- మండల కేంద్రం జిసిసి లో చక్రం తిప్పుతున్న బకాసురుడు
- మీడియా ప్రశ్నించినందుకే గుంపుగా దాడికి ప్రయత్నం
- జిసిసి మేనేజర్ సాక్షిగా మీడియా గొంతు నొక్కుతున్న వైనం
- ప్రభుత్వ కార్యాలయంలోనే కార్యక్రమాలు నడిపిస్తున్న ప్రైవేటు వ్యక్తి
- రైతులను నిలువు దోపిడీ చేస్తున్న పట్టించుకోని మేనేజర్
- దళారి వ్యవస్థ నడిపేది మేనేజరే అంటూ భారీ స్థాయిలో ప్రచారం
- పంపకాలు చెడిపోతాయని పసిగట్టి దాడికి ప్రయత్నం
- సాక్షాత్తు మేనేజర్ కార్యాలయంలోని మీడియాపై దాడి

12లో..

# రైతుల సంక్షేమానికి

## రూ.55 వేల కోట్లు ఖర్చు: మంత్రులు



**పెద్దపల్లి,డిసెంబర్ 04,తెలంగాణ పత్రిక:** రైతుల సంక్షేమానికి రూ.55వేల కోట్లు ఖర్చు చేశామని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటి రెడ్డి వెంకట్?రెడ్డి వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం ముగిసిన నేపథ్యంలో విజయోత్సవాలు జరుపుతున్నామని అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన యువ వికాసం విజయోత్సవ కార్యక్రమంలో మొదట మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ ఆవిర్భవించిందని,పెద్దపల్లి జిల్లాలో అత్యధికంగా వరి సాగు అవుతుంద న్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు మొదటి సంవత్సరంలోనే రూ. 55 వేల కోట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖర్చు చేశారని, 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ సొమ్ము ఖాతాలలో జమ చేశామని తెలిపారు. 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 3 రోజులలో డబ్బులు జమ చేశామన్నారు. సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్టు చెప్పారు. భవిష్యత్?లో మరింత మెరుగైన పథకాలతో రైతాంగాన్ని ఆదుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# మళ్లీ అధికారంలోకి వస్తాం

## రాజీవ్ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్, 4 ,తెలంగాణ పత్రిక :** తెలంగాణ తల్లి విగ్రహం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ తీరుపై నిప్పులు చెరిగారు. ఆయన బుద్ధి కురచ బుద్ధి అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ మీద కోపంతో రేవంత్ రెడ్డి.. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చుతున్నారని విమర్శించారు. తన ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి విరమించుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. లేదంటే.. నాలుగేళ్ల తరువాత జరగాల్సిన కార్యక్రమం జరిగి తీరుతుందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాన్ని పెట్టిన స్థానంలో భవిష్యత్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుందని తేల్చి చెప్పారు. 2007లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేసిన కేటీఆర్.. తెలంగాణ సమాజం గొప్పతనానికి తెలంగాణ తల్లి నిదర్శనం అని పేర్కొన్నారు.

## కేజ్రీవాల్, కవితల ప్రతిస్పందన కోరిన ఢిల్లీ హైకోర్టు



న్యూఢిల్లీ,డిసెంబర్ 04: ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈడి పిటిషన్‌పై ప్రతిస్పందించాల్సిందిగా ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్, కవితసహా పలువురు ఆప్ నేతలను ఢిల్లీ హైకోర్టు బుధవారం ఆదేశించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించిన మనీలాం డరింగ్ కేసులో నిందితులకు పోలీసు నివేదిక మరియు ఇతర పత్రాల కాపీలను అందించాలంటూ ట్రయిల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఈడి ఢిల్లీ హైకోర్టులో సవాలు చేసింది. ఈడి పిటిషన్‌తో పాటు ఈ కేసులో స్టే విధించాలని కోరుతూ దాఖలైన దరఖాస్తుపై 40 మంది నిందితులకు జస్టిస్ మనోజ్ కుమార్ ఒహ్రీ నోటీసులు జారీ చేశారు. ఈ కేసు తదుపరి విచారణను 2025 జనవరి 30కి వాయిదా వేశారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్‌తో పాటు పలువురు వ్యాపారవేత్తలు ఈ కేసులో నిందితు లుగా ఉన్నారు.

## కేసీఆర్‌కు బిగ్ షాక్.. పార్టీ ఆఫీస్‌లకు భూకేటాయింపులపై హైకోర్టు సంచలన నిర్ణయం



హైదరాబాద్,డిసెంబర్,4,తెలంగాణ పత్రిక: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులపై హైకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. మాజీ సీఎం కేసీఆర్తో పాటు ప్రస్తుత ప్రభుత్వం కౌం టర్ దాఖలు చేయాలని ఆదేశించింది. బీఆర్ఎస్ అధికారంలో ఉ ండగా.. పార్టీ ఆఫీస్ ల కోసం చౌకగా భూమి కేటాయించారని అప్పటి సీఎం కేసీఆర్ ను ప్రతివాదిగా చేరుస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. దీనిపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కోసం హైదరాబాద్తో పాటు జిల్లాల్లో తక్కువ ధరకు భూములు కేటాయించారని పిటిషనర్ వాదించారు. రూ. 500 కోట్ల విలువైన భూమిని రూ. 5 కోట్లకు కేటాయించారని, గజం రూ.100 చొప్పున కేటాయింపు జరిపినట్లు పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అంతేగాక ప్రతివాదిగా ఉన్న కేసీఆర్ 2022 నుంచి ఇంతవరకు కౌంటర్ దాఖలు చేయలేదని హైకోర్టుకు తెలిపారు.

## జగిత్యాల బార్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న

# మాజీ డి.ఎస్.పి ఎమ్మెల్సీ అభ్యర్థి గంగాధర్

**జగిత్యాల జిల్లా డిసెంబర్04( తెలంగాణ పత్రిక):** జగిత్యాల జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గంగాధర్ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి గంగాధర్ మాట్లాడుతూ టీచర్స్‌కు ఎమ్మెల్సీ ఉన్నట్లుగా న్యాయవాదులకు ఎమ్మెల్సీ నియోజకవర్గం ఉండాలని అన్నారు. 50 సంవత్సరాల క్రితం ఏర్పాటైన ఎమ్మెల్సీ నిర్మాణం ప్రస్తుత అంశాలను దృష్టిలో పెట్టుకొని సవరించావల్సిన అవసరం ఖచ్చితంగా ఉందని అన్నారు. దేశ నిర్మాణం కోసంబాబా సాహెబ్ అంబేద్కర్‌ని న్యాయవాదిగా క్యాబినెట్ లోకి తీసుకుని న్యాయ సేవలను పొందిన విషయాన్ని ఈ సందర్భంగా గంగాధర్ గుర్తు చేస్తూ,విధాన నిర్ణయాల్లో, చట్టాల రూపకల్పనలో, సమాజాన్ని, వ్యవస్థను నిర్దిష్ట రూపంలో దిద్దడంలో చట్టసభలలో న్యాయవాదులు పాత్ర కీలకమైనది, కావున తనను గెలిపించినట్లయితే న్యాయవాదులకు ఎమ్మెల్సీ నియోజకవర్గం సాధనకై పాటుపడతానని వాగ్దానం చేశారు. సమాజంలో ఉన్న సమస్యలపై పోరాటం జరగడం లేదని విద్యావంతులు చట్ట సభల్లో ఉన్నప్పుడే సమసమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు అందుకు విద్యావంతులు చైతన్యంతో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తాను డీఎస్పీ పోస్ట్ ను వదులుకొని ప్రశ్నించే గొంతుకగా ప్రజల ముందుకు వచ్చి, పట్టభద్రుల ఆశీస్సుల తో, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్నానన్నారు. కావున తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి మొదటి (1) ప్రాధాన్యత ఓటుతో గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీగా గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు.ఇట్టి సమావేశంలో లక్ష్మణ్ రెడ్డి జగిత్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ , భాస్కర్ రెడ్డి మాజీ ప్రెసిడెంట్,ప్రముఖ న్యాయవాదులు మహమ్మద్‌సలీం, పుప్పాల సత్యనారాయణ, బిట్ల నర్సయ్య,మల్లయ్య, క్యాస రఘునందన్ రెడ్డి, కొను లక్ష్మణ్, సురేష్ కుమార్, విశాల్ రాజ్, నికిత్ రెడ్డి,శేర్ నర్సారెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులందరూ మూకుమ్మడిగా తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.



## నత్తనడకన.. క్రమబద్ధీకరణ?




ఖమ్మం : జిల్లాలోని పంచాయతీలు, పుర, నగరపాలక సంస్థలు, స్తంభాద్రి పట్టణావృద్ధి సంస్థ పరిధిలో ఎల్ఆర్ఎస్(లేఅవుట్ క్రమబద్ధీకరణ) పథకానికి దరఖాస్తుదారుల నుంచి స్పందన నామమాత్రంగా ఉంది. సంబంధిత అధికారులు వాటిని పూర్తి చేసేందుకు మల్లగుల్లాలు పడుతున్నా.. నిర్దేశించిన లక్ష్యాలు సాధించే అవకాశం మాత్రం కన్పించడం లేదు. రోజువారీ లక్ష్యాలు నిర్దేశించడంతో సిబ్బంది స్థలాల వద్దకు పరుగెడుతున్నా ఆమేరకు దరఖాస్తుదారుల నుంచి స్పందన లేకపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. జిల్లాలో ఎల్ఆర్ఎస్ పథకానికి 99,744 దరఖాస్తులు రాగా, అక్టోబరు ఆఖరు నాటికి కేవలం 11,282 దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తయ్యింది. క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసిన వారికి కష్టాలు తప్పడం లేదు. ఈ దరఖాస్తును కేటాయించిన అధికారులు స్థలాలను పరిశీలించిన అనంతరం వారికి సరైన సమాచారం ఇవ్వకపోవ డం శాపంగా మారింది. ఆ తరువాత ఏం చేయాలో తెలియక దరఖాస్తుదా రులు ఇబ్బందులు పడుతున్నారు. ఫీజుఎంత చెల్లించాలి? వంటి విషయాలు తెలియక సతమతమవుతున్నారు. కొన్ని స్థలాలు వివిధ రకాల కారణాలతో నిషేధిత జాబితాలోకి వెళ్లడంతో వారికి ఏం చేయాలో అంతు చిక్కడం లేదు. ఎప్పటికప్పుడు దీనిపై ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నా వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా దరఖాస్తుల్లో కదలిక లేదనే వాదన వినిపిస్తోంది. పుర, నగరపాలక సంస్థ అధికారులతోపాటు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కలిసి స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి జియో ట్యాగింగ్ చేయాల్సి ఉంటుంది. మూడు శాఖల అధికారులు ఒకేసారి వెళ్లడం ఇబ్బందిగా మారింది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న వివిధశాఖల సిబ్బంది, స్థల యజమాని రెవెన్యూ సిబ్బంది ఆ స్థలంపై వివాదాలు ఏమైనా ఉన్నాయా.. కేసులు ఉన్నాయా.. ప్రభుత్వానిదా.. ప్రైవేటుదా అనేది నిర్ధారిస్తారు. నీటిపారుదలశాఖ ఉద్యోగులు క్రమబద్ధీకరించే స్థలం చెరువులు, నీటిపారుదలశాఖ పరిధిలో ఉందా.. రహదారులు ఏమైనా ఉన్నాయా? అనే అంశాలను పరిశీలిస్తారు.

# పాన్ కార్డు 2.0 అంటే..?

**- ఇప్పుడున్న పాన్‌కార్డులు ఇక పనికిరావా? - పాత పాన్ కార్డుకు,కొత్త దానికి తేడా ఏంటి? - కొత్త కార్డు కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవాలా?**

తెలంగాణ పత్రిక బ్యూరో డిసెంబర్03( తెలంగాణ పత్రిక): పాన్ కార్డ్ ఇప్పుడు ప్రతి ఆర్థిక అవసరానికీ ఎంతో కీలకం. బ్యాంక్ ఖాతా తెరవడం నుంచి బంగారాన్ని భారీ మొత్తంలో కొనడం వరకూ పర్మినెంట్ అకౌంట్ నెంబర్ తప్పనిసరి. ఈ పాన్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని ఇటీవల కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం సుమారు 1435 కోట్ల రూపాయలను ఖర్చు చేయనుంది.పాన్, టాన్, టిన్‌లకు కలిపి ఏకీకృత వ్యవస్థను ఏర్పాటు చేసి, డేటా గోప్యత కోసం మరిన్ని చర్యలను తీసుకోనున్నట్లు ప్రకటించింది.డూప్లికేట్ పాన్, డబుల్ పాన్ వంటి వాటికి చెక్ చెప్పడంతో పాటు వివిధ వ్యవస్థలను బలోపేతం చేసి, పన్నుఎగవేతలను మరింత కట్టడి చేయాలని కేంద్రం యోచిస్తోంది.

**పాన్ కార్డ్ 2.0 అంటే?**

పాన్ 2.0పై తలెత్తే కొన్ని ప్రశ్నలకు కేంద్రం ఇచ్చిన సమాధానాలు ముందుగా చూద్దాం.పన్ను చెల్లింపుదారుల రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన ఈ-గవర్నెన్స్ ప్రాజెక్ట్ ఇది. పాన్ సేవలను అధునాతన టెక్నాలజీతో మరింత సులభతరం చేయడం ప్రధాన ఉద్దేశం. ఈ ప్రాజెక్ట్ కింద పాన్ అలాంట్‌మెంట్, అప్‌డేషన్, కరెక్షన్ వంటి సేవలను ఏకీకృతం చేస్తారు.టాన్ ను ఈ ప్రాజెక్ట్‌లో విలీనం చేయనున్నారు. పాన్‌ను వేగంగా (అథెంటికేషన్, వ్యాలిడేషన్) వెరిఫై చేసుకునే వెసులుబాటును ఫైనాన్షియల్ సంస్థలు, బ్యాంకులు, ప్రభుత్వ ఏజెన్సీలు, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించబోతున్నారు.

**పాత పాన్ కార్డుకు, కొత్తదానికి తేడా ఏంటి?**

పాన్ సంబంధ సేవలను ప్రస్తుతం వివిధ విభాగాలు చూస్తున్నాయి. వాటిలో ఐటీ శాఖకు చెందినఈ-ఫైలింగ్ పోర్టల్, యూటీఐ ఐటీఎస్ఎల్ పోర్టల్, ప్రొటీన్-ఈ గవర్నెన్స్ పోర్టల్ ఉన్నాయి. అయితే కొత్త వ్యవస్థలో పాన్, టాన్ సంబంధ సేవల బాధ్యతలను ఒకే సంస్థ చూసుకుంటుంది. సింగిల్ యూనిఫైడ్ పోర్టల్‌లో టాన్, పాన్‌కు సంబంధించిన పూర్తిస్థాయి




సేవలు అందుబాటులో ఉంటాయి. కొత్తగా పాన్ జారీ, వాటిలో మార్పులు చేర్పులు, ఆన్‌లైన్‌లో పాన్ నిర్ధరణ,కార్డు పునర్ముద్రణ వంటివి ఈ పోర్టల్‌లోనే అందుబాటులో ఉంటాయి.టెక్నాలజీ ఆధారంగా పూర్తిగా పేపర్‌లెస్ విధానం ఉండనుంది. పాన్ కేటాయింపు, కరెక్షన్ వంటివన్నీ ఉచితంగానే చేసుకోవచ్చు. ఈ-పాన్‌ను రిజిస్టర్డ్ మెయిల్ ఐడీకి పంపుతారు.ప్రస్తుతం మనం పాన్ కార్డ్‌ను యూటీఐలో దరఖాస్తు చేసుకుంటే, మళ్లీ ఆ సంస్థ వెబ్‌సైట్‌కు వెళ్లి మాత్రమే కార్డ్ రీప్రింటింగ్, ఈ-పాన్, కరెక్షన్ వంటివి చేసుకుంటున్నాం. ఇప్పుడు ఆ ప్రక్రియకు ఫుల్ స్టాప్ పడుతుంది.అలానే ఆధార్ - పాన్ మిస్‌మ్యాచ్ అయినప్పుడు అప్లికేషన్‌ను సదరు సంస్థకు ప్రాసెసింగ్ కోసం ఫిజికల్‌గా పంపాల్సి వచ్చేది. ఆ ఇబ్బంది కూడా ఇకపై ఉండకపోవచ్చు.

**కొత్త కార్డు కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవాలా?**

పాత కార్డు చెలామణీలో ఉంటుంది. కొత్తగా మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు.ఏదైనా కరెక్షన్ - అప్‌డేషన్ ఉన్నప్పుడు మాత్రమే 2.0 కింద దరఖాస్తు చేసుకుని కొత్త కార్డును పొందొచ్చు. కొత్త వ్యవస్థలో కూడా పాత కార్డులు, నెంబర్లు పనిచేస్తాయని కేంద్రం స్పష్టంగా చెబుతోంది.ఇప్పటికే పాన్ ఉన్న ప్రతి ఒక్కరికీ కొత్త కార్డులను ఐటీ శాఖ పంపించదు అని గమనించాలి.

**క్యూఆర్ కోడ్ తప్పనిసరా?**

ఐదారేళ్లుగా పాన్‌కార్డులు క్యూఆర్ కోడ్‌తోనే వస్తున్నాయి.కొత్త ప్రాజెక్టులో కూడాక్యూఆర్ ఆధారిత వ్యవస్థ ఉంటుంది. కొత్త దానిలో మరింత వేగంగా పాన్ డేటా ప్రాసెస్ అయ్యేలా డైనమిక్ క్యూఆర్ వ్యవస్థ ఉంటుంది.పాన్ కార్డుపై ఉన్న క్యూఆర్ స్కాన్ చేయగానే పేరు, ఫొటో, సంతకం, తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ వంటి వివరాలన్నీ తేలికగా తెలుసుకోవచ్చు. ఇదిబ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సులువుగా ఉంటుంది. పాతపాన్‌ఉన్నవాళ్లు మార్చుకోవడమే మంచిదని పాన్ ప్రాసెసింగ్ ఏజెన్సీ ప్రొటీన్‌టెక్ చెబుతోంది. కొత్త సెక్యూరిటీ ఫీచర్స్ ఉన్న క్యూఆర్ కోడ్ పాన్ కార్డ్ పొందడం మంచిదని సూచిస్తోంది.పర్సనల్ డేటా,పెళ్లి తర్వాత ఇంటిపేరులో మార్పు, అడ్రస్ మార్పు వంటివి ఉన్నప్పుడు పాన్ డేటా అప్‌డేట్ చేసుకోవడం మంచిది.



# మట్టితో గట్టి నిర్మాణాలు!



భద్రాచలం: నాణ్యతతో కూడిన సంప్రదాయ మట్టి నిర్మాణాల తయారీపై భద్రాచలం యువజన శిక్షణ కేంద్రం (వైటీసీ)లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. బెంగుళూరుకు చెందిన నిపుణులు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ముగించనున్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ సూచించారు. మట్టిని బలంగా కుదిపి.. మట్టి పొరలతో భూమి ఆధారంగా పునాది, గోడలు నిర్మిస్తారు. దీన్ని రామ్మెడ్ ఎర్త్ ఫౌండేషన్ విధానం అంటారు. కుదిపి స్థిరీకరించిన మట్టితో ఇటుకలు తయారుచేసే విధానాన్ని కంప్రెస్డ్ స్టెబిలైజ్డ్ ఎర్త్ బ్లాక్స్ (సీఎస్ఈబీ) అని పిలుస్తారు. ఈ మట్టిలో సిమెంట్ లేదా సున్నం కలిపి అధిక పీడనంలో కుదించి ఇటుకలు తయారుచేస్తారు. ఇందుకు చేతితో ఉపయోగించే మిషన్ వాడతారు. వీటిని బట్టీలలో కాల్చాల్సిన అవసరం ఉండదు. వీటి ద్వారా ఎన్ఆర్ఈజీఎస్ నుంచి మరుగుదొడ్లు, స్వయం సహాయక సంఘాలకు షెడ్లు, గ్రామీణ మార్కెట్లు నిర్మించుకోవచ్చునని భావిస్తున్నారు. అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, విద్యాలయాల్లో అదనపు తరగతి గదుల నిర్మాణాలకు ఈ పద్ధతి ఉపయోగపడనుంది.

# పుతిన్‌కు ఉక్రెయిన్ పెనుదెబ్బ!

మాస్కో : ఉక్రెయిన్‌తో గత రెండేండ్లకు పైగా సాగుతున్న యుద్ధంలో రష్యాకు ఊహించని పరిణామాలు ఎదురవుతున్నాయి. రష్యాకు ఉక్రెయిన్‌ను నుంచి ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. యుద్ధం ప్రారంభంలో రష్యా సైనిక చర్య పేరుతో ఉక్రెయిన్ భూభాగంలోకి చొచ్చుకుపోయి దాడులకు పాల్పడగా.. ఇప్పుడు ఉక్రెయిన్ కూడా అదే పంథా తీసుకొన్నది. ఇటీవల రష్యా భూభాగంలోకి ఉక్రెయిన్ బలగాలు వెళ్లాయి. కుర్స్ రీజియన్‌లో దాదాపు వెయ్యి చదరపు కిలోమీటర్ల మేర భూభాగాన్ని తమ అధీనంలోకి తీసుకొన్నామని ఉక్రెయిన్ ఆర్మీ చీఫ్ ఒలెస్కాండర్ సిర్‌స్కీ సోమవారం వెల్లడించారు. సరిహద్దును దాటి రష్యా భూభాగంలోకి చొరబడిన తర్వాత ఉక్రెయిన్ ఆర్మీ చీఫ్ ఈ మేరకు తొలిసారిగా అధికారికంగా స్పందించారు. మరోవైపు రష్యా భూభాగంలోకి తమ బలగాలు వెళ్లిన అంశాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ధ్రువీకరించారు. తాము అధీనంలోకి తీసుకొన్న భూభాగంలోని ప్రజలకు మానవతా సాయం అందించేందుకు ప్రణాళికలు వేయాలని ఆదేశించినట్టు టెలిగ్రామ్‌లో పోస్టు చేసిన వీడియో సందేశంలో తెలిపారు. రష్యా భూభాగంలోకి చొరబాటు సమయంలో కుర్స్ రీజియన్‌లో ఉక్రెయిన్ బలగాలు రసాయనాల ఆయుధాలతో కూడిన షెల్స్‌ను ప్రయోగించాయని రష్యా ప్రభుత్వ మీడియా పేర్కొన్నది. ఈ మేరకు కుర్స్ రీజియన్ గవర్నర్ అలెక్సీ స్మిర్నోవ్ వెల్లడించినట్టు ఉటంకించింది. అయితే తన ఆరోపణలకు



సంబంధించి స్మిర్నోవ్ వద్ద ఏమైనా ఆధారాలు ఉన్నాయా? అనే దానిపై స్పష్టత లేదని రాయిటర్స్ పేర్కొన్నది. గత ఆరు రోజుల ఉక్రెయిన్ బలగాల దాడుల్లో కుర్స్ రీజియన్‌లో 12 మంది పౌరులు మరణించారని, 1.21 లక్షల మందిని ఇతర ప్రాంతాలకు తరలించామని గవర్నర్ స్మిర్నోవ్ పేర్కొన్నారు. కుర్స్ రీజియన్‌లోకి ఉక్రెయిన్ బలగాల చొరబాటుపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా స్పందించారు. కీవ్‌పై మరిన్ని దాడులు ఉంటాయని హెచ్చరించారు. ఇది రష్యా స్థిరత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నమని, గట్టిగా జవాబిస్తామని స్పష్టం చేశారు. ఉక్రెయిన్ బలగాల చొరబాటును ఊహించని రష్యా.. అడ్డుకొనేందుకు ప్రయత్నిస్తున్నది. ఇంకా ముందుకు రాకుండా అడ్డుకొనేందుకు అధిక బలగాలను కుర్స్ రీజియన్‌కు తరలిస్తున్నది.

# విద్యార్థులే భావి భారత నిర్మాతలు

ఖమ్మం: విద్యార్థులే భావి భారత నిర్మాతలు.. వారు చదువుకునే బడులు బాగుంటే బోధన మెరుగుపడుతుందని జిల్లా పాలనాధికారి నమ్మారు. ప్రత్యేక నిధులు మంజూరు చేసి బడులను బాగు చేసేందుకు నడుం బిగించారు. 'అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ'లకు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఇప్పుడు పాఠశాలలు నూతన హంగులు సమకూర్చుకుంటున్నాయి. ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ప్రత్యేక చొరవతో డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ట్రస్టు(డీఎంఎఫ్‌టీ) నుంచి రూ.172.02 కోట్లు విడుదలయ్యాయి. ఖమ్మం పాఠశాలలు రాష్ట్రానికే ఆదర్శంగా రూపుదిద్దుకుంటున్నాయి. సెప్టెంబరు నుంచి నెలకు రూ.57.34 కోట్ల చొప్పున నవంబరు వరకు రూ.172.02 కోట్లు విడుదల చేశారు. ఈ నిధులతో శౌచాలయాల నిర్వహణ, పాఠశాల ప్రాంగణాలు, తరగతి గదుల్లో పరిశుభ్రత, డైనింగ్ హాల్ నిర్వహణ, పచ్చదనం వంటి పనులు చేస్తున్నారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు, తల్లాడ మండలం మిట్టపల్లి, ముదిగొండ మండలం వల్లభి, ఎర్రుపాలెం మండలంలో మీనవోలు తదితర పాఠశాలల్లో ఆకు కూరలు పండిస్తున్నారు. దీంతో ఆయా పాఠశాలల ఆవరణలు కళకళలాడుతున్నాయి. తోటకూర, గోంగూర, పాలకూర, కొత్తిమీర, వంకాయలు, బీరకాయలు, దోస వంటివి సేంద్రియ



పద్ధతిలో పండిస్తున్నారు. మధ్యాహ్న భోజనంలో వీటినే ఉపయోగిస్తున్నారు. ఖాళీ సమయాల్లో బాలబాలికలు తోట పని చేస్తున్నారు. ఖమ్మం నగరంలోని రోటరీనగర్, శాంతినగర్, రాజేంద్రనగర్ ఉన్నత పాఠశాలలతో పాటు మల్లెమడుగు, పాండురంగాపురం తదితర పాఠశాలల్లో విశాలమైన డైనింగ్ హాళ్లు నిర్మించారు. వీటికి అవసరమైన స్టీలు బల్లలను, టేబుళ్లను సరఫరా చేశారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత పరిశుభ్రంగా ఉండేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.

# టెలిగ్రాఫ్ దినపత్రిక ఎడిటర్‌గా బ్రిటన్ మాజీ ప్రధాని..!



లండన్: బ్రిటన్‌కు చెందిన టెలిగ్రాఫ్ దినపత్రికకు..ఎడిటర్‌గా ఆ దేశ మాజీప్రధాని బోరిస్ జాన్సన్ బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఆ దేశానికి చెందిన మీడియా సంస్థలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం టెలిగ్రాఫ్ దినపత్రిక గడ్డురోజులను గడుపుతున్నది. అయితే ఆ పత్రికనునధీమ్ జాహవి కొనుగోలు చేస్తారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్.. నధీమ్ జాహవితోఎడిటర్ పోస్టు గురించి చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.

# ప్రజా పాలనలో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత..

## ఇనుగుర్తికి త్వరలో పోలీస్ స్టేషన్ తీసుకువస్తా..
## ఎమ్మెల్యే డా.మురళి నాయక్.
## బాలికల గురుకులం విసిట్.. రాము తండా జిపి ప్రారంభం..



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 4: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజా సంక్షేమం కోసమే పెద్ద పీట వేసినట్లు ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ ప్రకటించారు.మండల కేంద్రం ఇనుగుర్తి రైతువేదికలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినా అధిగ మిస్తూ 6 గ్యారంటీలను అమలు చేస్తూ, రైతు రుణమాఫీ,రూ.500 బోనస్ఇస్తున్నామన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు సైతం ఇవ్వనున్నట్లు తెలిపారు.మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేస్తామని త్వరలోనే పోలీస్ స్టేషన్ తీసుకువస్తామన్నారు. అనంతరం కొత్తగా ఏర్పడిన రాము తండ జిపి భవనాన్ని ప్రారంభించారు.

**బాలికల గురుకులం విజిట్ :-**

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంను ఎమ్మెల్యే విజిట్ చేశారు. పరిసరాలను చూశారు. స్టోర్ రూమ్ వంట రూమ్ మరుగుదొడ్లు తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉ ంచుకోవాలని,బాలికలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వసతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని బాధ్యులను హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కీర్తన,డిటి రాజు,ఏవో మహేందర్,అంబటి మహేందర్ రెడ్డి,డైరెక్టర్లు మహేందర్ రాము ప్రిన్సిపాల్ జయశ్రీ, మాజీ సర్పంచ్ రామ్మూర్తి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి రాజేందర్ రెడ్డి,బైరు అశోక్ గౌడ్,సతీష్,చిన్నాలకట్టయ్య,తాజుద్దీన్ మీటు నాయక్ వివిధ గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో సీఎం కప్పు 2024 క్రీడలు

## కోకో,కబడ్డీ,వాలీబాల్,అథ్లెటిక్స్, యోగ,ఫుట్బాల్ పోటీలు
## గ్రామపంచాయతీ స్థాయిలో స్పోర్ట్స్ కండక్ట్





**కొడిమ్యాల డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సీఎం కప్ 2024 సంబంధించి మండలంలో గల అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పిఈటిలు మరియు వివిధ గ్రామాలకు సంబంధించినటువంటి సెక్రటరీ లతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ మీటింగ్ లో ఎంపీడీవో మాట్లాడుతూ తేదీ 7 మరియు 8 తేదీలలో గ్రామపంచాయతీ స్థాయిలో స్పోర్ట్స్ కండక్ట్ చేయడం జరుగుతుంది 10, 11, 12 తేదీలలో మండల స్థాయిలో తేదీ 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో సీఎం కప్పు 2024 సంబంధించినటువంటి పోటీలు నిర్వహించబడతాయని తెలపడం జరిగింది ఇట్టి పోటీలకు ఆసక్తి కలవారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలపడం జరిగింది సంబంధిత గ్రామపంచాయతీకి వెళ్లి నమూనా దరఖాస్తులు నింపి ఆధార్ కార్డు ఫోటో మరియు జన్మదిన ధ్రువీకరణ పత్రాన్ని సెక్రెటరీ కి అందజేసినట్లయితే వారు దరఖాస్తులు ఆన్లైన్లో చేయగలరని తెలపడం జరిగింది ఇట్టి పోటీలు మూడు విభాగాలుగా పురుషులు మరియు స్త్రీలు క్యాటగిరీలలో నిర్వహించడం జరుగుతుంది. మొదటిది 14 సంవత్సరాల లోపు గల బాల బాలికలకు రెండో కేటగిరి 18 సంవత్సరాల లోపల గల బాల బాలికలకు మూడవది 18 సంవత్సరాల పైబడినటువంటి వారికి పోటీలు నిర్వహించబడుతున్నాయి కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగ, ఫుట్బాల్ లలో పోటీలు నిర్వహించబడతాయి కావున ఇట్టి పోటీలకు పోటీలకు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకోగలరని కోరనైనది ఇట్టి సమావేశంలో మండల అభివృద్ధి అధికారిని ఇ..స్వరూప మండల విద్యాధికారి ఏ.శ్రీనివాస్ మండల నోడల్ అధికారి ఎం.వెంకటస్వామి మండల ఎస్జిఎఫ్ గేమ్స్ సెక్రెటరీ బూట్ల రాజ మల్లయ్య మరియు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామ సెక్రటరీలు హాజరైనారు.

# బెల్ట్ షాపులను నిషేధించాలని

## గాంధీ విగ్రహానికి వినతి పత్రం



**పాలకుర్తి,డిసెంబర్ 04(తెలంగాణ పత్రిక)**:పాలకుర్తి నియోజకవర్గం లో విచ్చలవిడిగా వెలసిన బెల్ట్ షాపులను నివారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు.బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులను అరికట్టాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపులను నిషేధించి ప్రజల ఆరోగ్యాన్ని రక్షిస్తామని చెప్పినా హామీ ఏమైంది అని వారు ప్రశ్నించారు. పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఆరోగ్యపరంగా తీవ్రంగా నష్టపోతున్నారని బెల్ట్ షాపుల వల్ల యువకులు. కార్మికులు. కష్టజీవులు. రైతులు. గ్రామీణ పట్టణ మద్దతు వారు మద్యం అందుబాటులో ఉండటం వల్ల మద్యానికి బానిసై విచక్షణ కోల్పోయి కుటుంబాల కలహాలకు దారి తీస్తున్నాయని వారన్నారు. అంతేకాకుండా చిన్న చిన్న విషయాలకు గొడవలు పడుతున్నారని బెల్ట్ షాపులను నిరోధించాల్సిన ప్రోహి బిషన్ అండ్ ఎక్స్చేంజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి బెల్ట్ షాపులను పట్టించుకోవడం లేదన్నారు.మద్యం విక్రయాల్లో జనగామ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినట్లుగా ప్రభుత్వ నివేదికలు పత్రికల ద్వారా తెలుస్తున్నాయని అన్నారు. నిబంధనలు పాటించని మద్యం దుకాణాలను తక్షణమే సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రెవెన్యూ పోలీస్ ఎక్సేంజ్ డిపార్ట్మెంట్ లను సమన్వయం చేస్తూ ఫాస్ట్ పోర్సు బృందాన్ని ఏర్పాటు చేసి విస్తృతమైన తనిఖీలు నిర్వహించి బెల్ట్ షాపులను అరికట్టాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదర్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో బైండోవర్ ఉల్లంగిచినందుకు లక్ష జరిమాన..




**జగిత్యాల జిల్లా డిసెంబర్ 4 (తెలంగాణ ప్రతిక)**:జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన ఇదునూరి చందు పై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందర ఒక సంవత్సర కాలానికి లక్ష రూపాయలకు బైండోవర్ చేయగా, అతను బైండోవర్ ను అతిక్రమిస్తు మళ్ళీ గుడుంబా అమ్మడంతో అతనిపై కేసు నమోదు చేసి జగిత్యాల రూరల్ తహసీల్దార్ ముందర హాజరు పరచడంతో అతనికి 1,00,000 (లక్ష రూపాయలు) జరిమానా విధించడం తో ఇదునూరి చందు లక్ష రూపాయలు చలానా కట్టి ఆ రసీదు ను ఎక్సైజ్ సీఐ సర్వేష్ కు అందించారు.ఈ సందర్భంగా జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేష్ మాట్లాడుతూ జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం,కలిగి ఉండటం, అమ్మడం,రవాణా చెయ్యడం మరియు నాటుసారా ముడిసరుకు కలిగి ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి సాఫ్టాల్ పోటీలకు దేవర కార్తీక్ ఎంపిక




**ధర్మసాగర్ డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక):** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ 9వ తరగతి విద్యార్థి దేవర కార్తీక్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్ 17 విభాగంలో నిర్వహించబడిన సాఫ్ట్బాల్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి నిజామాబాదులో డిసెంబర్ 7 నుండి 9 వరకు మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు బి ప్రసన్న తెలియజేశారు.పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రాముడ్డన్ దేవర కార్తీక్ అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోశయ్య వర్ధంతి సభకు కదిలిన పాలకుర్తి ఆర్యవైశ్యులు




**పాలకుర్తి,డిసెంబర్ 04(తెలంగాణ పత్రిక)**:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ కీ"శే" కొనిజేటి రోశయ్య మూడో వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ హైటెక్స్ లో ఏర్పాటుచేసిన వర్ధంతి సభకు జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు డాక్టర్ ఆదేశాల మేరకు పాలకుర్తి మండల ఆర్యవైశ్యులు తరలి వెళ్లారు. ఇట్టి సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యులు హాజరు కానున్నట్లు పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిదరజగదీష్ తెలిపారు.తరలి వెళ్లిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాకసత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి నాగమల్ల సోమేశ్వర్, కోశాధికారి దొడ్డ వెంకటేశ్వర్లు, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, యువజన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు బోనగిరి రంగయ్య, మహిళా ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి తమ్మి స్రవంతి, నంగునూరి రవీందర్, అల్లాడి వెంకటేశ్వర్లు, బిజ్జాల సోమనాథం, అనంతుల వెంకటేశ్వర్లు,మారం రవికుమార్,తమ్మి రాంబాబు, మాదంశెట్టి భాస్కర్,బోనగిరి సాగర్, గజ్జి బాబురావు, కొండ సునీల్, మాశెట్టి శ్రీనివాస్, గజ్జి శ్రీనివాస్, వనమాల శ్రీనివాస్, బోనగిరి భాస్కర్, నవిలి పూరి, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, మాధవిశెట్టి వెంకన్న, గబ్బెట వెంకన్న, రావికంటి ప్రశాంత్, నవిలిపురి రాజు,మరియు మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు ఉన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం

## బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం అంకురార్పణ
## ప్రారంభమైన ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలు





**కొడిమ్యాల డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండల కేంద్రంలోశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయములో అంగరంగ వైభవంగా ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమైనవి బ్రహ్మోత్సవ వేడుకలలో బాగంగా మొదటి రోజు హెూమం మరియు సాయంత్రం పంచామృత అభిషేకం స్వామీ వారి దివ్య దర్శనం జరిగింది.ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు బుదవారం ఉదయం నుంచి ఘనంగా మొదలయ్యాయి. చందన స్వరూపుడైన ఏడువారాల వెంకన్న స్వామి బ్రహ్మోత్సవాలు తిలకించేందుకు భక్తులు వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. కోడిమ్యాలలో పోటెత్తిన భక్తులతో పండుగ వాతావరణం నెలకొంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా మూడు రోజులపాటు కొడిమ్యాలలో శ్రీ లక్ష్మీ. పద్మావతి అమ్మవారు సమేతవెంకటేశ్వర స్వామి వారు విశేష పూజలు, ప్రత్యేక సేవలు అందుకోనున్నారు.ఇట్టి పూజ కార్యక్రమాలు జగన్నాథం విష్ణువర్ధన చార్యులు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు దాతలు గ్రామ ప్రజలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు భక్తులకు స్వామివారి అనేక అనేక మంగళ శాసనములు.

# మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

## ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా మాదిగలంతా పనిచేయాలి
## ఎస్సీ వర్గీకరణ సాధన మాదిగల జేఏసీ ఏర్పాటు

**కొడిమ్యాల డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండల కేంద్రంలో మాదిగ సామాజికవర్గం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గౌరవ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సి వర్గీకరణ సాధనకోసం 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న సందర్భంలో ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అమలు కొరకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కలిపిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. తీర్పును గౌరవిస్తూ గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొట్టమొదటగా ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి దాదాపు ఐదు నెలలు గడుస్తున్న కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని బలపరిచి ఎస్సి వర్గీకరణ సాధించుకోడానికి కొడిమ్యాల మండలంలోని ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించుకుని రాజకీయ పార్టీలకు కుల సంఘాలకు అతీతంగా మదిగలంత ఏకమై పనిచేయాలని తీర్మానించుకుని మాదిగ జేఏసీ ని ఏర్పాటు చేశారు మండల గౌరవ అధ్యక్షులుగా సురుగు శ్రీను(జగన్),మండల అధ్యక్షులుగా పర్లపల్లి ప్రసాద్,మండల ఉపాధ్యక్షులు 1,దుమల నర్సయ్య 2,దోమకొండ నర్సయ్య,మండల ప్రధాన కార్యదర్శిగా 1,సురుగు శ్రీనివాస్ 2,నేరెళ్ళ మహేష్ మండల జనరల్ సెక్రెటరీగా పర్లపల్లి ప్రభుదాస్,పర్లపల్లి ఆనందం మండల ప్రచార కార్యదర్శి 1,ఎలాగుర్తి రవి 2,కొత్తురి స్వామి సహాయ కార్యదర్శి రొడ్డ శరత్ , ఈదురు మహేష్, జలిగపు శేఖర్,కడగండ్ల అంజయ్య,కొల్లపురం రమేష్,సమల్ల అంజయ్య, కోశాధికారి రామంచ లక్ష్మణ్, చిట్యాల స్వామి, కార్యదర్శి దుబ్బాక నారాయణ, కట్ల చిరంజీవి, లింగాల అజయ్,పెంట రాజయ్య,మ్యక రఘుపతి,దుబ్బాక అరుణ్,ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పెంట లక్ష్మణ్, కొత్తూరు కొండయ్య,పెంట రవి, ఉ ండేటి శంకర్, కొత్తురి అంజయ్య, తాండ్రల బాబు,ఉల్లెందుల అశోక్ పర్లపల్లి పోచయ్య,కొత్తురి ప్రేమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారిణికి ఆర్థిక సహాయం

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



**కొడిమ్యాల డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక)** కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన మోడల్ స్కూల్ విద్యార్థిని.హర్యానా రాష్ట్రంలో డిసెంబర్ 7 నుండి 11 వరకు నిర్వహించబడనున్న జాతీయ స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 కబడ్డీ పోటీలలో ఎంపికైన భూక్య గంగోత్రి ని అభినందిస్తూ ప్రోత్సహకము గా 5000 రూపాయల నగదును ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశానుసారం చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మంగళవారం విద్యార్థినికి అందజేశారు. ఎస్ జి ఎఫ్ అండర్ 19 విభాగంలో మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక కావడం సంతోషదాయకమని జాతీయ స్థాయి పోటీలలో గెలుపొంది రావాలని,చొప్పదండి నియోజక వర్గ పేరు నిలపాలని మోడల్ స్కూల్ పాఠశాలకు, పెద్దలకు పేరు తీసుకురావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ విద్యార్థిని తో అన్నారు. ఆర్థిక ప్రోత్సాహం అందించిన చైర్మన్ మహేష్ కు గంగోత్రి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లావణ్య, పి.డి. అనూప్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, సత్యానందం ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమ నేత మాజీ కౌన్సిలర్ మోరె భాస్కర్ మృతికి ఘన నివాళులు

## మాదిగ సంక్షేమ సంఘం (అంబేద్కర్ భవన్) రామవరం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం నాగయ్య గడ్డకు చెందిన తెలంగాణ ఉద్యమ నేత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, దళిత సంఘం నాయకులు మోరె భాస్కర్ (50) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన రామవరం పట్టణంలోని మాదిగ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్, జిల్లా నాయకులు మాటేటి గోపాల్, కూరగాయల శ్రీనివాస్, బొంకురి పోశం, చాట్ల రామారావు, దప్పు కుమార్ ,సిహెచ్ కుమారస్వామి, మాటేటి అంజయ్య, చెరిపల్లి కోటేశ్వరరావు, నమిల్ల శేఖర్, మద్దికుండ గణేష్, నమిల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక):** ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అడవుల సంరక్షణ, అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. జిల్లాలోని గజ్వేల్, సిద్దిపేట హుస్నాబాద్ దుబ్బక అటవీ క్షేత్రాలలో విద్యార్థులు, ప్రజలను సమీకరించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్, సిద్దిపేట క్షేత్రాధికారులు వినాయక్, ఇక్రముద్దీన్, దుబ్బాక, హుస్నాబాద్ క్షేత్రాధికారి సందీప్ కుమార్, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు..

తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

## విషతుల్య రాజధాని..!

భారత రాజధాని ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ప్రతి శీతకాలంలానే ఈ ఏడాదీ పాత కథ పునరావృత్తం అయింది. ఒకపక్క పెరిగిన చలికి తోడు ధూళి నిండిన పొగ లాంటి గాలి, కాలుష్య ఉద్గారాలు, పొరుగున ఉన్న పంజాబ్ %-% హర్యానా లాంటి వ్యవసాయాధారిత రాష్ట్రాల్లో అక్రమంగా సాగుతున్న కొయ్యకాళ్ళ దహనం... అన్నీ కలిసి అతి తీవ్ర వాయు కాలుష్యంగా పరిణమించాయి. వారంగా అదే పరిస్థితి కొనసాగుతూ ఉండడం, వాయునాణ్యతా సూచిక (ఏక్యూఐ) సోమవారం గరిష్ఠంగా దాదాపు 500 మార్కును చేరడంతో సుప్రీమ్ కోర్ట్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. స్కూల్ పిల్లలకు భౌతికంగా తరగతులు నిర్వహించవద్దని ఆదేశాలు ఇవ్వాల్సి వచ్చింది. చివరకు బాకూలో జరుగుతున్న ఐరాస వాతావరణ సదస్సు సైతం ఈ కాలుష్యాన్ని ఆందోళనకరంగా పరిగణించడం, నిపుణులు దీన్ని 'ఆరోగ్య అత్యవసర పరిస్థితి'గా ప్రకటించడం పరిస్థితి తీవ్రతకు తార్కాణం. ఢిల్లీలో సోమవారరా కాలుష్య స్థాయి దీపావళి నాటి రాత్రి కన్నా దాదాపు 40 శాతం ఎక్కువంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఢిల్లీలో సగటు పీఎం 2.5 స్థాయి... భారతీయ ప్రమాణాల కన్నా 14 రెట్లు ఎక్కువ, అదే ఐరాస పర్యావరణ పరిరక్షక సంస్థ (యూఎస్ఈపీఏ) నిర్దేశించిన ప్రమాణాల లెక్కలో అయితే 55 రెట్లు ఎక్కువ నమోదైంది. వాయు నాణ్యత ఇంతలా క్షీణించడం పిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులున్న వారికి ప్రమాదంగా పరిణమిస్తోంది. పీఎం 10 స్థాయిని బట్టి అంచనా వేసే ధూళి కాలుష్యమూ హెచ్చింది. ఆగ్రాలో కళ్ళు పొడుచుకున్నా కనిపించని దట్టమైన పొగ. తాజ్‌మహల్ కట్టడం విషవాయు కౌగిలిలో చేరి, దూరం నుంచి చూపరులకు కనిపించడం మానేసి వారమవుతోంది. మాస్కులు లేకుండా వీధుల్లోకి రాలేని పరిస్థితి. వెరసి, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరమనే దుష్కీర్తి ఢిల్లీకి దక్కింది. స్విస్ గ్రూప్ ఐక్యూ ఎయిర్ తేల్చిన ఈ నిష్ఠురసత్యం ఇన్నేళ్ళ మన బాధ్యతా రాహిత్యానికీ, పాలకుల నిష్క్రియాపరత్వానికీ నిదర్శనం. ఆ మాటకొస్తే, 2018లో కానీ, గడచిన 2023లో కానీ ఏడాదిలో ఏ ఒక్కరోజూ ఢిల్లీలో స్వచ్ఛమైన గాలి లేదని రికార్డులు చెబుతున్నాయంటే ఏమనాలి? కాలుష్యం దేశవ్యాప్తంగా ఉందనీ, నివారణ బాధ్యత రాష్ట్రానిదే కాదు కేంద్రానిది కూడా అని ఢిల్లీ 'ఆప్' సర్కార్ వాదన. కానీ, ఏటేటా శీతకాలంలో రాజధానిలో పెరుగుతూ పోతున్న ఈ కష్టానికి చెక్ పెట్టడంలో పాలకులు ఎందుకు విఫలమయ్యారంటే జవాబు దొరకదు. విమర్శలు వెల్లువెత్తడంతో ఢిల్లీ సర్కార్ కాలుష్య నిరోధానికి యంత్రాల ద్వారా నీటి తుంపర్లు జల్లడం లాంటి చర్యలు చేపడుతోంది. ఇవేవీ చాలక చివరకు ఢిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లలో కృత్రిమ వర్షాలకు అనుమతి ఇవ్వాలని మరోసారి కేంద్రాన్ని అభ్యర్థిస్తోంది. మేఘమథనం జరిపేందుకు ఇప్పటికే పలుమార్లు కేంద్రాన్ని అనుమతి కోరినా, జవాబు లేదన్నది 'ఆప్' ఆరోపణ. ఇలాంటి ప్రయోగాల వల్ల ప్రయోజనమెంత అనేది చర్చనీయాంశమే. అయితే, ప్రజలకు తాత్కాలికంగానైనా ఉపశమనం కలిగించే ఇలాంటి ప్రయత్నాలకు కేంద్రం మొదటే మోకాలడ్డడం సరికాదు. వాయు కాలుష్యం 'అతి తీవ్ర' స్థాయులకు చేరిన నేపథ్యంలో 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్' (గ్రాప్) నాలుగోదశ చర్యలను కఠినంగా అమలు చేయాలన్నది సుప్రీమ్ తాజా ఆదేశం. పాఠశాలల్ని మూసివేయడం, ఆఫీసుకు రాకుండా ఇంటి వద్ద నుంచే పనిచేయడం, పరిశ్రమల మూసివేత లాంటి చర్యలన్నీ నాలుగో దశ కిందకు వస్తాయి. ముప్పు ముంచుకొస్తున్నా మూడో దశ, నాలుగో దశ చర్యల్లో అధికారులు ఆలస్యం చేశారంటూ సర్వోన్నత న్యాయస్థానం చీవాట్లు పెట్టింది. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు షరతులు అమలు చేయాల్సిందేనని కోర్ట్ చెప్పాల్సి వచ్చిందంటే అధికార యంత్రాంగం అలసత్వం ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది. నిద్ర లేచిన ప్రభుత్వం ఇప్పుడిక 'గాప్' నాలుగో దశ కింద వాహనాల రాకపోకలు, భవన నిర్మాణ కార్యకలాపాలపై షరతులు విధించింది. అయితే, దీంతో ఢిల్లీ, పంజాబ్, హర్యానాల్లో దాదాపు 34 లక్షల చిన్న, మధ్యశ్రేణి సంస్థల్లో ఉత్పత్తి దెబ్బతిననుంది. అంటే కాలుష్య పాపం ఆరోగ్యాన్నే కాక ఆర్థికంగానూ కుంగదీస్తుందన్న మాట. ఢిల్లీలో వాహనాల వల్ల అత్యధిక కాలుష్యం సంభవిస్తుంటే, ఎన్‌సీఆర్‌లో పరిశ్రమలు ప్రధాన కాలుష్య కారకాలని ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ (తెరి) 2021లోనే తేల్చింది. అనేకచోట్ల ఇప్పటికీ కట్టెల వాడకం కొనసాగుతోంది. ఇక, పొలాల్లో కొయ్య కాళ్ళ దహనం తాజా దురవస్థకు 40 శాతం కారణమట. అన్నీ కలిసి పీల్చే గాలే విషమయ్యేసరికి, ఢిల్లీ వాసుల ఆయుఃప్రమాణం సగటున ఏడేళ్ళు తగ్గుతోంది. రాజధాని, ఆ పరిసరాల్లోని 3 కోట్ల పైచిలుకు మంది వ్యథ ఇది. నిజానికి, స్వచ్ఛమైన గాలి ప్రాథమిక మానవహక్కని గత నెలతో సహా గత అయిదేళ్ళలో సుప్రీమ్ అనేకసార్లు స్పష్టం చేసింది. వాయునాణ్యతకు చర్యలు చేపట్టాల్సిందిగా కేంద్ర, రాష్ట్రస్థాయి యంత్రాంగాలను ఆదేశించింది. అయినా జరిగింది తక్కువ. సరైన ప్రాణ వాయువు కూడా అందని ఈ పరిస్థితికి ప్రజల నుంచి పాలకుల దాకా అందరూ బాధ్యులే. కాలుష్య నివారణ, నియంత్రణలకు సృజనాత్మక ఆలోచనలు చేయలేకపోవడం ఘోరం. దాహమేసినప్పుడు బావి తవ్వకుండా ఏడాది పొడుగూతా వ్యూహాత్మకంగా చర్యలు చేపట్టడం అవసరం. ఆధునిక సాంకేతికత, ప్రజారవాణా, ప్రజల అలవాట్లలో మార్పులు సహా అనేక అంశాల్లో రాజకీయ కృత నిశ్చయంతో విధాన నిర్ణేతలు పనిచేయాలి. లేదంటే, సాక్షాత్తూ దేశ రాజధానే నివాసయోగ్యం కాక జనం తరలిపోతుండడం చూసి వికసిత భారత్, లక్షల కోట్ల ఆర్థికవ్యవస్థ లాంటివన్నీ వట్టి గాలి మాటలే అనుకోవాల్సి వస్తుంది.

# మాలలు మనువాదులు ఎలా అవుతారు..

భారత రాజ్యాంగానికి లోబడి మాత్రమే సుప్రీంకోర్టు తీర్పులు ఇవ్వాలి. గ్రామాల్లో మాల, మాదిగలు అన్నదమ్ముల లెక్క కలిసి బ్రతుకుతున్న సందర్భంలో ఇట్లాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు మాల మహానాడు అధ్యక్షులు బడుగు శంకర్, అశ్వరావుపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాసరి రామారావు.



**చంద్రుగొండ మండలం డిసెంబర్ 04 ( తెలంగాణ పత్రిక )** మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం తలారి నాగరాజ్ అధ్యక్షతన వారి ఇంటి వద్ద నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు శంకర్, అశ్వరావుపేట నియోజకవర్గం ఉపాధ్యక్షులు దాసరి రామారావు లు మాట్లాడుతూ మందకృష్ణ అంటే గౌరవం అని కానీ వారికి వయసు పెరుగుతున్న కొద్దీ చాదస్తం, అక్కస్, సాటి కులాలపై ఎక్కువ అయిందని అది వారికి వదిలేస్తున్నామని, షెడ్యూల్డ్ కులాలకు పేదలకు బిక్ష పెట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఏకవచనంతో మాట్లాడుతున్నారని వారు అన్నారు. మొన్న డిసెంబర్ ఫస్ట్ న మాలల సింహగర్జన బహిరంగ సభను చూసి తట్టుకోలేక మాట్లాడుతున్నారని, భారత రాజ్యాంగానికి లోబడి మాత్రమే సుప్రీంకోర్టు తీర్పులు ఇవ్వాలి కానీ దొడ్డి దారిలో తీర్పులు ఎలా ఇస్తారని, క్రిమిలేయర్, క్రిస్టియన్స్, ఇవి ప్రాతిపదిక కాదని అంటరానితనం వివక్షత ప్రధానమైనవని ఇవి ఈ సమాజంలో పోలేదని వారు అన్నారు. మాలలది మనువాదం, తొండాట, వన్ సైడ్ లవ్ కాదని, భారత రాజ్యాంగంపై, భారతదేశంలో, సమస్త కులాలపై ప్రేమ ఉందని వారు అన్నారు. వర్గీకరణ తాత ముత్తాతలు దిగివచ్చిన ఆగదని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని, మంత్రి దామోదర్ రాజనర్సింహ, కడియం. కావ్య సీటు సందర్భంలో వారు మాట్లాడిన మాటలు అందరికీ తెలుసని,అది సాధ్యం కాదని వారికి తెలుసు అని అన్నారు. మాల ఎమ్మెల్యేలను ఓడిస్తే, అది తిరిగి వారికి కూడా రిపీట్ అవుతుందని, సాటి కులాన్ని ఈసడించుకోకుండా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి పదవి నుంచి దింపి షెడ్యూల్డ్ కులాల్లో జెండా మోసిన నాయకులకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని, కిషన్ రెడ్డి పోటీ చేసే స్థానంలో షెడ్యూలు కులాల వారికి అవకాశం ఇచ్చి పోటీలో దింపాలని వారు అన్నారు. గ్రామాల్లో మాల, మాదిగలు అన్నదమ్ముల క్క కలిసి తుకుతున్న సందర్భంలో ఇట్లాంటి వ్యాఖ్యలు సమర్థనీయం కాదు అని, 30 సంవత్సరాలు ప్రభుత్వలపై కొట్లాడకుండా సాటి మాల కులంపై విష ప్రచారం చేయడం భావ్యమేనా అని, ప్రభుత్వ రంగం నిర్వీర్యం, సంస్థలన్నీ బహుళ జాతి సంస్థలకు అమ్మకం, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, ఎస్సీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ వీటిపై మాట్లాడకుండా మాలలు దొబ్బి తిన్నారు, తినే కంచాన్ని గుంజుకుంటున్నారు అని పదేపదే అదే అబద్ధాన్ని ప్రతిసారి చెప్పడం కరెక్ట్ కాదని వారు అన్నారు. మొన్న జరిగిన మాలల సింహ గర్జన బహిరంగ సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని మాలలు ఇంకా సంఘటితమై హక్కుల కోసం ద్యమించాలని, రాబోయే రోజుల్లో గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ముఖ్య నాయకులు, ఇల్లంగి. బాలకృష్ణ, తంబళ్ల. మంగయ్య,బేతి. నాగబాబు బేతి. వంశీకృష్ణ, బడుగు బడుగు .గణేష్, కొండా. వంశీ, బేతి .దాసు పోతురాజు. రాజారావు తదితరులు పాల్గొన్నారు..

## బేటి బచావో, భేటీ పడావో అవగాహన సదస్సు

జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో






**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**-మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని, జిల్లా మహిళా సాధికారత కేంద్రం" ఆధ్వర్యంలో "బేటి బచావో" "బేటి పడావో" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ మాట్లాడుతూ.. అమ్మాయిని రక్షించండి, అమ్మాయిని చదివించండి. బాలికలు వాళ్ళకి ఉన్న హక్కులను సద్వియోగము చేసుకోవాలని నేడు అమ్మాయిలకు, మహిళలకు రోజు రోజుకు వారిపై లైంగిక వేదింపులకు, హింసకు గురి అవుతున్నారని, వారికి రక్షణ కరువైందని అమ్మాయిలు వారికి వారు సమస్యలను పరిష్కరించే విధముగా, తల్లి తండ్రులు, సమాజం వారిని గుర్తించే విధముగా మలచుకోవాలని, తల్లి తండ్రులు ఆడపిల్ల అంటె గర్వముగా చెప్పుకునే విధముగా పేరు తీసుకురావాలని తెలియజేశారు. బాల్య వివాహాలు గురించి, హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181,100, 1930 లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో తాత్కాలిక ప్రిన్సిపల్ లలిత, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సౌజన్య, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరుమండలం లో మిల్లర్ ల సంఘం ఎన్నిక

అధ్యక్షులుగా బానోత్ భద్రు

ఉపాధ్యక్షుల గా బానోత్ శ్రీను





**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం లో మిల్లర్ సంఘం (కాంక్రీట్ మిక్సర్ యూనియన్) ను సంఘం సభ్యుల సమక్షంలో ఎకిగ్రీవంగ ఎన్నుకున్నారు. మండల మిల్లర్ సంఘం ( కాంక్రీట్ మిక్సర్ యూనియన్) అధ్యక్షులు గా బానోత్ భద్రు, ఉ పాధ్యక్షులు గా బానోత్ శ్రీను లను ఎకిగ్రీవంగా ఎన్నుకొని, తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిల్లర్ సంఘం సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ఛిద్రమౌతున్న పాలకుర్తి బతుకు చిత్రం

-బిజెపి ఛార్జ్ షీట్ ఆవిష్కరణ




**పాలకుర్తి,డిసెంబర్ 04(తెలంగాణపత్రిక):**కాంగ్రెస్ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సకుటుంబ సపరివార నిరంకుశ కులతత్వ పాలనలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పై బిజెపి విడుదల చేసిన ఛార్జ్ షీట్ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడిన ప్రతి అంశం వారి వ్యక్తిగత లాభపేక్ష తప్పితే అభివృద్ధి పట్ల నిబద్ధత శూన్యం అన్నారు. ఇచ్చిన హామీలు చెన్నూర్ రిజర్వాయర్ నిర్మాణం, నూతన రేషన్ కార్డుల పెన్షన్ ల మంజూరి ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తాగునీరు సదుపాయం కల్పన వంటి భూటకపు హామీలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి అయిన పాలకుర్తి తొర్రూరు కేంద్రాలలో పడగల పెంపుదల వంటి అంశాల్లో మోసం, నియోజకవర్గంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు సబ్ ట్రెజరర్ కార్యాలయము అలాగే నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు, గ్రామీణాభివృద్ధికి ప్రతి గ్రామపంచాయతీ ఏటా 25 లక్షల కేటాయింపు, మినీ టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు వంటి అంశాలతో అధికారం లోకి వచ్చి నేటివరకు ఎలాంటి పనులకు ప్రతిపాదనలు పంపకపోవడం శోచనీయమని అన్నారు. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని అన్నారు ఛార్జ్ షీట్ -1 తరువాత స్థానిక సమస్యలపై ఇదే ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ , నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,పాలకుర్తి, తొర్రూరు,కొడకండ్ల, రాయపర్తి,పెదవంగర మండలాల అధ్యక్షులు దుంపల సంపత్, పల్లె కుమార్,పులిగిల్ల ఉపేందర్, నూనె అనిల్,బొమ్మనబోయిన సుధాకర్, జిల్లా, మండల నాయకులు రచ్చ కుమార్,కమ్మగాని శ్రీకాంత్,కడుదుల నిరంజన్, వడ్లకొండ రవి, భాగాల నవీన్ రెడ్డి,ఎనగందుల శ్రవన్,కాగు నవీన్,ధరావత్ వనిత శ్రీనివాస్,కాసోజు సమ్మయ్య చారి,పబ్బ సంతోష్,పైండ్ల రాజేష్,దేవరాజ్, భాస్కరా చారి, నరసింహ చారి,సోమేశ్వర్, సంతోష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు




**కోరుట్ల (తెలంగాణ పత్రిక )డిసెంబర్ 4.**కోరుట్ల పట్టణంలో ని భవిత కేంద్రం(ఏం ఆర్ సి) నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి శ్రీ గంగుల నరేశం మాట్లాడుతూ సమగ్ర శిక్ష విద్యాశాఖ నుండి దివ్యాంగ విద్యార్థులకు అందే సౌకర్యాలు, ఉపకారణాలు గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఫిజియో థెరపి డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ఫిజియో థెరపి క్యాంపులు నిర్వహిస్తున్నామని, దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆటలా పోటీలలో గెలిచినా దివ్యంగ విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి,ఆనందరావు, సి ఏ ఏచ్ క్రిష్ణమోహన్రావు, ఏ శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల మార్కండేయ వీధి ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దామోదర్, స్పెషల్ టీచర్ ఉపేందర్, భవిత రిసోర్స్ పర్సన్స్ భాగ్యలక్ష్మి, ప్రవంతి, సాయమ్మ మరియు సి. ఆర్. పి లు పి. గంగాధర్, దేవేందర్, కార్తిక్, సి. సి. ఓ రాజేశ్వర్,శేఖర్ లు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ఆధ్వర్యంలో అన్నప్రాసన...

**రాయికల్ డిసెంబర్ 4(తెలంగాణ ప్రతిక):** రాయికల్ మున్సిపల్ పరిధిలో గల



రెండవ అంగన్వాడి కేంద్రంలో ఏడు నెలల పాపకి మున్సిపల్ చైర్మన్ కూర హనుమాన్లు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అంగన్వాడి సేవలు ప్రతి ఒక్క కుటుంబం అందుకోవాలని మరియు గర్భిణీ మొదలుకొని ఆరు సంవత్సరాల పిల్లల వరికి సలహాలు సంప్రదింపులు మరియు రెండు సంవత్సరాల ఆరు నెలల నుండి అంగన్వాడీలో ప్రీ స్కూల్ కు నమోదు చేసుకొని వారికి ఆటపాటలతో విద్య అభ్యసిస్తూ కండరాల అభివృద్ధికి మరియు పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతూ తక్కువ బరువుతో ఉన్న పిల్లలకి హెల్త్ చెకప్ లు చేయిస్తూ వారికి ప్రతినెల వయసుకు సరిపడ పొడవు పొడవుకు సరిపడా బరువు ఉండే విధంగా చూసుకుంటూ వారికి ఇష్టమైన పద్ధతిలో ఆహార పదార్థాలు ఇస్తూ వారి ఎదుగుదలకు తోడ్పడుతూ మరియు కిశోర బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలుపుతూ వయోవృద్ధులకు అనుగుణంగా సేవలందిస్తూ అంగన్వాడి టీచర్ గా చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని మరియు ప్రైవేట్ స్కూల్ కు దీటుగా పిల్లలకి ఇంగ్లీష్ బోధన చేస్తూ వారి ఆలన పాలన చూస్తున్నారు అందు విధంగా కచ్చితంగా ప్రతి ఒక్క పిల్లలని మొదటిగా అంగన్వాడి సెంటర్ కే పంపాలని వారికి ప్రభుత్వమిచ్చే ప్రతి ఒక్క సేవ అందుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వల్ల కొండ మహేష్ , తురగ శ్రీధర్ రెడ్డి గారు , సిడిపిఓ మమత, అంగన్వాడీ టీచర్ ఉప్పుల రమాదేవి, గర్భిణీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి..

-ఎస్సై రమేష్ బాబు



**(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 4 :**సైబర్ మోసాలు,నెరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చిర్ర రమేష్ బాబు ప్రజలకు సూచించారు. మండల కేంద్రం నెల్లికుదురు ప్రధాన కూడలిలో బుధవారం సైబర్ జాగరూకత లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనికి ఎస్ఐ హాజరై మాట్లాడుతూ.. అపరిచితులు పంపే లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుల గణన పేరుతో మోసగాళ్లు తమ తమ ఆధార్ పాన్ కార్డ్ తదితర వివరాలు లింకు ద్వారా క్లిక్ చేయమంటారని హెచ్చరించారు. మోసానికి గురైనట్లు భావిస్తే 1930 టోల్ ఫ్రీ మొబైల్ నెంబర్ కు వెంటనే సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పోలీసులు పాల్గొన్నారు

## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులకు నిరసనగా సంఘీభావ ర్యాలీ

**డిసెంబర్4 (తెలంగాణ పత్రిక)**బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జగిత్యాల లో హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. టౌన్ హాల్ నుండి ప్రారంభమైన ర్యాలీ తహసీల్ చౌరస్తా, పాతబస్టాండ్, టవర్ సర్కిల్, కొత్త బస్టాండ్ మీదుగా నిరసన ర్యాలీ నిర్వహించారు. దాడులను ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హిందూ ఐక్య వేదిక నాయకులు, రాష్ట్రీయ హిందూ మహా సంఘటన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానాల కిషన్, మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో నివసిస్తున్న ( మైనారిటీ ) హిందువులకు బాసటగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. హిందువులను రక్షించడానికి తక్షణమే భారత ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భారత దేశంలో ఉండే మైనారిటీ ప్రజలు ముందుకు వచ్చి బంగ్లాదేశ్ లో ఉండే మైనారిటిలైన హిందువులకు సంఘీభావం తెలపాలని కోరారు. దాడులకు దిగటం సమంజసం కాదని, దాడులు అలాగే కొనసాగితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

**- ఏడాది పాలన వైఫల్యాలపై ఛార్జ్ షీట్ విడుదల చేసిన బి జె పీ**

**-బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట డిసెంబర్ 4( తెలంగాణ పత్రిక (ప్రతినిధి)** నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో నర్సంపేట నియోజకవర్గం యాత్ర ప్రముఖ కట్ల రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై ఛార్జ్ షీట్ విడుదల మరియు పత్రిక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని చార్జ్ షీట్ ను విడుదల చేసిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...**

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని పత్రికా సమావేశం ముఖంగా డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు పేరిట నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తా అని చెప్పారు కానీ ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు కావున ఇప్పటికైనా మీరు రాహుల్ గాంధీ ఇందిరా గాంధీ సోనియా గాంధీ సంకర గాంధీ ఏ పేరు అయన పెట్టుకో కానీ ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సపోటా మిర్చి పండించే ఏకైక ప్రాంతం నర్సంపేట నియోజకవర్గం కావున ఈ ప్రాంతంలో గత 40 సంవత్సరాల నుండి క్రితం నుండే కానాపురం మండలం అశోక్ నగర్ ప్రాంతంలో మిర్చి పరిశోధక కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముగ్గురు ఎమ్మెల్యేలు మారిన ఆ హామీ ఎప్పటి వరకు నెరవేరలేదని తెలియజేశారు. నర్సంపేట లో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వం జాతియ ఆరోగ్య మిషన్ ద్వారా 67 కోట్లపై చిలుకు నిధులను మంజూరు చేస్తే ఆ ప్రభుత్వం మెడికల్ కళాశాలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరియు గౌరవ ప్రస్తుత శాసనసభ్యులు విఫలమైనారు అని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా కూడా ఇప్పటివరకు తెలంగాణ ఎలాంటి అభివృద్ధిని నోచుకోలేదని తెలియజేశారు.మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని ఓటు వేసి అధికారంలోకి తీసుకు వస్తే పరిపాలన చేయడంలో విఫలమై ఇప్పుడు కొత్తగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు అని చెప్పారు.నీళ్లు నిధులు నియామకాల పేరుతో పోరాటాలు చేసి ఆత్మ బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ దొరల పాలనలో పది సంవత్సరాలు ఇబ్బంది పడిందని అందరూ ఆలోచించి మార్పు రావాలని కాంగ్రెస్ కు ఓటు వేశారు కానీ ఇప్పుడు పరిస్థితి మాత్రం దొంగల పాలనల తయారైపోయింది అని తెలియజేశారు. నర్సంపేటలో కొన్ని సంవత్సరంల నుండి వెనుకబడిన ప్రాంతాలు అయినటువంటి శాంతినగర్, లెనిన్ నగర్, ఇందిరమ్మ కాలనీ, పాత నర్సంపేట, తెలంగాణ కాలనీ, వీటిని 11 సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు కనీసం వారి బాధలు చూసిన నాయకుడు లేదు ఇదేనా మార్పు రావడం అంటే అని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా కూడా ఇప్పటివరకు ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేదు. ఇదేనా ప్రజలు కోరుకున్న మార్పు అని డిమాండ్ చేశారు.ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడం కోసం ఇచ్చిన రైతు భరోసా హామీని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే అమలు చేయాలని రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యువ సంకల్పం పేరిట ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పేరిట మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని చేయని యెడల ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ నిలబడి ప్రభుత్వాన్ని మెడలు వంచి నిలదీస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట కాంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మరియు అజ్మీర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, దళిత మోర్చా జిల్లా కో కన్వీనర్ కూనమల్ల పృధ్వీరాజ్, నియోజకవర్గ యాత్ర సహప్రముఖ్ తడుక వినయ్, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్ మరియు బోడ గోల్యా నాయక్, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, యువ మోర్చ నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం బీసీల లెక్కలు తేల్చాల్సిందే

**-బీసీల జనాభా దమాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్ ఇవ్వాలి**

**-బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక)**కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 5వ తేది రోజున ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమానికి కాజీపేట్ రైల్వే స్టేషన్ నుండి బయలు దేరుతున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులకు జెండా ఊపే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్రం త్వరలో చేపడుతున్న జనాభా లెక్కల్లో బీసీల కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశంలో సగభాగానికి పైన ఉన్న బీసీలకు గణాంకాలు లేని కారణంగా విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో వెనుకబడి పోతున్నారని అన్నారు. ఎప్పుడో బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో బీసీలు లెక్కలు తీయడం జరిగిందని ఆ జనాభా లెక్కల ప్రకారం ఇప్పటికి రిజర్వేషన్ అమలవు తున్నాయని, దీనివలన బీసీ లకు తీరని అన్యాయం జరుగుతుంది అని అన్నారు. కేంద్రం ఖచ్చితంగా బీసీల లెక్కలు తీయాల్సిందేనని డిమాండ్ చేశారు. డిసెంబర్ 5వ తేదీ రోజున ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల కులగణన చేపట్టాలని ప్రధాన డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీల మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా బీసీ ముఖ్య నాయకులు హాజరవుతున్నారని అన్నారు. ఢిల్లీకి బయలుదేరిన వారిలో బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జ్ ఆరేగంటి నాగరాజు గౌడ్, బొస్క నాగరాజు , ముత్యాల సాయి గౌడ్, శ్రీకాంత్, మహేందర్, మహేష్, వినోద్, సాయి వరుణ్, అనిల్, తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-1987 - 1988 బ్యాచ్ ఉప్పరపల్లి**



**నర్సంపేట డిసెంబర్ 4( తెలంగాణ పత్రిక (ప్రతినిధి)**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం1987 %బూ% 1988 బ్యాచ్ ఉప్పరపల్లి క్లాస్మేట్స్ గెట్ టు గెదర్ కార్యక్రమం జరిగినది, హాజరైన గురువులు లక్ష్మారెడ్డి , మల్లారెడ్డి , లింగయ్య , జగదీశ్వర్ ,ఋషి సార్ వల్బోజు రవి , మామిడి వీరయ్య , భద్రయ్య , గురువులకు శాలువతో మెమెంటోస్తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 36 సంవత్సరాల తర్వాత కలుసుకొని గత అనుభవాలను పంచుకున్నారు. ఒకరిని ఒకరు పకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధముగా ముందు ముందు సోషల్ గా పలు కార్యక్రమంలో నిర్వహించాలని చెప్పి గురువులు బిసూచించడం జరిగినది .ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాగిశెట్టి ప్రసాద్, అందే యాదగిరి, భూపతి, వీరన్న, అడ్డగట్ల రమేష్, శివకుమార్ సోమేశ్వర్, ఉడుగుల రాజమౌళి, ఉరుల శ్రీనివాసు, దాసరి శ్రీనివాసు, చీకటి శ్రీనివాసు, పసునూరి శ్రీనివాసు, ఎండి షరీఫ్, మోర రమేష్ ,అందే మురళి ,నల్లబెల్లి సాంబయ్య ,సంపత్ కుమార్, సాయి లింగాపురం, పేరయ్య శంకర్, నర్సయ్య రమేష్, గోపాలు, పెండ్లి నరసయ్య మరియు మహిళా సోదరీమణులు చింత కింది రాజమణి, సుమతి జ్యోతి, రజియా ,సరోజన, రేణుక ,రమ, సుజాత,లు పాలుగొన దం జరిగింది.

# ఇస్కాన్ స్వామి చిన్మయ దాస్ ప్రభువును వేంటనే విడుదల చేయాలి

**-బంగ్లాదేశ్ లో హిందువులపై పై దాడులు ఆపాలి**

**హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**




**నర్సంపేట డిసెంబర్ 4( తెలంగాణ పత్రిక (ప్రతినిధి)**నర్సంపేట పట్టణంలో బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్నటువంటి దాడులకు నిరసనగా అలాగే ఇస్కాన్ స్వామి చిన్మయ దాస్ ప్రభువును వేంటనే విడుదల చేయాలనీ హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం లో అధ్యక్షులు మోతె సమ్మిరెడ్డి , ఉపాధ్యక్షులు అంద్రు వనజ ,వి హెచ్ పి కార్యదర్శి వేల్పుల శ్రీధర్ మాట్లాడుతూ... బాంగ్లాదేశ్ లొ హిందువులపై జరుగుతున్నటువంటి దాడులపై మరియు స్వామీజీ ల అరెస్ట్ లపై యావత్ ప్రపంచ దేశాలు స్పంధించలి అక్కడ బలవంతంగా ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్న హిందువులను హిందువులను భయపెట్టి దాడులు చేస్తు రాజీనామా చేపిస్తు దేవాలయాలపై దాడులు చేస్తూ అక్కడి హిందువుల మాన ప్రాణాలు తీస్తున్నారు తక్షణమే యు ఎన్ ఓ కూడా స్పందించి బాంగ్లాదేశ్ లొ మైనారిటీ గా వున్న హిందువుల హక్కులను కాపాడాలని కోరుతూ ప్రపంచ హిందువులు ఏకం కావాలని పిలుపునివ్వడం జరిగింది .ఈ కార్యక్రమం లొ వివిధ హిందూ సంఘాల నాయకులు హిందూ బంధువులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మహా అన్నప్రసాద కార్యక్రమం

**-దాతలుగా సుంకరి సుప్రియ సంతోష్ రెడ్డి,మరో ఏడు కుటుంబాలు**



**నర్సంపేట డిసెంబర్ 4( తెలంగాణ పత్రిక (ప్రతినిధి)**నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మా శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా 21 వ రోజు అన్నప్రసాద ఘనంగా జరిగింది. అన్నదాతలుగా నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి,న్యాయవాది సుంకరి సంతోష్ రెడ్డి తన సతీమణి సుప్రియ పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఉదయం సంతోష్ రెడ్డి కుటుంబ సభ్యులు మహా గణపతి హోమం చేసి అయ్యప్ప స్వామికి పాలు,పెరుగు, నెయ్యి, తేనే లతో పాటు పంచామృత అభిషేకాలు చేయగా ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా,ఫ్రాన్స్ లు మంత్రోచ్చారణతో ప్రత్యేక పూజలు చేపట్టారు.అలాగే వారితో పాటు మహా అన్నప్రసాద దాతలు బండారి సిరివెన్నెల ఆరుషి,మామిడి పద్మ సదానందం, దేసు రాధిక సంపత్,తాల్లపల్లి కల్పన రాము,కొప్పు సుమతీ సుధాకర్, అలేటి దైవిక్,చెలకలపల్లి శ్రీమాత రమేష్ ,దంపతులతో పూజలు నిర్వహించి మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు,పబ్బా రమేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు,శ్రీరాముల శంకరయ్య,చకిలం కృష్ణమూర్తి,తక్కలపల్లి యుగంధర్ రావు,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు బొద్దుల దివాకర్,వజినపెల్లి శ్రీనివాస్,సహాయ కోశాధికారి అనంతుల రామనారాయణ,ముఖ్య సలహాదారులు మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్,శ్రీరాముల ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్,బాల్నే సర్వేశం,చింతల నిరంజన్,చిలువేరు వెంకటారాజం, మిడిదొడ్డి బాబురావు,భూపతి లక్ష్మీనారాయణలు,ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి,రాజేంద్రప్రసాద్ రెడ్డి,కందుల శ్రీనివాస్ గౌడ్,గురుస్వాములు సంజీవరావు,యాదగిరి,భరత్ కుమార్,పూల శ్రీదర్,భీరం రవీందర్ రెడ్డి,జూన్నూరి చంద్రమౌళి, ఆలయ సిబ్బంది దేశి రాము,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు మోరె భాస్కర్ మృతికి ఘన నివాళులర్పించిన

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా, రేగ ,దిండిగల.**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక కొత్తగూడెం** : తెలంగాణ ఉద్యమకారుడు మోరె భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందాడని తెలిసి వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్థివ దేహాన్నికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మరియు గ్రంథాల మాజీ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, ఐఎన్టియుసి నాయకులు ఎండి రజాక్, ఎస్కే గౌస్ భాయ్, సిహెచ్ కుమారస్వామి, మల్లారపు కొమురయ్య, ఎజ్జాల శ్రీనివాస్,కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ చైతన్య విద్యార్థులు

**-నర్సంపేట అటవీ శాఖ ఆధ్వర్యంలో**



**నర్సంపేట డిసెంబర్ 4( తెలంగాణ పత్రిక (ప్రతినిధి)**నర్సంపేట శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థి విద్యార్థులు స్థానిక అటవీశాఖ వారు నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ –వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ వారు నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ – వన్యప్రాణి సంరక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించి, గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ రీనా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... పర్యావరణం రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, పర్యావరణాన్ని రక్షించకుంటే మానవ మనుగడకే ప్రమాదం ఉందని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. పర్యావరణాన్ని కాపాడినట్లైతే అది తిరిగి మనల్ని కాపాడుతుంది అని వివరించారు. స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ రావు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలని పర్యావరణాన్ని కాపాడాలని అదేవిధంగా వన్యప్రాణులను కూడా సంరక్షించారని కోరడం జరిగింది... ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల కాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని తెలియజేయడం జరిగింది.

# ఇ ం జం సమ్మక్క మాదిగ ఘనంగా నివాళ్ళు అర్పించిన దళిత రత్న నెమలి నర్సయ్యమాదిగ



**తెలంగాణ పత్రిక డిశంబర్ 4,(ములుగు జిల్లా ప్రతినిధి )** మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి మహాజన సోషలిస్టు పార్టీ,ములుగు జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ములుగు ప్రాంతంలో మొట్ట మొదటి కమ్యూనిస్టు పోరాట యోధులు ఇంజం కొమరన్న మాదిగ గారి వదినమ్మ ఇంజం సమ్మక్క అకాలంగా మృతి చెందడం బాధాకరం అని నేడు జరుగుతున్న దశదినకర్మ కార్యక్రమానికి హాజరై నివాళులర్పి స్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మొదటి తరం నాయకులు దళితరత్ననెమలి.నర్సయ్యమాదిగ,ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్,ఎమ్మార్పీఎస్ చతీస్ ఘడ్ స్టేట్ సమన్వయకర్త గుగ్గిళ్ళ నరేందర్ మాదిగ, ఎమ్మెస్సార్ ఎలక్ట్రానిక్ ఛానల్ అధినేత మాట్లా సంపత్ మాదిగ, భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ కుమ్మరి సాగర్ మాదిగ దళిత సంఘాల సీనియర్ నాయకులు కాకి రవీందర్ ఏ రవిపాల్ మాదిగ, బోరాములు మాదిగ అర్ పి ఐ పార్టీ జిల్లా కార్యదర్శి నక్క చిన్న రాజు మాదిగ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎక్సైజ్ నీడలో.. కల్తీ కల్లు దందా.!?

**- ఫిర్యాదు చేసిన వారి పేర్లు నిర్వాహకులకు తెలుపుటలో ఆంతర్యం ఎంటో.?**

**- రోడ్డున పడుతున్న పేద కుటుంబాలు.!**

**- కల్తీ కల్లుపై తయారీపై మండిపడుతున్న ప్రజలు**

**దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్04 (తెలంగాణ పత్రిక):** దుబ్బాక నియోజకవర్గంలో ఎక్సైజ్ అధికారుల పుణ్యమా అని కల్తీ కల్లు దందా "మూడు పువ్వులు ఆరు కాయలు" అన్నట్టు నిత్యం వర్ధిల్లుతుంది. పొరపాటున కల్తీ కల్లు తయారీని ఆపివేస్తారేమో అని ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లైతే.ఫిర్యాదు చేసిన వెంటనే కల్తీ కల్లు తయారు చేస్తున్న వారికి ఫిర్యాదుదారు పేర్లు తలసిపోవడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఫిర్యాదు చేసిన వారిని కల్తీ కల్లు తయారీదారులు నానా రకాల బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉండగా అనేక పేద నిరుపేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మత్తు పదార్థాలు కలిపి తయారు చేసిన కల్తీ కల్లుకు అలవాటు పడిన వారి జీవితాలు ఛిద్రమౌతున్నాయి. ఆర్థిక, ఆరోగ్య, కుటుంబ పరమైన నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి రావడానికి కారణమవుతుంది. కల్తీ కల్లు తాగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టింపు లేకుండా.. సమాజంలో కల్తీని అరికట్టాల్సిన వారే కల్తీకి ఆజ్యం పోస్తున్నారు.ఏం చేయాలో తోచక ఎక్సైజ్ అధికారులపై ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. కల్తీ కల్లు దందా సాగడానికి ముమ్మాటికి ఎక్సైజ్ అధికారులే కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా కల్తీకల్లు దందా జోరుగా నడుస్తుంది. కల్తీ కల్లు తయారీ విచ్చల విడిగా సాగడంతో ఎంతో మంది కాపురాలు రోడ్డున పడుతున్నాయి.కల్తీ కల్లు తాగిన వారు ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటూ ఉండగా. కల్తీ కల్లు తయారీదారులు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నారు. డైజీ ఫామ్, ఆల్ఫ్రోజోలాం వంటి మత్తు పదార్థాలు కలిపి కల్తీ కల్లును తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కల్తీ కల్లుపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు.అది కాకుండా ఎక్సైజ్ అధికారులు ఎవరు ఫిర్యాదు చేస్తే ఫిర్యాదుదారుల పేర్లు సదరు కల్లు దుకాణాల యజమానులకు చెప్తున్నారు. దానివల్ల ఫిర్యాదు చేయడానికి కూడా ప్రజలు వెనుకడుగు వేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో కల్లు తయారీదారులు రెచ్చిపోయి యదేచ్ఛగా మరీ కల్తీ కల్లును తయారు చేస్తున్నారు. ఉమ్మడి దౌల్తాబాద్ మండలంలో కల్తీ కల్లు యధేచ్ఛగా తయారవుతోంది. ప్రతిరోజు కొన్ని వేల లీటర్ల కల్తీ కల్లు తయారై జనం మధ్యకు వెళ్తోంది. మత్తు పదార్థాలను కలిపి తయారు చేసే డిపోలు ఉమ్మడి మండల వ్యాప్తంగా 30 నుంచి 40 వరకు ఉన్నాయని సమాచారం. ఈ డిపోల నుంచి నిత్యం వేలాది సీసాల కల్తీ కల్లు జనం మధ్యకు వెళ్తోంది. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప మిగతా



సమయంలో ఎక్సైజ్ అధికారులు స్పందించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి దౌల్తాబాద్ మండలంలో పెద్దగా తాటి, ఈత చెట్లు లేవు. కానీ ఇంత కల్లు ఎక్కడి నుంచి వస్తోంది అన్నది మాత్రం కొంచెం సందేహించాల్సిందే. గ్రామాలలో వ్యవసాయం కూలి పనులు చేసుకునే సామాన్య ప్రజలు కల్లు తాగడం సర్వసాధారణం. అదే అదునుగా భావించి కొంతమంది కల్లు వ్యాపారులు అక్రమ దనార్జనకు ఆశపడి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఇకనైనా ఎక్సైజ్ అధికారుల తీరు మార్చుకోవాలని. స్పందించి కల్తీకల్లు వ్యాపారాన్ని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నేషనల్ అచీవ్మెంట్ సర్వే- 2024 పరీక్ష నిర్వహించిన

**రామవరం లోని మోడ్రన్ ఇక్రా స్కూల్ యాజమాన్యం.**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక కొత్తగూడెం** : నేషనల్ అచీవ్మెంట్ సర్వే -2024 కొత్తగూడెం మున్సిపాలిటీ 12వ వార్డు లోని సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇక్రా స్కూల్ నేషనల్ అచీవ్మెంట్ సర్వే -2024 పరీక్ష నిర్వహించబడింది.విద్యార్థుల్లో సామర్థ్యాన్ని అంచనా వేయడానికి, ఉపాధ్యాయులు బోధనా పద్ధతులు, సామర్థ్యాన్ని అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఈ (ఎన్ఎఎస్ఎ) నేషనల్ అచీవ్మెంట్ సర్వే లో బాగంగా రాష్ట్రంలోని కొన్ని పాఠశాలల్లో ఎన్నుకుని 3వ, 6వ, 9వ, తరగతి వారికి లెక్కలు, ఇంగ్లీష్, సైన్స్ లో పరీక్షలు నిర్వహిస్తారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కూడా సర్వే చేసి రాష్ట్రంలోని విద్యా ఎలా సాగుతుందో అంచనా వేస్తారు.ఇందులో భాగంగా ఈరోజు మోడ్రన్ ఇక్రా పాఠశాలలో పరీక్ష నిర్వహించారు.ఇందులో ఫీల్డ్ ఆఫీసర్ బి. స్పందన, రమ్యా, శశికళ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, సల్మా, సరస్వతి కృష్ణ కుమారి. తదితరులు పాల్గొన్నారు.

# ఘన్ పూర్ నియోజకవర్గాన్ని రూ. 1000 కోట్లతో అభివృద్ధి

**-కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే అద్భుత విజయాలు సాధించింది**

**-నిన్నటితో ఎమ్మెల్యేగా ఎన్నికై సంవత్సరం పూర్తి అయింది**

**-నాపై నమ్మకంతో నన్ను ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**-స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి ఎంత చేసిన, ఎం చేసిన తక్కువే**

**-ఈ ఏడాది కాలంలోనే నియోజకవర్గంలో రూ. 745 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు**

**-మార్చి 31వరకు రూ.1000కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించే బాధ్యత నాది**

**-ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి**

**-కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలను సాక్ష్యాలతో నిరూపించడానికి సిద్ధం**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక)**మార్చి 31 2025వరకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 1000కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించే పూర్తి బాధ్యత నాదేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. బుధవారం స్టేషన్ ఘనపూర్, చిల్పూర్ మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన 20మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ. 20లక్షల 02 వేల 320 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 37మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 11లక్షల 24వేల 500 రూపాయల విలువగల చెక్కులను, చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్స్ లో చిల్పూర్ మండలానికి చెందిన 28మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ. 28లక్షల 03వేల 248రూపాయల విలువగల చెక్కులను అలాగే 20మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 6లక్షల 03వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగాగడిచిన సంవత్సరం నుండి కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి, %బూజ% ల ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ లక్ష్మి దరఖాస్తు చేసుకున్న నెల రోజులలోగా చెక్కులు అందే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అవినీతికి ఆస్కారం లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గా ఎన్నికై నిన్నటితో సంవత్సరం పూర్తి చేసుకొని నేడు రెండవ సంవత్సరంలో అడుగు పెట్టానని, నాపై నమ్మకంతో నన్ను ఆదరించి ఆశీర్వదించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకోలేనిదని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి ఎంత చెసిన, ఎం చేసిన తక్కువేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.











## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం





**గంగాధర టౌన్, డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక) :** గంగాధర మండలం కురిక్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరికీ బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు.18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరాల లోపు అబ్బాయికి పెళ్లి చేయవద్దని

పిల్లలు ఫోన్ ఎక్కువగా వినియోగించకూడదు అని ఫోన్ ద్వారా కలిగే అనర్థాల గురించి వివరించారు. పిల్లలకు ఏమైనా సమస్యలు వచ్చినట్లయితే 1098 కు కాల్ చేయవచ్చని కొత్త వాళ్లను ఎవరిని నమ్మకూడదు అని బయటకు వెళ్ళినప్పుడు జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు చదువుపై ఎక్కువగా శ్రద్ధ పెట్టి మంచి ఉన్నత స్థాయికి చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కమల, సిడిపీఓ కస్తూరి, డిసిపిఓ పర్వీన్, సూపర్వైజర్ రేణుక, ఐసిపిఎస్ కవిత, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ వెంకటలక్ష్మి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దీవ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి

**న ఉపాధ్యాయురాలు(ఐ ఈ ఆర్ పి ) సంధ్యారాణి**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న**

**మండల విద్యాధికారి జయరాజు**

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ చింతలమనేపల్లి డిసెంబర్ డిసెంబర్ 04**:తెలంగాణ పత్రిక కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి మండల కేంద్రంలోని దివ్యాంగ పిల్ల ల ప్రతేక్య పాఠశాలలో ది వ్యాంగ ప్రత్యేక అవసరా లు పిల్లలకు విద్యాబోధన చేస్తున్నటువంటి ఉ పాధ్యా యురాలు సంధ్యారాణి అధ్యక్ష తన జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవవేడుకల కార్యక్రమానికి మండల విద్యాధికారి జయరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక అవసరాల పిల్లల విద్య బోధన చేస్తున్న ఉపాధ్యాయురాలు సంధ్యారాణి దివ్యాంగ పిల్లలతో కలిసి కేకు కట్ చేసి స్వీట్లు పంచి అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం ఉపాధ్యాయురాలు సంధ్యారాణి తోపాటు(దివ్యాంగ)ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రపంచ దివ్యంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి జయరాజు మాట్లాడుతూ!మనలో ఉన్న లోపాలను చూసి బాధపడ వద్దని,బాధను వదిలి ముందడుగు వేయాలని,మీ ప్రతి భను చూస్తే మీరు సకలంగులకు తక్కువేమి కాదని, మీలోని చిన్న లోపాలను చూసుకొని మానసికంగా కుంగి పోవద్దని,కాలు చే తులు లేకున్నా



మీ ప్రతిభను బయటకు తీసుకువచ్చానారు. ఆత్మవిశ్వాసంతో అడుగులు వేయాలని ఆకాశమే హద్దుగా ఎదిగే శక్తి మీ సొంతం కావచ్చని ఆత్మ న్యూనత అవ సరం లేదని,ఆత్మస్థైర్యం తో ముందుకు నడవాలని, అవయవలోపాలను మన తప్పులుగా భావించి ఆవే దనకు లోను కాకూడదని అన్నారు. కష్టపడి అంగవై కల్యాన్ని జయించాలని అప్పుడు మీ విజయాన్ని ప్రపంచమే గౌరవిస్తుందని ఐక్యంగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రభు త్వం మీకు అండగా ఉ ం టుందని అన్నారు. పిల్లలకి ఆటలపోటీలు నిర్వహించడం జరిగింది. ప్రతివిద్యార్థి కి బహుమతులు ఇవ్వండి జరిగింది,ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాల పిల్లల ఉపాధ్యా యురాలు సంధ్యారాణి, సి ఆర్ పి రవీంద్రనాథ్,మురళిసార్ ,ప్రీతి మేడం స్పెషల్ ఎడ్యుకేటర్ దాసరి మౌనిక అంగవై కల్య పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పంబ ఆరాట్ మహొత్సవ కార్యక్రమానికి పెద్ది కి ఆహ్వాన లేఖ

**-శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్,**

**-నర్సంపేట అయ్యప్ప స్వాములు...**

**నర్సంపేట డిసెంబర్ 4( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ వారు ప్రతి సంవత్సరం 09.12.2024 నిర్వహిస్తున్న పంబా ఆరాట్ మహొత్సవ కార్యక్రమానికి ఈరోజు నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని ఆహ్వానించడం జరిగింది..అయ్యప్ప స్వామి భక్తునిగా గత 21 సంవత్సరాలుగా పంబా ఆరాట్ మహా అన్నదాన ( ప%శీ%బా సద్ది) కార్యక్రమానికి దాతగా పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహిస్తున్నారు.ఈ



కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ , అధ్యక్షులు సైప సురేష్ ,కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి , కోశాధికారి దొడ్డ రవీందర్ , మరియు ఇతర ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు...

# మాచారెడ్డి మండల కేంద్రం ఏం.పి.డి.ఒ.

**కాంప్లెక్స్ లోని శిథిలావస్థలో ఉన్న భవనం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రజలది డిసెంబర్ 4:**బుధవారం పరిశీలించారు. ఆ భవన స్థానంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించడానికి పరిశీలన చేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం మాచారెడ్డి మెయిన్ రోడ్డులో చెత్త వేయడం ద్వారా చెత్త కుప్ప



పేరుకుకొని పోయింది, అట్టి విషయంలో జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు సజావుగా జరుపాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాల్ని నిరంతరంగా ప్రతీ రోజూ నిర్వహించాలని, రోడ్లపై చెత్త కనబడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ గోపి బాబు, పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.

# గ్రూప్-2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

**నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరిధిలో ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రీజనల్ కో-ఆర్డినేటర్లు, ఎ.ఆర్.సి.లు, సి.ఎస్.లు, ఎ.సి. ఎస్.లు, పరిశీలకులు, రూట్ అధికారులకు గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరుగనున్న గ్రూప్-2 పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్య పర్యవేక్షకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, సూపర్‌వైజర్లు, శాఖ అధికారులు, ఇన్విజిలేటర్లు ఇతర సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య, పోలీసు సిబ్బంది, త్రాగునీరు,



మూత్రశాలలు, కనీస వసతులు కల్పించడం జరుగుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా సౌకర్యాలు కల్పించడంతో పాటు వినత స్థాయి ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోనికి వచ్చే అభ్యర్థులు తప్పనిసరిగా నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది పరీక్ష నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆకస్మిక తనిఖీ

**నర్సంపేట డిసెంబర్ 4( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**చెన్నారావుపేట మండలం లోని అమీనాబాద్ గ్రామంలో ఉండబడిన ప్రభుత్వ మోడల్ పాఠశాల లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.. పాఠశాల లో విద్యార్థుల సౌకర్యాలను పాఠశాల ప్రిన్సిపల్ ని అడిగి తెలుసుకున్నారు. అలాగే పరిసరాలను పరిశీలించి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.విద్యార్థులకు అందించే ఫుడ్ పట్ల జాగ్రత్త వహించాలని పాఠశాల ప్రిన్సిపాల్ కి సూచించారు.. ఈ కార్యక్రమంలో వీరి వెంట మండల అధ్యక్షులు జిల్లా నియోజకవర్గ మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు..



# వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి యే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం

### -సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక** )వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం రోజున 43వ డివిజన్ పరిధిలోని పలు కాలనీల సుమారు రూ. 3కోట్ల 11 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు.. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని, సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్విని తనాజి వాకడే, స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఈదుర్ల అరుణ – విక్టర్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ప్రకాష్, డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాష్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గంట నరేందర్ రెడ్డి, కొమురెల్లి యాదవ్, సుభాకర్ యూత్ నాయకులు శివరాంకృష్ణ, బాబ్జి, నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## స్మార్ట్ సిటీ నిధులతో కాజీపేట జంక్షన్‌సుందరీకరణ



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక)**కాజీపేట చౌరస్తాలో సుందరీకరణ అభివృద్ధి పనులను స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టామని, ఈ నిధులతో నరగ మంతా అభివృద్ధి పనులు చేశామని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.

మంగళవారం కాజీపేట చౌరస్తాలో రూ.28 లక్షల నిధులతో జంక్షన్ సుందరీకరణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాజీపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఆ దిశగా చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, మునిసిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, స్థానిక కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలీ, సంకు నర్సింగరావు, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, బంక సంపత్, అజార్, ఇప్ప శ్రీకాంత్, పోగుల శ్రీను, దొంగల కుమార్, అశోక్, రాజేశ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 04: తెలంగాణ పత్రిక** పాఠశాలలో గుణాత్మక విద్య, బోధన కూడిన పరిశుభ్రతతో కూడిన మెనూ ప్రకారం జిల్లాలో అన్ని సంక్షేమ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చేగుంట మండలంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ కూరగాయల నాణ్యత, పప్పు దినుసులు, విద్యార్థినిలకు వడ్డించే ఆహారపార్థాలను భోజనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థినుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో 105 సంక్షేమ, రెసిడెన్షియల్, పాఠశాలలు, వసతిగృహాల్లో 1000 అంగన్వాడి సెంటర్లు, 921 ఉన్నత,ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలుకలవని వీటన్నిటిని పటిష్ఠ పర్యవేక్షణకు జిల్లాస్థాయిలో జిల్లా అదనపు కలెక్టర్, డివిజనల్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి అన్ని సంక్షేమ పాఠశాలలతో పాటు, అంగన్వాడి సెంటర్స్ ను ప్రభుత్వ పాఠశాలలను తనిఖీలు నిర్వహించి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక ప్రొఫార్మాలో పాఠశాలలో ఏర్పడిన సమస్యలను పొందుపరిచి ఆ నివేదికల ఆధారంగా లోటుపాట్లను సవరించుకొని విద్యార్థులకు గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందిస్తున్నామన్నారు. ఆహార పదార్థాలు కూరగాయలు పప్పు దినుసులు, కాలం చెల్లినవి ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని, అలాంటి వస్తువులు వాడటం వల్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశాలు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో వంట ఉండే విధానంలో వడ్డించే విధానంలో సమూల మార్పులు కనపడాలని, వంట వండిన తర్వాత ఆహార పదార్థాలను టెస్టింగ్ చేసిన తర్వాత విద్యార్థులకు వడ్డించాలని ఇలా జరిగిన పక్షంలో



ఆహారంలో ఏమైనా నాణ్యత లోపిస్తే ముందుగానే గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. జిల్లాలో అన్ని సంక్షేమ పాఠశాలలు ఉన్నత పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లలో క్షేత్రస్థాయి పర్యటనలు మెనూ విషయంలో విద్యార్థుల ద్వారా సానుకూల స్పందన కనబడుతుందని పరిస్థితులన్నీ చక్కదిద్దుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలతో పాటు నాణ్యమైన మెనూ విషయంలో కూడా ఎటువంటి సమస్యలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీఓ జై చంద్రారెడ్డి, చేగుంట తహసీల్దార్ నారాయణ, సంబంధిత కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభను విజయవంతం చేయండి

### - ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు



**హుజురాబాద్ డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక)**కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేశారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబె ల్లి సంపత్ రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడం కోసం రేపు సాయంత్రం 4 గంటలకు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు ముఖ్య అతిథిగా

కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి రానున్నారని తెలిపారు. కావున బిజెపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని సంపత్ రావు ఒక ప్రకటనలో కోరారు.

# ఉపాధి హామినీ ఎత్తివేతకు కేంద్రప్రభుత్వం చేస్తున్న కుట్రలను మానుకోవాలని

### - బడ్జెట్ ను పెంచాలని డిసెంబరు 5,6 తేదీలలో ఛలో డిల్లీ
### - డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్04(తెలంగాణ పత్రిక)**:పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని ఎత్తివెసెందుకు బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్రలను మానుకొవాలని,బడ్జెట్‌ను పెంచాలని డిమాండ్ చెస్తూ ఈ నెల 5,6 తేదీలలో చలో ఢిల్లీ చేపటినట్లు దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)జాతీయ కార్యద్శి పి.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గత పది సంవర్సాలుగా ఉపాధి హామి పథకానికి నిధుల కొత విధిస్తు పథకం అమలులో అడుగడుగున నిర్లక్ష్యం చెస్తుందన్నారు.ఉపాధి హామి చట్టానికి విరుద్దంగా దేశ వ్యాప్తంగా ఇప్పటికె పది కొట్ల మంది కార్మికుల పేర్లను జాబ్ కార్డులనుండి తొలగిస్తు చట్ట ఉల్లంఘుననలకు పాల్పడుతు పని హక్కులను కాలరాస్తుందన్నారు.లేబర్ కొడ్ ల పేరుతో అనేక కార్మిక చట్టాలను ఎత్తివేసిందన్నారు. ఒక వైపు నిధులను తగ్గిస్తు మరో వైపు ఆన్ లైన్ హాజరు పేరుతో నెషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం(ఎన్ ఎమ్ ఎమ్ ఎస్),అధార్ అనుసంధానం, అధార్ బెస్ పెమెంట్ పేరుతో చెసిన పనికి వేతనాలు చెల్లించడం లేదన్నారు.డ్రోన్ కెమెరా నీడ నిఘాతో కార్మికులను అవమాన పరుస్తు జాబ్ కార్డుల నుండి కూలీల పేర్లను తొలగిస్తున్నారన్నారు.పని కల్పించడం లేదని,కార్మికుల ఒత్తిడి తో పని కల్పించిన చట్ట ప్రకారం 15 రోజు లలో వేతనాలు చెల్లించడం లేదన్నారు.ఆలస్యపు వేతనాల చెల్లింపుకు నష్టపరిహారం చెల్లించకుండా కార్మికులను దగా చెస్తుందన్నారు.పశ్చిమ బెంగాల్ లో అవినీతి పేరుతో గత కొన్ని సంవత్సరాలుగా నిధుల కేటాయింపులు ఆపివేసిందన్నారు. ఇలా అనెక రకాలుగా పథకాన్ని నిర్వీర్యం చెస్తు ఉపాధి హామి పథకాన్ని ఎత్తివెసెందుకు కేంద్రప్రభుత్వం చెస్తున్న కుట్రలను మానుకొవాలని,పని హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చెస్తు డిసెంబరు 5,6 తేదీలలో డిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే రెండు రోజుల పాటు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు,జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో ట్రెక్కింగ్

### మెదక్ పోచారం అభయారణ్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించిన డీఎఫ్ఓ ఎం. జోజీ



**(తెలంగాణ పత్రిక) నవంబర్ 4ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో** మెదక్ జిల్లా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో డీఎఫ్ఓ ఎం. జోజీ ఆధ్వర్యంలో బుధవారంఇంజనీరింగ్ విద్యార్థులు ట్రెక్కింగ్ నిర్వహించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో నాలుగో రోజులో భాగంగా బీవీఆర్ఐటీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు, అక్షర పాఠశాల విద్యార్థులతో సైక్లింగ్, ట్రెక్కింగ్ నిర్వహించారు.నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్, నర్సాపూర్ రేంజ్ సిబ్బంది సమక్షంలో అటవీ ప్రాంతం, ఇతర అటవీ కార్యకలాపాలలో అటవీ, వన్యప్రాణుల సంరక్షణ, మంటల నివారణ ప్రాముఖ్యత గురించి వివరించారు. పోచారం



డిబిసిలో వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం –2024 సందర్భంగా మెదక్ జిల్లా పోచారం వన్యప్రాణుల అభయారణ్యంలో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, పక్షుల పరిశీలన, వనదర్శిని, డిజిటల్ ఆవిష్కరణల గురించి వివరించారు.ఈ సందర్భంగా

డి ఎఫ్ ఓజోజి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకల్లో బాగంగా నేడు అటవీశాఖ శాఖ కార్యక్రమాలు నిర్వహించాలన్న ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రజాపాలన .. ప్రజా విజయోత్సవ వేడుకలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

9వ తేది వరకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో.ఎఫ్ఆర్ఓ ఏ.మనోజ్ కుమార్, ఎఫ్ఎస్ఓ ఎ.స్రవంతి, బీట్ ఆఫీసర్లు రాము, ప్రియాంక, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురం గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

### -జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా,పశుసంవర్ధక శాఖ

**నర్సంపేట డిసెంబర్ 4( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో బుధవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఉప్పరపల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రం వైద్యధికారిని డా.బి.రాధిక, ప్రాథమిక పశు వైద్య కేంద్రం చెన్నారావుపేట్ అధికారి డా.జె.మంజిలాల్ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ....ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదుడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా పశు వైద్యశాలల్లో మరియు గోపాల మిత్రులు వద్ద సార్టెడ్ సెమన్ అందుబాటులో ఉన్నదని తెలిపారు.ఈ యెక్క గొప్ప అవకాశాన్ని పాడి రైతు సోదరులు



సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ శిబిరానికి వచ్చిన 136 పాడి పశువులకు పరీక్షలు నిర్వహించారు. అలాగే గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా రైతులకు మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంనకు గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండి.జహంగీర్, కల్లేపు.ప్రసాద్, ఎ.రమేష్, బి.లక్ష్మీనారాయణ, సిహెచ్.ప్రసాద్, బి.మధుకర్, కె.రాజకుమార్, కోనాపురం, కాలనీ తండా మరియు బాల్ నాయక్ తండ పాడి రైతులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి సతీమణి జన్మదిన వేడుకలు

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 4(తెలంగాణ పత్రిక)**ఫనీష్ నాయుడు యువసేన ఆధ్వర్యంలో లో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు బట్టీవిక్రమార్క సతీమణి మల్లు నందినమ్మ జన్మ దిన వేడుకల్లో పాల్గొన్న 43వ డివిజన్ కార్పొరేటర్ ఇదురు అరుణ విక్టర్, ఫనీష్ నాయుడు యువసేన నాయకులు ఇదురు అఖిల్ ,యూసఫ్ జయద్ తంజిల్ రషీద్, ఒడ్డపల్లి ప్రకాష్, నవనీత్, కోమారెల్లి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# చిన్నపిల్లల వ్యాక్సిన్ కేంద్రం తనిఖీ

### - జిల్లా వ్యాధి నిరోధక అధికారి డాక్టర్ పరిమళ

**పెబ్బేరు, డిసెంబర్ 4 ( తెలంగాణ పత్రిక)** పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప కేంద్రాలు కంచి రావు పల్లి, రంగాపురం, పెబ్బేరు లను తనిఖీ చేసిన జిల్లా వ్యాధి నిరోధకాల అధికారి డాక్టర్ పరిమళ, మండల వైద్యాధికారి శ్రీహరినాథ్ రెడ్డి, మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంత్సరాల పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సిబ్బందికి తెలిపారు.ప్రతి ఆరోగ్య ఉప కేంద్రములో ప్రతి బుధవారం, ఔట్ రీచ్ గ్రామములో ప్రతి శనివారం రోజు వ్యాధి నిరోధక టీకాలు కేంద్రము ఏర్పాటుచేసి పిల్లలందరికీ టీకాలు వెయ్యాలి, అలాగే హై రిస్క్ ప్రాంతంలో ఉన్న పిల్లలు గుర్తించి వారికి కూడా వ్యాధి నిరోధక టీకాలు వెయ్యాలని డాక్టర్ పరిమళ మేడమ్ చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హరినాథ్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ



అధికారి చంద్రయ్య, పి హెచ్ ఎన్ లీలమ్మ , హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 3** ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఎంపీపీ ఎస్ మఠంపల్లి పాఠశాలలోని ఐ ఈ ఆర్ సి సెంటర్ మఠంపల్లి వారి ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి అతిథులుగా మండల విద్యాధికారి శ్రీ కె. వెంకటాచారి పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో మఠంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ షేక్ మౌలానా మఠంపల్లి స్థానిక ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు కె. కిరీటం మఠంపల్లి ఎస్సీ కాలనీ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి బి. రాధమ్మ సీనియర్ ఉపాధ్యాయులు శ్రీమతి నుస్రత్ జహాన్ ఐఆర్పి ఎం. రంగారావు ఎస్ నాగలక్ష్మి, ప్రత్యేక ఉపాధ్యాయురాలు




జోష్ణ , నీరజ గారు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు క్రీడలు నిర్వహించి విజేతలకు అతిధులతో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

# భీమ్ గల్ మండలంలో కంపించిన భూమి?

**-మెండోరా స్వల్ప భూప్రకంపనాలు సంభవించాయన్న గ్రామస్తులు..**
**-ధ్రువీకరించని నిజామాబాద్ జిల్లా అధికారులు..**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04ములుగు జిల్లా ఏటూరునాగారం కేంద్రంగా ఏర్పడిన భూకంపం ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలపై పడింది. భూకంపం ప్రభావం కరీంనగర్ నిజామాబాద్ జిల్లాల సరిహద్దు గ్రామాల్లో కూడా కనిపించింది.భీమ్ గల్ మండలం మెండోరా గ్రామంలో ఉదయం 7.27 గంటల ప్రాంతంలో భూమి స్వల్పంగా కంపించింది. గ్రామంలోని పలువురు యువకులు దీన్ని ధ్రువీకరించారు.తాము ఇంట్లో ఉన్న సమయంలో భూమి కంపించినట్లు మాజీ ఎంపీటీసీ ఆరే లావణ్యారవీందర్ తెలిపారు.ఇదిలా ఉండగా జిల్లాలో భూకంపం ప్రభావంపై సంబంధిత అధికారుల నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు.ఏది ఏమైనా భూకంపం భయం ప్రజలను పట్టుకుంది.కాగా మన హైదరాబాద్ ప్రాంతం సెస్మిక్ జోన్ -2లో ఉందని,జోన్ - 5లో ఉన్న ప్రాంతాల్లోనే భూకంపం ప్రభావం



ఎక్కువగా ఉందని అధికారులు పేర్కొంటున్నారు. రిక్టర్ స్కేలు పై భూకంపం తీవ్రత 5.3గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం కేంద్రంగా ఉదయం 7.27 గంటల ప్రాంతంలో భూకంపం ఏర్పడగా,మూడు నుంచి నాలుగు సెకండ్లపాటు భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. అయితే భూకంపం ప్రభావం ఖమ్మం భద్రాద్రి,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలోని కోల్ బెల్ట్ ప్రాంతంలోనే కనిపించినట్టు అధికారులు వెల్లడించారు.కాగా చాలా ఏళ్ల తర్వాత భూమి కనిపించడంతో జనం ఉలిక్కిపడ్డారు.

# అర్ధరాత్రి వరకు తెరిచి ఉన్న హెూటల్.. యజమానికి జైలుశిక్ష

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధిడిసెంబర్ 04అర్ధరాత్రి వరకు హెూటల్ తెరిచి ఉంచిన హెూటల్ యజమానికి న్యాయమూర్తి ఒకరోజు జైలుశిక్ష విధించారు. ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. ఎడపల్లిలో షేక్ గౌస్‌పాషా అనే%ఎ%వ్యక్తి అర్ధరాత్రి వరకు హెూటల్ తెరిచి ఉంచాడు. తనిఖీల్లో భాగంగా పోలీసులు అతడిపై కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరుపర్చారు. విచారించిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ షేక్ గౌస్‌పాషాకు ఒకరోజు జైలుశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో రఘుపతి మాట్లాడుతూ.. అర్ధరాత్రి వరకు దుకాణాలు, హెూటళ్లు తెరిచి ఉంచితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# తెలంగాణలో జరిగే ఆటోల రాష్ట్ర బందును విజయవంతం చేయండి

**-ఐఎఫ్టియు డిమాండ్**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ డ్రైవర్స్ యూనియన్ ఐఎఫ్టియు డిసెంబర్ 7వ తేదీన జరిగే రాష్ట్రవ్యాప్త ఆటో బంద్ కార్యక్రమంలో పాల్గొంటున్నది. కాబట్టి దాని విజయం కోసం నిజామాబాద్ నగరంలో గల పలు ప్రాంతాల్లో ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి,ఆటో యూనియన్ నాయకుడు ఎం.శివకుమార్ మాట్లాడుతూ..గత అసెంబ్లీ ఎన్నికలలో ఆటో డ్రైవర్లకు మరియు లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లకు ప్రతి ఒక్కరికి 15000:రూ ఇస్తానని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందనీ, దానిని ఇంతవరకు అమలు చేయలేదని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని కల్పించారు.దాని ఫలితంగా ఆటో డ్రైవర్ల గిరాకీ దెబ్బతిన్నది.వారి బతుకు ఛిద్రమైంది.పలు రకాల ఆంక్షలు పెట్టి ఆటో డ్రైవర్లను ఆర్టిఏ వారు ఇబ్బంది పెడుతున్నారు. కొందరు యూనియన్ నాయకులమనే పేరుతో పైరవీలు చేస్తూ ఆటో డ్రైవర్లను



వేధిస్తున్నారు. కావున ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 7న జరిగే రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని ఆటో డ్రైవర్లను మరియు ఓనర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, ప్రసాదు, షబ్బీర్, ఇర్ఫాన్, సలీం, గంగా ప్రసాద్, మహమ్మద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యా సంస్థలలో చదువుతూ మృతి చెందిన జాశ్విత్ రెడ్డి కుటుంబాన్ని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరామర్శించారు.కళాశాలలో చదువుతున్న జాశ్విత్ రెడ్డి అనుమానస్పద స్థితిలో మృతి చెందారు.విద్యార్థి తల్లిదండ్రులతో యాజమాన్యం వ్యవహరించిన తీరు తీవ్ర ఆందోళనకు గురిచేసింది. బుధవారం పట్టణంలోని ఆచన్ పల్లిలోని విద్యార్థి ఇంటికి వెళ్లి తండ్రి భాస్కర్ రెడ్డి,కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. విద్యార్థి మృతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తమ కుమారుడు మృతి చెందాడని కంటతడి పెట్టారు.తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కౌన్సిలర్ శరత్ రెడ్డి,పీసీసీ డెలిగేట్ గంగ శంకర్,రైస్ మిలర్స్ అసోసియేషన్ నాయకులు



సాంబిరెడ్డి,యవకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకు విన్నవించిన జర్నలిస్టులు..

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి.డిసెంబర్ 04నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం లోని జర్నలిస్ట్ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి జర్నలిస్టులు విన్నవించారు. కాలనీలో రోడ్లు లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని జర్నలిస్ట్ లు టప్పా సాయిలు, హైమద్, జగన్ లు కోరారు. రాజీవ్ నగర్ తండా లో సంతు సేవాలాల్



మహారాజ్ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమానికి ఎమ్మెల్యే విచ్చేసారు.ఈ సందర్భంగా జర్నలిస్ట్ లు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రోడ్ల మరమ్మతులకు మొరం వేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి శిక్షణ

సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు వ్యాఖ్య

సూర్యాపేట జిల్లా బ్యూరో(తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04



ప్రజా చైతన్యానికి కళ ఒక ఆయుధం లాంటిది అని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం బొమ్మగాని ధర్మభిక్షం భవన్ లో జరుగుతున్న తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రపంచ వ్యాప్తంగా జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలలో కళాకారుల పాత్ర ఎంతో మహెూన్నతమైనదని, భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలోను తర్వాత జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ ఇటీవల జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలోను కవులు కళాకారులు రచయితలు పోషించిన పాత్ర అద్వితీయ మైనదని ఆయన అన్నారు నేడు రాజకీయాలకు మత%శీ%రంగు పూసి ఒక మతాన్ని టార్గెట్ చేస్తూ మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం జరుపు కుంటున్న వారి నిజ స్వరూపాన్ని కళాకారులు బట్ట బయలు చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు సూర్యాపేట పట్టణ సిపిఐ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రజానాట్యమండలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపనబోయిన వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షుడు జంపాల మల్లయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు బి జగన్ సహాయ కార్యదర్శి కే ఉప్పలయ్య తొట్ల ప్రభాకర్ కమ్మంపాటి రాము అరుణ చెన్నకేశవులు రవి ఖమ్మం పాటి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిజామాబాద్ ఎంపి నిధులు మంజూరు..

నిజామాబాద్ జిల్లా: జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో అభివృద్ధి పనులకు నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ 85 లక్షల రూపాయలు మంజూరు చేశారు.నిజామాబాద్,బోధన్, నవీపేట్,రెంజల్,సాలుర, ఎడపల్లి మండలాలల్లో ఈనిధులతోపనులుచేపట్టనున్నారు.బోధన్ మండలం లోని కల్దుర్కి గ్రామంలో గంగ పుత్రు సంఘం ప్రహరీ గోడ నిర్మాణానికి మూడు లక్షలు,హంగర్గ గ్రామంలో మూడు లక్షల వ్యయంతో కమ్యూనిటీ హల్ నిర్మాణానికి మంజూరు చేశారు.బర్ధిపూర్ మహాలక్ష్మి దేవాలయం వద్ద వంతెన నిర్మాణానికి నాలుగు లక్షలు మంజూరు చేశారు.సాలుర మండల కేంద్రంలో వ్యాయామ పరికరాల ఏర్పాటుకు నాలుగులక్షలు,హున్స వీరశైవ లింగాయతు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి మూడున్నర లక్షల మంజూరు చేశారు.నవీపెట్ కొస్లి వద్ద నాలుగు లక్షల 95 వేలతో జిల్లా పరిషత్ రోడ్డు పనులకు, రాంపూర్ గ్రామం లో సి సి రోడ్డు పనులకు నాలుగు లక్షలు,మోకాన్ పల్లి గ్రామంలో హైమస్ లైట్ల పనులకు లక్ష ముప్పై ఐదు వేల రూపాయలతో పనులు చేపట్టనున్నారు.రెంజల్ మండలం లోని కూనేపల్లి లో సిసి రోడ్డు పనులకు మూడు లక్షల రూపాయలు మంజూరు చేశారు.ఎడపల్లి మండలంలో కుర్నాపల్లి,బ్రాహ్మణపల్లి, మంగళ్ పాడ్ గ్రామాలలో మూడున్నర లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి నిధులు మంజూరు చేశారు.ఒక్కొక్క కమ్యూనిటీ హాలు నిర్మాణానికి మూడున్నర లక్షలు కేటాయించారు.బోధన్ పట్టణంలోని సరస్వతి నగర్ లో విశ్వ బ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాలు నిర్మాణానికి నాలుగు లక్షలు,ఏకచక్ర నగర్ లో అయ్యప్ప స్వామి మందిర ప్రహరి గోడ నిర్మాణానికి నాలుగు లక్షలు,రాకాసి పేట్ లో బంగారు మైసమ్మ దేవాలయం వద్ద మూడున్నర లక్షల ఖర్చుతో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు.జక్రాన్ పల్లి మండలం అర్గుల్ లో నాలుగు లక్షల తొంభై ఐదు వేలతో కమ్యూనిటీ హాలు నిర్మించనున్నారు. నిజామాబాద్ పట్టణంలో నాందేవ్ వాడ లో కమ్యూనిటీ హాలు విస్తరణ పనులకు నాలుగు లక్షలు,ఎల్లమ్మ గుట్ట వద్ద మహిళ భవన్ నిర్మాణానికి నాలుగు లక్షలు, విద్యా నగర్ లో సిసి రోడ్డు పనులకు నాలుగు లక్షల తొంభై ఐదు వేలు మంజూరు చేశారు.

# రామ్ రాజ్ సేవలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..





నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ శ్రీ రామారావు మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. బుధవారం బోధన్ మండలంలోని రాజీవ్ నగర్ తండాలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, నాయకులు పులి శ్రీనివాస్, రాంమోహన్, నరేందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా డిపో-1 ముందు ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని ధర్నా

**-సిపిఐ ( ఎంఎల్ )**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04నిజామాబాద్ జిల్లా డిపో-1 -ముందు ఆర్టీసీబస్సులసంఖ్య పెంచాలని ధర్నా" నిజామాబాద్ బస్ డిపో ముందు సీపీఐ(ఎం.ఎల్)మాస్‌లైన్(ప్రజాపంథా)ధర్నాఆర్టీసీబస్సులసంఖ్యపెంచాలని,ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బస్ డిపో -1 ముందు ధర్నా నిర్వహించి,ఆర్టీసీ ఆర్‌ఎం సరస్వతి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో స్త్రీలకు ఉచిత బస్ ప్రయాణసౌకర్యంకల్పిస్తామనిహామీఇచ్చిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమన్నారు.ఈ పథకానికి మహిళల నుండి మంచి స్పందనవచ్చిందనీ,కానీ ప్రయాణికుల రద్దీ పెరుగుతూ వుంటే,ప్రభుత్వం బస్సుల సంఖ్య తగ్గిస్తుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని ప్రకటించి,రాష్ట్ర వ్యాపితంగా ఇటీవల 3 వేల బస్సులు తగ్గించడం ప్రభుత్వ కుట్రపూరిత చర్యగా భావిస్తున్నామన్నారు.ఉచిత ప్రయాణం హక్కు తప్ప,బిక్ష కాదని గుర్తించాలన్నారు. ఇప్పటికే చాలా బస్సులు పాతబడి,నిరంతరం రిపేర్లకు గురవుతున్నాయనీ,అదనపు బస్సులు సమయంలో తగ్గించడం వలన బస్సుల్లో ప్రయాణికులు కిక్కిరిసి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు.బస్ స్టాండ్లల్లో బస్సులు ఆగక, ఆగినా ఎక్కలేక ప్రయాణికులు సతమతమవుతున్నారు.ఈ పరిస్థితి ఒక చేత్తో రాయితీ ఇచ్చి,మరొక చేత్తో నష్టం



చేసేలాకనబడుతున్నదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా మన జిల్లాలో వున్న బస్ స్టేషన్లల్లో కనీస మౌలిక సౌకర్యాలు కరువయ్యాయనీఆరోపించారు.స్వచ్ఛమైనతాగునీరు,మలమూత్రశాలలు పరిశుభ్రంగా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు.ఆర్టీసీ పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామన్నారు.రాష్ట్రప్రభుత్వం,ఆర్టీసీఅధికారులువెంటనేస్పంచి పయాణికులరద్దీనీదృష్టిలోపెట్టుకొని,బస్సులసంఖ్యపెంచాలని,ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న సహాయ కార్యదర్శి.సాయన్న నగర కార్యదర్శి.ఎం.సుధాకర్ జిల్లా నాయకులు కే.గంగాధర్, డి.రాజేశ్వర్,డి.కిషన్, బి.మురళి పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి. కే.గణేష్ పీ.వై.ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా వివిధ ప్రజా సంఘాల నాయకులు.మోహన్,సాయి రెడ్డి,అమూల్య,లలిత, గంగాదర్ పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6అబద్ధాలు 66 మోసాలపైచార్జిషీట్ విడుదల

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4:
ఈ సందర్భంగా మాచారెడ్డి మండల అధ్యక్షుడు బుస సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని బిఆర్ఎస్ ప్రభుత్వం పై వ్యతిరేకతతో కాంగ్రెస్ కి ఓటు వేస్తే అంతకు మించి ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానివి 6 అబద్ధాలు- 66 మోసాలని అన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ యేటు పోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతు భరోసా సరిగా రాలేదని యసంగి పంటకి రైతు భరోసా, కౌలు రైతులకు భరోసా ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మహిళలకు ఇస్తా అన్న 2500, చదువుకున్న విద్యార్థులకు స్కూటీ, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఏమైనట్టు అని ప్రశ్నించారు. గృహజ్యోతి అమలు సరిగ్గా లేదని చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కొత్తగా ఒక్క పించన్ గాని, రేషన్ కార్డు గాని మంజూరు



చేయలేదని దుయ్యబట్టారు. నిరుద్యోగులకు ఇస్తా అన్న 4000 నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కిషన్ గౌడ్ వంశీ నరేష్ కళ్యాణ్ రవి చంద్ర గౌడ్ శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ నరేష్ నాయక్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మున్సిపల్ సాధారణ సమావేశం




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4:
బుధవారం నిర్వహించిన సాధారణ సమావేశానికి చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా అధ్యక్షతన సాదరణ సమావేశం ఎజెండా అంశాలు, ఆమోదం తెలిపినారు. ఇట్టి సమావేశానికి చైర్పర్సన్, మరియు డీ.ఈ. వేణుగోపాల్, టి.పి.ఓ గిరిధర్, గౌర సభ్యులకు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# యుఎస్ఎఫ్ఎ ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం చేయండి



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి కుమార్ సార్ గారి చేతులమీదుగా యుఎస్ఎఫ్ఎ ఆల్ ఇండియా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ భారతదేశంలో పాలకవర్గాలు స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి క్రమక్రమంగా ప్రభుత్వ విద్య పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థలను ప్రాథమిక పాఠశాల నుండి యూనివర్సిటీల వరకు కార్పొరేట్ తబేదారుల చేతుల్లో పెడుతున్నారు అని అన్నారు.కేంద్ర,రాష్ట్రాల జాబితాలో ఉన్న విద్యను క్రమక్రమంగా కేంద్రం చేతిలోకి తీసుకొని అఖిలభారత స్థాయిలో కామన్ ఎంట్రెన్స్ టెస్టులు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల కష్ట పడి,చెమటోడ్చి సంపాదించిన డబ్బును లక్షలాది రూపాయలు చెల్లించి కోచింగ్ సెంటర్లకు పంపించడం, అక్కడ ఒత్తిడికి తట్టుకోలేక బావి భారతపౌరులుగా ఎదగవలసిన విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం మనం చూస్తూనే ఉన్నామని అన్నారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీలకు కొమ్ము వాస్తు,ప్రభుత్వ విద్యను నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు ప్రభుత్వ విద్యను అందించడంలో పూర్తిగా విఫలం అయ్యావని అన్నారు.భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఎ 1984 ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఏర్పడింది సమస్యలపై ఇతర రాజకీయ సామాజిక అంశాలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్నారు అలాగే భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ అఖిల భారత మహాసభలు ఈ నెల (డిసెంబర్) 14,15తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంగా నిర్వహించడం జరుగుతుంది ఈ మహాసభలో విద్యారంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపకల్పన చేయబోతున్నాము అన్నారు.ఈ మహాసభలను విద్యార్థులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తూనే, ఉజ్వల భవిష్యత్తుకై కష్టపడి చదువుకోవాలని సూచించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో %ఖూఖీ×% ఉపాధ్యక్షులు వేణు,బాపురావు మరియు నగర నాయకులు పవన్, నిఖిల్,వరదరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం



సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని 23 వ వార్డు మున్సిపాలిటీకి కూతవేటు దూరంలో ఉన్న సమస్యలు ఫుల్లు పరిష్కారం నిల్. 23వ వార్డులో ప్రభుత్వ స్థలం ఎక్కువగా ఉండటంతో కంప చెట్లు మరియు పిచ్చి మొక్కలు పాములకు కుక్కలకు ఆవాసంగా ఏర్పడి చిన్న పిల్లలకు ఇంట్లో పెంచే కోళ్లను విచక్షణ అహితంగా భుజిస్తున్నావి. ఈ మధ్యకాలంలో పాములు ఎక్కువగా రావడం జరుగుతున్నది. మరియొక విషయం. బిఎస్ఎన్ఎల్ టవర్ దగ్గర మూడు రోడ్ల కూడలిలో ఆదివారం గురువారం అమావాస్య రోజు పసుపు కుంకుమతో కూడిన బాణామతికి సంబంధించి వస్తువులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. అక్కడ ఒక లైట్ ఏర్పాటు చేసి సీసీ కెమెరా ఏర్పాటు చేయగలరని వార్డు ప్రజల మనవి. 23వ వార్డు పరిధిలో భవిత స్కూల్ కి వెళ్లే దారిలో మురికి నీరు ఎక్కువగా ఉన్నది వాటిని తొలగించి సిసి రోడ్డు గానీ లేదా మట్టి రోడ్డు గాని నిర్వహించగలరని వార్డు ప్రజల విజ్ఞప్తి. మురికి కాలువలు తీసి వాటి వెంట బ్లీచింగ్ పౌడర్ దోమల మందు చల్లగలరని వాటి ప్రజల విజ్ఞప్తి ఈ విషయాలపై మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీనివాస్, గోపి ,ఉపేందర్ ,కే శ్రీను, మంగయ్య, సోమయ్య, రవి, వెంకీ ,నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పై జడ్పీ హెచ్ ఎస్ పీచేర్యాగడి లో అవగాహన కార్యక్రమం





జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి నవంబర్ 4సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచేర్యాగడి లో, సైబర్ క్రైమ్పైఅవగాహనకార్యక్రమంపాఠశాలప్రధానోపాధ్యాయులు పి. సురేష్ అధ్యక్షతన జరిగింది .ఇందులో జహీరాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం కోహిర్ మండలం %వా×% సతీష్ మరియు ట్రైనీ %వా×% లు భీమ్రావు, అనిల్ కుమార్ పాల్గొనడం జరిగింది.జహీరాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో జరుగుతున్న సైబర్ క్రైమ్ విధానము, విద్యార్థుల తల్లిదండ్రులకు ఎవరైనా ఫోన్ చేసి %ూూ% చెప్పమంటే మీ తల్లిదండ్రులకు చెప్పకూడదని తెలియజేయండి అని ,విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. ఫోక్సో చట్టం ఇది ప్రత్యేకంగా అమ్మాయిల గురించి తయారు చేయబడింది. దీని ద్వారా నేరస్తునికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుంది అని అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరైనా మత్తు పదార్థాలు గంజాయి ఉపయోగిస్తే తమకు ఫోన్ ద్వారా తెలియజేయండి అని తెలియజేసినారు. కోహిర్ మండలం %వా×% మాట్లాడుతూ, విద్యార్థులు తల్లిదండ్రుల సెల్ ఫోన్ ఉపయోగిస్తుంటారు, కావున సెల్ ఫోన్ తో జరిగే సైబర్ క్రైమ్ వలన తల్లిదండ్రులకు జరిగేనష్టాన్ని చక్కగా వివరించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ సైబర్ క్రైమ్ గురించి మాట్లాడుతూ, నేటి సమాజంలో సైబర్ క్రైమ్ దాన్ని ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.సైబర్ క్రైమ్, గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం గురించి చక్కగా వివరించిన %జ×% శివలింగం కి ,%వా×% సతీష్ కి ధన్యవాదాలు తెలియజేసినారు. ఇందులో భాగంగా గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ లు రవి కిరణ్ , వీరారెడ్డి మాజీ ఉపసర్పంచ్ మహబూబ్ , ఎంపీటీసీ శుభాంగి రాహుల్ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ హేమలత, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కృష్ణ, అనంతరం, గ్రామ పెద్దలు గ్రామ యువకులు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగింది.

# అన్ని డిపోల్లో బస్సుల సంఖ్య పెంచాలి...

**-ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించాలి**

**-అన్ని గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలి**

**-కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి**



సూర్యాపేట జిల్లా బ్యూరో(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 04 తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకం పెట్టి 3000 బస్సులు రద్దుచేసి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని రద్దయిన బస్సులను పునరుద్ధరించి,కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బస్సు డిపో ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ మహిళలకు ఉచితం బస్సు పథకాన్ని హర్షిస్తున్నామని అదేవిధంగా 3000 బస్సులు రద్దు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు.బస్సులు రద్దు చేయడం వల్ల బస్సులు సరిపోక మహిళలతో పాటు ఇతర ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా బస్సులో మహిళలను అవమానాలకు గురి చేస్తున్నారని చేస్తున్నారని అన్నారు. ప్రతి డిపోలో బస్సుల సంఖ్య పెంచి మారుమూల పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించాలని,మహిళలని అవమానించకుండా చూడాలని అన్నారు.విద్యార్థులకు ప్రత్యేక బస్సులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ జిల్లా నాయకులు గొడ్డలి నర్సయ్య, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, వీరబాబు, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక,సహాయ కార్యదర్శి సంతోషి మాతా, పార్టీ నాయకులు మోహన్, నారాయణ, రమేష్, ప్రసాద్, జలంధర్, ఎల్లమ్మ, పద్మ, విజయ్, రాము,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4: మాచారెడ్డి మండల కేంద్రం బుధవారం సోమరం పేట్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు సునావత్ గణేష్ నాయక్ తమ్ముడు సునావత్ రావుజి నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చనిపోయినందున వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి కుటుంబ సభ్యులకు ఓదార్చారు కుమారుడు కుమార్తెలకు భరోసా ఇచ్చారు.కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యం ఇచ్చారు కైలాస్ శ్రీనివాస్ రావు వెంట రాష్ట్ర టిపిసిసి జనరల్ సెక్రటరీ పున్న రెడ్డి. కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాణా ప్రతాప్ రాథోడ్. మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసిలాల్ నాయక్. బ్లాక్ అధ్యక్షులు గోనే శీను. గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# శత వార్షికోత్సవాల సభ డిసెంబర్ 30న నల్లగొండలో జరుగుతున్న బహిరంగ సభలు విజయవంతం చేయాలి...





**-అమజీవీ పోటు ప్రసాద్ కు సిపిఐ ఘన నివాళి**

సూర్యాపేట జిల్లా బ్యూరో(తెలంగాణపత్రిక) డిసెంబర్ 04 అమరజీవి పోటు ప్రసాదు ఆదర్శ కమ్యూనిస్టు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు బుధవారం నాడు వారు గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామంలో జరిగిన పోటు ప్రసాద్ సంతాప సభలో పాల్గొని ప్రసంగిస్తూ.నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న చరిత్ర గల కుటుంబంలో పుట్టిన పోటు ప్రసాద్ ఖమ్మం జిల్లాకు వెళ్లి అక్కడ విద్యార్థి నాయకుడిగా యువజన నాయకుడిగా కార్మిక నాయకుడిగాఎదిగి జిల్లా సిపిఐ పార్టీ బాధ్యతలు నిర్వర్తించి ఆదర్శ కమ్యూనిస్టుగాజీవించాడని వారు కొనియాడారు.వారి యావత్తు కుటుంబంలో కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త పార్టీ ఇచ్చిన పిలుపులు అమలు చేస్తూ త్వరలో జరగనున్న సిపిఐ పార్టీ శత వార్షికోత్సవాల సభ డిసెంబర్ 30న నల్లగొండలో జరుగుతున్న బహిరంగ సభలు విజయవంతం చేయవలసిందిగా వారు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ మందవ వెంకటేశ్వర్లు గుండు వెంకటేశ్వర్లు కడియాల అప్పయ్య వెంకటరెడ్డి చిలక రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు అటవీ ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడంతో.పాటు, మొక్కలను నాటి సంరక్షించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4:ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు లో భాగంగా, ప్రపంచ వన్యప్రాణీ దినోత్సవం సందర్భంగా మాచారెడ్డి రిజర్వ్ ఫారెస్ట్, చుక్కాపూర్ యందు "వనదర్శిని" కార్యక్రమం ను మాచారెడ్డి హైస్కూల్ విద్యార్థులతో మాచారెడ్డి రేంజ్ పరిధిలో లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగిస్తూ, అటవీ ప్రాముఖ్యత గురించి విద్యార్థి దశ నుండి తెలుసుకోవడంతో పాటు ప్రతీ విద్యార్థి ఒక్కో మొక్కను నాటి సంరక్షించుకోవాలని తెలిపారు. ప్రత్యక్షంగా నేర్చుకొన్న విషయాలను తోటి విద్యార్థులకు వివరించాలని తెలిపారు. పర్యావరణ సమతుల్యం కావడానికి అడవుల పెంపకం అవసరమని తెలిపారు. అడవుల ప్రాముఖ్యత, గ్రహాలు, జీవరాసుల పై విద్యార్థులను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఉత్సాహంగా ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత, సంపద వంటి అంశాలపై వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా అటవీ అధికారిణి భోగ నిఖిత మాట్లాడుతూ, ఆహారపు గొలుసు సరిగా ఉండాలంటే వృక్షాలు, వన్యప్రాణి ఎంతో అవసరమని అన్నారు. అడవిలో మంటలు చెలరేగకుండ అటవీ సంపదను కాపాడేందుకు సిబ్బంది పలు జాగ్రత్తలు తీసుకోవడం, అప్రమత్తంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల వారికి అటవీ సంపదను అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడంతో పాటు అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉపశమన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అటవీ అభివృద్ధి అధికారి రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు పర్యావరణపై అవగాహన కలిగి ఉండాలని, భావి తరాల వారికి సమతుల్య వాతావరణం అందించేందుకు పూర్వీకులు మొక్కలు నాటి సంరక్షించేవారని తెలిపారు.రేంజ్ ఆఫీసర్ దివ్య మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా వనదర్శిని కార్యక్రమాన్ని విద్యార్థులచే నిర్వహిస్తున్నామని, మొక్కల పెంపకం, వన్య ప్రాణుల సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతీ సంవత్సరం ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం వ్యాసరచన, పెయింటింగ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రం కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ గోపి బాబు, మచారెడ్డి, కామారెడ్డి అటవీ సిబ్బంది, స్కూల్ టీచర్లు, హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జశ్విత్ రెడ్డి కుటుంబ సభ్యులపై బెదిరింపులకు దిగిన కాకతీయ

**- జశ్విత్ రెడ్డి కుటుంబ సభ్యులపై బెదిరింపులకు దిగిన కాకతీయ..**

**- ఉదయాన్నే జశ్విత్ రెడ్డి ఇంటికి చేరుకున్న కాకతీయ ప్రతినిధులు**

**- మీ అంతు చూస్తామన్న కాకతీయ బెదిరింపులు**

**- సమస్యను పెద్దది చేసుకోవద్దంటూ హెచ్చరిక**

**- భయబ్రాంతులకు గురైన జస్విత్ రెడ్డి కుటుంబ సభ్యులు**

**- గుమిగూడిన స్థానిక ప్రజలు**

**- పోలీసులు స్థానికుల రాకను చూసి మాట మార్చిన కాకతీయ ప్రతినిధులు**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04బోధన్ పట్టణానికి చెందిన జశ్విత్ రెడ్డి కుటుంబ సభ్యులపై కాకతీయ విద్యాసంస్థల ప్రతినిధుల బృందం బెదిరింపులకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.అయితే గత శుక్రవారం నిజామాబాద్ నగరంలోని కాకతీయ విద్యాసంస్థల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిజశ్విత్ రెడ్డి (14) తీవ్ర అస్వస్థతకు గురైమృతి చెందిన విషయం తెలిసిందే..కాకతీయవిద్యాసంస్థల సిబ్బంది కేసు వెనక్కి తీసుకోవాలంటూ జస్విత్ రెడ్డి కుటుంబ సభ్యులను బెదిరింపులకు పాల్పడుతున్నట్లు వారి తల్లిదండ్రులు వెల్లడిస్తున్నారు.అయితేబుధవారం ఉదయాన్నే కాకతీయ విద్యా సంస్థల సిబ్బంది బోధన్ పట్టణంలోని జశ్వంత్ రెడ్డి ఇంటికి వెళ్లారు.కేసు వెనిక్కి తిసుకోవాలంటూబెదిరింపులకు పాల్పడ్డారు.దీంతోజశ్విత్ తండ్రి,మేనమామలు సిబ్బంది తీరుపై మండిపడ్డారు.బాబుకు వాంతులు అయితే,కేవలం వాంతులు చేసుకున్నాడని తల్లిదండ్రులకు ఎందుకు చెప్పారని నిలదీశారు. పాఠశాలలో అస్వస్థతకు గురైనా బాబును తల్లిదండ్రులు వారి చేతులపై ఆసుపత్రికి తీసుకువెళ్తే సిబ్బంది ఎందుకుస్పందించలేదని నిలదీశారు.బాబు చనిపోతేయాజమాన్యం ఎందుకు స్పందించలేదనిమండిపడ్డారు.కనీసం ఆసుపత్రికి వచ్చిపరామర్శించిన పాపాన ోలేదు.పాఠశాలలోబాబును కనీసం ముట్టుకోనైనా ముట్టుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనకు సంబంధించి పూర్తిగా కాకతీయ విద్యా సంస్థల యాజమాన్యం నిర్లక్ష్యమే బాబు మృతికి కారణమని జశ్విత్ రెడ్డి కుటుంబ సభ్యులు సభ్యులు సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఘటన స్థలానికి బోధన్ పట్టణ పోలీసులు చేరుకున్నారు. ఏలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు.పోలీసులు, స్థానికుల రాకతో, మాట మార్చిన కాకతీయ ప్రతినిధులు..

# అంబులెన్స్ డ్రైవర్‌కు జైలుశిక్ష...



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04 మద్యం సేవించి నిర్లక్ష్యంగా అంబులెన్స్ నడిపి పోలీసులకు చిక్కిన వ్యక్తికి సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ అహ్మద్ మోయిద్దీన్ మూడురోజుల జైలుశిక్ష విధించారు. ట్రాఫిక్ సీఐ పి.ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. అంబులెన్స్ డ్రైవర్ మహమ్మద్ ఇసాక్ మద్యం సేవించి అంబులెన్స్ నడుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా.. అంబులెన్స్ డ్రైవర్‌కు మూడురోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన మరో 14 మందికి రూ:38వేల జరిమానా విధించారు.

# ఈరోజు మాజీ ముఖ్యమంత్రి కొనిజెటి రోషయ్య వర్ధంతి



వేములవాడ, డిసెంబర్ 04రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ దినపత్రికఈరోజు మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య, ఆర్థికవేత్త ఆర్థిక మంత్రిగా ముఖ్యమంత్రిగా పనిచేసిన కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య మూడో వర్ధంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఆర్యవైశ్య మహాసభ ఆఫీసు కార్యాలయంలో జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కార్యవర్గ సభ్యులు పట్టణ కార్యవర్గ సభ్యులు యువజన కార్యవర్గ సభ్యులు,అధ్యక్షులు అధ్యక్షులు అయినటువంటి బుస్సాదశరథం చీకోటి నాగరాజు సిద్ధం చెట్టి వేణు ఘన నివాళులు అర్పించడం జరిగింది.

# ఆరుగ్యారంటీలపై సాంస్కృతిక సారధుల ప్రజాపాలన కళా యాత్ర



సిరిసిల్ల, డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర తేది 19-11-2024 నుండి 07-12-2024 వరకు 19 రోజులు చేపట్టిన కళా యాత్ర బుధవారం రోజు సిరిసిల్ల పట్టణం లోని గోపాల్ నగర్, బద్దం ఎల్లరెడ్డి నగర్, శాంతి నగర్ పట్టణం లో కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుంది గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది, రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణి%శీ%చాలని స్కిల్ యూనివర్సిటీ రాణి%శీ%చాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరిగింది ప్రభుత్వం ఏర్పడిన మొదటి స%శీ%వత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర, ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గడ్డం దేవయ్య, గుగ్గిళ్ల పర్శరాములు, వంతడుపుల గణేష్, , పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, పట్టణ ప్రజలు మహిళా సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ హిందువుల కోసం కదం తొక్కిన హిందూ ఐక్యవేదిక..





**-కరీంనగర్ లో భారీ ర్యాలీ.. కలెక్టరేట్ ఎదుట నిరసన..**

**-బంగ్లాదేశ్లో హిందువులు**

**-ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారు..?**

**-బంగ్లా హిందువులకు రక్షణ కల్పించాలి...**

**-నిరసన కార్యక్రమం సందర్భంగాపీఠాధిపతులు, హిందూ ఐక్య వేదిక నేతల వ్యాఖ్యలు..**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4, తెలంగాణ పత్రిక: బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న నిరంతర దాడులను నిరసిస్తూ కరీంనగర్ హిందూ ఐక్యవేదిక బుధవారం రోజున భారీ నిరసన , ఆందోళన కార్యక్రమం చేపట్టింది. వేలాదిగా తరలివచ్చిన హిందూ జన సమూహంతో కరీంనగర్లోని గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నుండి ప్రారంభించిన నిరసన ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా బంగ్లాదేశ్ హిందువులను కాపాడండి, రక్షించండని ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ వద్ద పీఠాధిపతులు, హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్యం లేదని, హిందువులకు రక్షణ కల్పించమని అడిగినందుకు ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేశారని, ఆయనకు అండగా నిలిచిన వారిపై దాడులు చేస్తు మారణ హెూమం సృష్టిస్తున్నారని బంగ్లాదేశ్లోఇస్లామిక్తీవ్రవాదులదాడులురోజు,రోజుకీఅధికమయ్యాయన్నారు. హిందువులు, ఇతర మతపరమైన మైనార్టీలపై నిరంతరం దాడులు ,హత్యలు, దోపిడీలు, మహిళలపై అమానవీయ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇది తీవ్రమైన ఆందోళనకరమైనవిషయమని,దీన్నిహిందూఐక్యవేదికతీవ్రంగాఖండిస్తుందన్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ హిందువులు స్వీయ రక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో తమ గళాన్ని ఎత్తినప్పుడు , వారి గళాన్ని అణచివేయడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం దుర్మార్గ ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో బంగ్లాదేశ్ లో వరదలొస్తే ఎవరి మతం ఏంటనేది చూడకుండా అన్నం పెట్టిన ఇస్కాన్ పై బంగ్లాదేశ్ నియంత ప్రభుత్వం అణిచివేత ధోరణి అవలంబిస్తుందన్నారు. అందులో భాగంగానే ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేసి ఇబ్బంది పెడుతుందన్నారు. స్వామీజీకి అండగా నిలిచిన వారిపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బంగ్లాదేశ్ ఇప్పటికైనా హిందూ మైనార్టీల పైన జరుగుతున్న దాడులను నివారించడానికి అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ హిందువులకు విశ్వ మానవాళి అండగా నిలబడి సంఘీభావాన్ని వ్యక్తపరచడం అత్యవసరమన్నారు. బంగ్లాదేశ్ మైనారిటీ హిందువుల రక్షణ కోసం, అక్కడి ప్రజలకు అండగా నిలవడానికి, నైతిక మద్దతు అందించడానికి హిందూ ఐక్యవేదిక నిరంతర ప్రయత్నం చేస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా కన్వీనర్ అనుమండ్ల రాజిరెడ్డి, కో కన్వీనర్లు డా . రమణాచారి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, రామ్ కిరణ్, పి .కిషన్, కిరణ్ సింగ్, ఆది శ్రీనివాసరావు, పీఠాధిపతులు శ్రీశ్రీ సనక సనంద స్వామీజీ, పురాణం మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మురళి దశదినకర్మలో పాల్గొన్న



**-పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

వనపర్తి జిల్లా డిసెంబర్ 04 ధర్మరాజు (తెలంగాణ పత్రిక) శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ తమ్ముడి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి వారికి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, రాంపురం

# చేతి బోరు పైపులు రిపేర్ చేయించిన ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి



డిసెంబర్, 04జల్లాపురం తెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం లోని.జల్లాపురం గ్రామంలో బోరు పంపులు రిపేర్ ఎప్పుడు మా బిందెలు నిండి నీలు త్రాగేది ఎప్పుడు అనే నీటి సమస్యను ప్రజాపక్షం రిపోర్టర్ శాంతకుమార్ అడిషనల్ కలెక్టర్ ఉన్న గ్రూపులో పోస్ట్ చెయ్యగా స్పందించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు మానవపాడు మండలం ఎంపీడీవో భాస్కర్ జల్లాపురం గ్రామ పంచాయతీ శ్రీధర్ రెడ్డి త్రాగునీటి సమస్య లేకుండా చేశారు

# గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని విమర్శించారు



**-విద్యార్థులను సమస్యలను తెలుసుకొని ఇవ్వకుండా చేస్తున్న -కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రస్థాయిలో మండిపడ్డ కంచర్ల రవి గౌడ్**

సిరిసిల్ల, డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక):భారత దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా సంవత్సర కాలంలో 53 మంది విద్యార్థులు మరణించడం జరిగింది అని ఈ రోజు జిల్లా తెలంగాణ భవన్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో కంచర్ల రవి గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వం పైన మండి పడ్డారు. ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇన్ని సంఘటనలు అయినా, ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదు అని ఆయన అన్నారు.భారత రాష్ట్ర సమితి నాయకులు గురుకులాల బాట పేరుతో మేం హాస్టల్ లో సమస్యలు తెలుసుకోవడానికి వెళ్తే మమ్మల్ని సంఘ విద్రోహ శక్తులుగా అడ్డుకొని అరెస్టు చేయడం దారుణం అని అంతా బాగుంటే ఎందుకు అడ్డుకుంటున్నారు? అని ప్రశ్నించారు దేశంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా 53 మంది విద్యార్థులు మరణించారు. 1500 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారు. ఇంతకంటే దారుణం ఇంకొకటి ఉంటుందా అని, అక్రమ అరెస్టు లతో, కేసులతో, లాఠీలతో ప్రజా ఉద్యమాలను అడ్డుకోలేరు,ఉపాధ్యాయులను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తుంది అని, పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులను గేట్ల వద్ద నిలపెడుతుంది.కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో దాదాపు ఏడాదిగా విద్యాశాఖకు మంత్రి లేరని, సంక్షేమ శాఖకు మంత్రి లేదరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గురుకులాలు ప్రమాదపుటంచులో ఉన్నాయన్నారు. నాణ్యమైన భోజనం కోసం విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని విమర్శించారు.గురుకులాల పిల్లలు హాస్టల్ లో కంటే ఆసుపత్రి లోనే ఎక్కువ ఉంటున్నారు అని. మమ్మల్ని అడ్డుకోవడం మీద పెట్టిన శ్రద్ధ గురుకులాల్లో నాణ్యమైన ఆహారం పెట్టడం పైన, సౌకర్యాలు కల్పించడం పైన పెడితే గురుకులాలు బాగుపడతాయి అని విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుంది అని ఆయన ప్రశ్నించారు. నిన్నటి రోజున మరో బాలిక ప్రభుత్వపాఠశాల జయశంకర్ భూపాలపల్లి గురుకుల హాస్టల్ లో అస్వస్థతతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది అని.అంతే కాకుండా నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి ఫుడ్ పాయిజన్ ఘటనలో మరో విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉందని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంత నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఇప్పటి కి అయిన ముఖ్యమంత్రి కి కనువిప్పు కలిగి విద్యాశాఖ మంత్రి నీ నియమించి.జరిగిన సంఘటనలకు కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలని. వారిని విధుల నుండి తొలగించాలని. గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్లో అధికారులతో సమీక్ష నిర్వహించాలని రివ్యూ చేయాలని బిఆర్ఎస్ పార్టీ ప్రవీణ్ ఆధ్వర్యంలో గురుకుల బాటా చేపడితే ఇలా అక్రమ అరెస్టులకు భయపడలేదు అని మరొకసారి ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుందని. విద్యార్థులకు కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని. ఇలాంటి సంఘటనలు ఇంకో ఒక్కటి కూడా జరగకుండా జాగ్రత్త వహించాలని ఈ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టె శ్రీనివాస్. నాయకులు ముగ్దం అనిల్ . ముడం సాయి.సామల శ్రీకాంత్ దేవరాజు. అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకే సీఎం కప్ పోటీలు



**-క్రీడలతోనే స్నేహం.. ఉల్లాసం**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల, డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక):క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకే సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా జిల్లాలో సీఎం కప్ పోటీల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లలో %జవీ%'%ం జబజూ% 2024 క్రీడోత్సవాలు ఈ నెల 7 నుండి జనవరి 2 వరకు 36 ఈవెంట్స్ లో పోటీలు నిర్వహిస్తున్న సందర్భములో జిల్లా కమిటీ సభ్యులతో సమావేశామును ఏర్పాటు చేశారు. ఇందులో సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ సీఎం కప్పును ఆయ గ్రామాలకు, మండలాలకు కేటాయించిన ఆటలను ఆయా క్రీడా ప్రాంగణాలలో విజయవంతముగా నిర్వహించాలని తెలియ చేసారు. జిల్లాలో ఉన్నటువంటి క్రీడ మైదానాలను ఉపయోగించుకొని జిల్లాకు కేటాయించిన వివిధ ఆటలను అడిపిస్తూ , అధనముగా టేబుల్ టెన్నిస్, క్యారం బోర్డ్, టైక్వాండో, కరాటే, పవర్ లిఫ్టింగ్, చెస్ వూషూ మొదలగు ఆటలను కూడా ఆడిపించాలని తెలియ చేసారు. ఇందులో ప్రథమ, ద్వితీయ,మరియు తృతీయ బహుమతిలను కేటాయించి గోల్డ్, సిల్వర్ మరియు బ్రాంజ్ మెడల్స్ కూడా విజేతలకు అందచేయగలరని తెలియ చేసారు.అలాగే జిల్లా విద్య శాఖదికారిని ఇందుకు అవసరమగు పీడీ మరియు పిఈటీలను ఆయ ఈవెంట్ ల వారిగా జరుగు పోటీలకు అదించగలరని తెలియ చేసారు.ఇక్కడ యువజన అండ్ స్పోర్ట్స్ శాఖ అధికారి రాందాస్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అకారణంగా మాపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు



డిసెంబర్, 04గద్వాల్/మల్దకల్తెలంగాణ పత్రికదౌర్జన్యంగా నా ఇంటిమీదికి వచ్చి మాపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని బాధితుల వేడుకోలుజిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన బాధితులు జోగులాంబ గద్వాల నియోజకవర్గం గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో కుమ్మరి బుచ్చన్న కుమ్మరి ఆంజనేయులు కుమ్మరి జమ్ములమ్మలపై కోడెదూడ విషయంలో ఆకారణంగా ఇంటి పక్క వారైనా కుమ్మరి కిస్టన్న కుమ్మరి చంద్రన్న కుమ్మరి పరుశురాముడు కుమ్మరి పురుషోత్తం విజయ్ శంకరమ్మ లు అకారణంగా మాపై దాడి చేశారని గతంలో కూడా ఈ రకమైన దాడులకు పాల్పడ్డారని బాధితుడు కుమ్మరి బుచ్చన్న ఆవేదన వ్యక్తం చేశారు అకారణంగా దాడికి చేసి బెదిరింపులకు పాల్పడమే గాక చంపుతామని బెదిరిస్తున్నారని నాకు ప్రాణహాని ఉందని వెంటనే వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి బాధితులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# ఆమె త్యాగం వెలకట్టలేనిది ...



**-స్వచ్ఛమైన గోదావరి ప్రవాహం వంటిది**

**-అందుకే ఆమె మరణించినా**

**-జీవితకాలం బతికి ఉండిపోతారు**

**-శరీర దాత వీరగోని లక్ష్మి సంస్మరణ సభలో వక్తలు**

**-భర్త పెంటయ్య మరియు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపిన -వివిధ రంగాల ప్రముఖులు**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4, తెలంగాణ పత్రిక: బతుకు..అందరినీ బతకనివ్వు అనే సందేశాన్ని స్వర్గీయ వీరగోని లక్ష్మి సమాజానికి అందించిందని వక్తలు అభిప్రాయపడ్డారు. మనిషి జీవితం, నడవడిక పుస్తకాలు నేర్పితే వచ్చేవి కావన్నారు. వీరగోనిలక్ష్మిత్యాగం,సంఘర్షణవెలకట్టలేనివనికొనియాడారు.బుధవారం కరీంనగర్భగత్నగర్లోనిబృందావన్గార్డెన్స్లోజరిగినశరీరదాతవీరగోనిలక్ష్మిసంస్మరణసభకుకవులు,రచయితలు,ఉద్యోగులు,ఉపాధ్యాయులు,రాజకీయవత్తలు,పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలోహాజరయ్యారు.పది రోజుల క్రితం ఉపాధ్యాయ సంఘం నాయకులు, రిటైర్డ్ ఎంఈఓ వీరగోని పెంటయ్య సతీమణి లక్ష్మి అనారోగ్యంతో మరణించగా ఆమె ఆశయం మేరకు కుటుంబ సభ్యులు పార్థివ దేహాన్ని చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీకి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు.కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారంసంస్మరణ సభ నిర్వహించగా, ఇందులో పాల్గొన్న వ్యక్తలు మాట్లాడుతూ లక్ష్మి జీవించి ఉన్నప్పుడే ,మరణించినతరువాతకూడా సమాజానికిసందేశం ఇస్తూ పోయిందన్నారు.ఆమెను మానవీయ మహిళగా అభివర్ణించారు. మొద్దు బారిన హృదయాలున్న సమాజంలో మనం జీవిస్తున్నామని, అలాంటి సమాజంలో స్వచ్ఛమైన గోదావరి ప్రవాహం వలె లక్ష్మి ముందుకు సాగిందన్నారు. ప్రపంచ స్పృహ,లౌక్యం తెలిసిన వ్యక్తిగా ఆమెను కొనియాడారు. తాను చదువుకోకపోయినా.. సంఘర్షణలను తట్టుకొని నిలబడగలిగారని, మరణించేంతవరకు సాటివారిపై ప్రేమను కురిపిస్తూనే వచ్చారని చెప్పారు. అందుకే ఆమె చనిపోయినా, జీవితకాలం బతికి ఉండిపోతారని తెలిపారు.ఈ సందరలు సురేష్ మానస, నరేష్ -కృష్ణవేణికూతుర్లు అల్లుండ్లు సమత-తిరుపతి సౌజన్య-శ్రీనివాస్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,ాజకనకయ్య జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ంద్ర బాబు, రిటైర్డ్ ప్రిన్సిపల్ జి నాగేందర్, స్వర్గీయ ఆకుల భూమయ్య కుమార్తె ఆకుల కవిత, తదితరులు శరీర దాత లక్ష్మితో తమకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. తొలుత ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## బోయినిపల్లి న్యాస్ సెంటర్ ను సందర్శించిన జిల్లా విద్యాధికారి

బోయినపల్లి, డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న న్యాస్ (నేషనల్ అర్చివ్మెంట్ సర్వే) పరిక్ష సెంటర్ ను బుధవారం రోజున బోయినిపల్లి మండల కేంద్రములోని ఆనంద్ విద్యా నికేతన్ హై స్కుల్ నందు నిర్వహించగా జిల్లా విద్యాదికారి బి.జగన్ మోహన్ రెడ్డి పరిక్ష కేంద్రంను సందర్శించారు. ఈ న్యాస్ విద్యా ప్రమాణాలు ఏ స్థాయిలో ఉన్నయో తెలుసుకొనుటకు విద్యా ప్రమాణాలను గుర్తించి తదనుగునంగా బోధన పద్దతి మార్పులు నూతన ఆవిష్కరణ అంశములపై నూతన ఆలోచనలు వివిధ నైపుణ్యాల అభివృద్ధి మెరుగు పరుచుట కొరకు ఈ న్యాస్ పరీక్షలను చేయడం జరుగుతుంది. ఈ రోజు మన రాజన్న సిరిసిల్లా జిల్లాలో 85 పాఠశాలలలో 95 శాంపిల్ తరగతులను తీసుకొని విద్యార్థుల సామర్ధ్యాలను పరిక్షించడం జరిగింది. దీనితో పాటు ఉపాద్యాయుల ప్రశ్నావళి, విద్యార్థులు ప్రశ్నావళి మరియు పాఠశాలల స్థితిగతుల ప్రశ్నావలి ఎన్.సి.ఈ.ఆర్.టి మార్గదర్శాలకు అనుగునంగా ఈ న్యాస్ (పరాక్ ) పరీక్షలను నిర్వహించడం జరుగింది. ఆయన వెంట



మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమారు పాఠశాల కరస్పాండెంట్ బిల్ల ఆనందం మరియు అబ్జర్వర్ బాలరాజు, ఉపాద్యాయులు ఉన్నారు.

## ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆర్డీవోకు వినతి పత్రం

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04
నిజామాబాద్ నగరంలోనినాలుగో డివిజన్ మాధవ నగర్ (నర్సన్న కాలనీ) వాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత 25 సంవత్సరాల నుండి అధికారులకు ప్రజాప్రతినిధులకు వేడుకుంటూ విన్నపం చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బామండ్ల రవీందర్,జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తుల మారుతి,పల్లె మల్లేష్, నర్సింలు గౌడ్,శంకరు తదితరులు



పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలపైన తెలంగాణ సారధి కళాకారుల కళా యాత్ర ప్రదర్శనలు..

భీంగల్.మండలంలోని చెంగల్. బాచన్ పల్లి.గోన్ గొప్పుల, గ్రామాల్లో .జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు.సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో.తెలంగాణా సాంస్కృతిక సారథి బృందం.. ప్రజా పాలన కళా యాత్ర బృందం.ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కళాకారులు ఆరు గ్యారంటీల పైన పాటల ద్వారా ప్రజలను గ్రామ గ్రామానా తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్నారు..ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ప్రజలు వినియోగించు కోవాలని సారధి కళాకారులు కోరారు..ఈ కార్యక్రమంలో.. క్రాంతి కుమార్. రాంపూర్ సాయి. సాయి లవోల.రాజు.నర్సయ్య. రాజేందర్.రవినాయక్.రషీద్ మనోజ.మీనా.సమత లు పాటలతో ఆకట్టుకుంటున్నారు



## పొంచి ఉన్న మృత్యు కోరలు ?...

**-దాగి ఉన్న ప్రమాదాన్ని గుర్తించని అధికారులు ?**
**-ప్రమాదం జరిగినప్పుడే చర్యలు తీసుకుంటారా అంటూ గ్రామస్తులు ఆగ్రహం**
**-పూర్తిగా ఎండిపోయి పడిపోయి దిశలో చెట్టు !**
**-ఏదైనా సంఘటన జరగక ముందే స్పందించాలంటూ గ్రామస్తులు..**



అశ్వారావుపేట ఆర్సి డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని నారవారిగూడెం గ్రామంలోని ఓ రహదారి పక్కన వృక్షం ఎండిపోయి దానిని సగం వరకు కత్తిరించి ఉండటంతో బాటసారుల మృత్యువు ను తలపించేలా కనిపిస్తుంది ఎవరో కొందరు అటువంటి వృక్షాలని సగం వరకు కత్తిరించి ఉండటంతో ఎప్పుడు రోడ్డు పై పడుతుందో తెలియక భయం భయంగా ప్రజలు రహదారిపై ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. నిజానికి రహదారి నారవారిగూడెం కాలనీ నుండి మోద్దులగూడెం అచ్యుతా పురం వంటి గ్రామాలను కలుపుతూ వందల మంది ప్రయాణికులు 2 వీలర్లు, ఫోర్ వీలర్లను సైతం వినియోగిస్తూ ఎప్పుడూ రద్దీగానే కనిపిస్తుంది ఇటువంటి సమయంలో అటువంటి వృక్షం విరిగిపడి ఎవరి ప్రాణాల మీద కి తేస్తుందో తెలియదు. అమాయక ప్రజలు దానిని గమనించే పరిస్థితి లేకుండా పోవడం ఎవరి పనులు వారు బిజీగా ఉండటం అధికారులు మాత్రం ఇటువంటి వాటిని పట్టించుకోకపోవడం గమనర్హం. ఏది ఏమైనా ప్రజల ప్రాణాల హరించే దిశలో ఉన్న వృక్షాన్ని కనీసం పంచాయతీ అధికారులు సైతం పట్టించుకునే పరిస్థితి కనుమరుగవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పక్కన ఉన్న భారీ వృక్షాన్ని తొలగించాలని గ్రామస్తుల కోరుకుంటున్నారు.

## చనగాని మల్లయ్యకు సునీతాజగదీష్ రెడ్డి నివాళి

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 04
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్లో గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో వైద్యసేవలు పొందుతూ ఈరోజు ఉదయం మృతిచెందిన పట్టణ బి.ఆర్.ఎస్ మహిళా నాయకురాలు చనగాని అంజమ్మ భర్త మల్లయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీతాజగదీష్ రెడ్డి



## దహణ సంవస్కరాలకు ఆర్థిక సహాయం

వనపర్తి జిల్లా డిసెంబర్ 04 ధర్మరాజు (తెలంగాణ పత్రిక) శ్రీరంగాపురం మండల కేంద్రంకు చెందిన గొల్ల బుడ్డ నాగన్న అనారోగ్యంతో మరణించాడు విషయం తెలుసుకున్న శ్రీరంగాపూర్ మండలం మేఘారెడ్డి యువసేన సభ్యులు శ్రీహరిరాజు శ్రీ తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకురాగా, తక్షణమే స్పందించి మేఘారెడ్డి యువసేన సభ్యులను ఆదేశించగా మృతుడి కుటుంబంకు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరిరాజు, సయ్యద్ వాహిద్దిన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఏదుట్ల శ్రీను, కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్ చేతుల మీదుగా 5000/ రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరిరాజు, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె.ఆశన్న, మండల కాంగ్రెస్ మండల నాయకులు సయ్యద్ వాయిద్దీన్, కాంగ్రెస్ నాయకులు, ఎదుట్ల శీను, మహేష్ గౌడ్, రాఘవేంద్ర, పసుల సుధాకర్, పసుల వెంకటేష్, నత్తి ముని, చింతలయ్య,నాగశేషు, సందు, రవి, చింతలి వెంకటయ్య, గణపతి బీసన్న, శ్రీహరి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి అవతారపు తడి ఆరనివ్వని అధికారులు..!?

**-లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మరో అధికారి**
**-గతంలో "తెలంగాణ పత్రిక" చెప్పినట్టు కనీసం 10 రోజులు అయినా కాలేదు.**
**-లంచావతారుల లిస్ట్ చాలా పెద్దగానే ఉంది.**



ఆధారాలతో పక్కాగా "తెలంగాణ పత్రిక" అందించే ప్రయత్నం చేస్తోంది..నిర్మల్ జిల్లా ప్రతినిధి–డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక:– నవంబర్ 29వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్డి హంద్రెడ్ గా పట్టుబడి కటకటాల పాలైన విషయం అందరికీ తెలిసిందే. అది జరిగి కనీసం 10 రోజులైనా అవ్వలేదు బుధవారం మరో అవినీతి అధికారి నిర్మల్ పట్టణంలో లంచం తీసుకుంటూ పట్టు పడడం సంచలనం సృష్టిస్తోంది. వివరాల్లోకి వెళితే.. నిర్మల్ జిల్లా మార్కెటింగ్ ఏడీగా విధులు నిర్వహిస్తున్న తంగడి పల్లి శ్రీనివాస్ ఓ దద్వాయి సంఘం వారి నుంచి 7వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా బుధవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. కుమ్మరి వెంకటేష్ అనే వ్యక్తి గత కొంతకాలం కిందట దద్వాయి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయినప్పటికీ లైసెన్సు మంజూరు అవ్వలేదు కారణం చేతులు తడిపితే గాని పని అవ్వదు అంటూ అధికారుల నుండి సంకేతాలు వెంకటేష్ కి అందాయి. అయినప్పటికీ మరో మారు అధికారుల దగ్గరికి వెళ్లి లైసెన్స్ ఇవ్వమని కోరడంతో ఏడీ శ్రీనివాస్ రూ.10 వేల రూపాయలు ఇస్తే పని అవుతుందని తెలిపాడు. దాంతో వెంకటేష్ అంత మొత్తంలో ప్రస్తుతం నా దగ్గర లేవు అని చెప్పడంతో చివరికి 7 వేలకు తగ్గించాడు. 7 వేలు ఇస్తే లైసెన్స్ ఇస్తానని చెప్పడంతో బాధితుడు చేసేదేమీ లేక ఏసీబీని ఆశ్రయించాడు. బుధవారం మధ్యాహ్నం 7 వేల రూపాయలను అధికారికి ఇస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు ఆయన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కాగా శ్రీనివాస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రలో ఉంటాడని తెలుసుకున్న ఏసీబీ అధికారులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ కాలనీలో ఉంటున్న ఆయన ఇంట్లో కూడా సోదాలు నిర్వహించారు. సాయంత్రం అయినప్పటికీ పూర్తి వివరాలు తెలియకపోవడంతో అన్ని వివరాలను గురువారం తెలియజేస్తామని అధికారులు చెప్పడం జరిగింది. ఏదేమైనాప్పటికీ నిర్మల్ పట్టణ కేంద్రం మాత్రం లంచావతారులకు కేంద్ర బిందువుగా మారింది అనడానికి ఏమాత్రం సందేహం లేదు అని పలువురు అనుకుంటున్నారు.

## యువత సామాజిక సేవ లో ముందు ఉండాలి

సిరిసిల్ల, డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని యువత సామాజిక సేవ లో భాగస్వాములై సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేముల స్వరూప తిరుపతిరెడ్డిపిలుపునిచ్చారు..ప్రతిష్టాత్మక సంస్థ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ( బిక్కి) ప్రకటించిన అవార్డుల్లో.. సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రేరణ స్వచ్ఛంధ సంస్థ కు ఉత్తమ సామాజిక సేవ అవార్డు రావడం చాలా గర్వకారణమని ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో చాలా చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అన్నారపు వేణుగోపాల్, వెల్దండి సాయికృష్ణ, బూర సతీష్, నీలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు..



## వేములవాడ పట్టణంలో భూ ప్రకంపనలు

వేములవాడ పట్టణంలో ఈరోజు ఉదయం స్వల్ప భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. పట్టణ కేంద్రంలో ఈరోజు ఉదయం సుమారు 7:23 నిమిషాలకు మూడు సెకన్ల పాటు భూమి కంపించిందని స్థానికులు తెలిపారు. ప్రకంపనలతో ఇంటిలోని వస్తువులు చెల్లాచెదురయ్యాయని వివరించారు. భూ కంపనలతో భయంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.



## వన్యప్రాణులపై సంరక్షణకు అవగాహన...

రాయికల్ డిసెంబర్ 4(తెలంగాణ ప్రతిక):రాయికల్ అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణి సంరక్షణ పై విస్డం హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను అటవీ లోకి తీసుకెళ్లి అడవి ఉండే జంతువులు పక్షులు పర్యావరణ రక్షణ కు దోహద పడుతున్నతీరును పారెస్ట్ రేంజ్ అధికారి టి భూమేష్ అవగాహన కల్పించారు.ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకుంటే మానవ మనుగడ సాపిగా ముందుకు సాగుతుంది అని అటవీ రక్షణ కోసం అందరు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి పద్మ , ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్. ఎస్ మల్లన్న మరియు బీట్ ఆఫీసర్లు రమణారెడ్డి, సంధ్య, కవిత, రత్నాకర్, పాష తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో 'వనదర్శిని'...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04
ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో 'వనదర్శిని' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నార్త్ రేంజ్ తరపున సారంగపూర్ అర్బన్ పార్క్లో సెయింట్ జేవియర్స్ స్కూల్ విద్యార్థులకు అడవిలో చెట్లు, వన్యప్రాణుల సంరకక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ సంజయ్ గౌడ్, సెక్షన్ ఆఫీసర్ గఫూర్, సాయికృష్ణ, ప్రతాప్, బీట్ ఆఫీసర్లు రాజేందర్, నవీన్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



## తండ్రుల జ్ఞాపకార్థం బాల్ రెడ్డి ఔదార్యం.

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 4కుల వృత్తియే జీవనాధారంగా ఉన్న మాదిగ సామాజిక వృత్తిని కొనసాగిస్తున్న వ్యక్తులకు 26 డప్పులు మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండాపురం బాల్రెడ్డి వితరణ చేశారు. బుధవారం రోజున జన్మనిచ్చిన కన్నతండ్రి జ్ఞాపకార్థం కులవృత్తి పై ఆధారపడి జీవిస్తున్న మాదిగ సామాజిక వర్గం వ్యక్తులకు సొంత డబ్బులతో 26 డప్పులు కొనుగోలు చేసి వితరణ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు మండలంలోని బో ప్పా పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొండా పురం బాల్ రెడ్డి తండ్రి కీర్తి శేషులు కొండ పురం మల్లారెడ్డి, చిన్నాన్న కీర్తి శేషులు కొండాపురం కిష్టారెడ్డి ల జ్ఞాపకార్థం గ్రామంలో కుల వృత్తి అయిన డప్పులు కొట్టుకుంటూ జీవిస్తున్న మాదిగ సామాజిక వర్గం వ్యక్తుల జీవనోపాధికి ఉపయోగ పడే 26 డప్పులను వితరణ చేసి వారి కుల వృత్తికి తనవంతు సహకారం అందించాడు. ఈ కార్యక్రమంలో కొండాపురం శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొంగరి కిష్టారెడ్డి, మొదుసు



పద్మారెడ్డి,చల్ల మహేందర్ రెడ్డి,ఇల్లందుల రాజిరెడ్డి, కే.శ్రీనివాస్ రెడ్డిలు తమకు 26 డప్పులు వితరణ చేసిన కొండాపురం బాల్ రెడ్డి కి మాదిగ సామాజిక వర్గం ధన్యవాదాలు తెలిపారు.

## మద్యం మత్తులో న్యూసెన్స్ చేసిన వ్యక్తికి ఏడు రోజుల జైలు

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04 మద్యం మత్తులో న్యూసెన్స్ చేసిన వ్యక్తికి ఏడు రోజుల జైలు విధించినట్లు నాలుగవ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. నిజామాబాద్ నగరంలోని బోర్గాం కు చెందిన శ్రీధర్(25).గత కొన్ని రోజులుగా తరుచూ మద్యం సేవించి చుట్టుపక్కల వారికి ఇబ్బందులు కలిగించి న్యూసెన్స్ చేసినందుకు శ్రీధర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బుదవారం జిల్లా మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ వ్యక్తికి ఏడు రోజులు జైలు విధించినట్లు నాలుగవ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.



# వోడితల ప్రణవ్ నాయకత్వంలో భారీగా తరలిన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు..

- పెద్దపల్లిలో కాంగ్రెస్ యువ వికాస సభ..
- సభకు కదం తొక్కిన కాంగ్రెస్ నాయకులు యువత రైతులు.



హుజురాబాద్ డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక)ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు తెలుపుతూ,నిరుద్యోగులు, రైతుల గురించి ఆలోచించి అటు నిరుద్యోగులకు భరోసా ఉద్యోగ నియామక పత్రాలు ఆందజేస్తూ,రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళు తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.బుధవారం పెద్దపల్లిలో జరిగిన యువ వికాస సభకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.ఈ సభకు పెద్దఎత్తున హుజురాబాద్ నుండి యువత,రైతులు,కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు.ఈ సభతో కాంగ్రెస్ పార్టీలో మరింత జోష్ పెరిగింది.నిరుద్యోగులకు యాభై ఐదు వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని,రైతులకు రుణమాఫీ,బోనస్ ఇస్తూ మరింత బాధ్యతగా ముందుకు వెళ్తామనీ ఈ సభ ద్వారా స్పష్టమైందని తెలిపారు.రానున్న నాలుగేళ్లలో మరింత బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు. ప్రణవ్ తో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేశిని కోటి, దొంత రమేష్, లతోపాటు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# "ఆశా"ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి





- సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన కలెక్టరేట్ ముందు ఆశాల నిరస

జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి వైద్య శాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు గత రెండేళ్ల క్రితం లెప్రసి,పల్స్ పోలియో ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ,వాటిని చెల్లించిన పిదపనే కొత్త సర్వేలను చేయించాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కన్వీనర్ సులోచన ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న ఆశాలు పెద్ద ఎత్తున చేరుకుని జిల్లా కలెక్టరేట్ వద్ద బుధవారం నిరసన చేపట్టారుకలెక్టరేట్ లోకి వెళ్లి సంబంధిత అధికారి కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇద్దామన్నఆశాలను లోనికి వెళ్ళనియకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు అడ్డుకున్నారు.ప్రభుత్వ0 మా సమస్యలను తీర్చడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆశాలు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ ఆశాల సర్వే డబ్బుల విషయంలో మా నాయకులు కమిషనర్ కార్యాలయం అధికారులు డబ్బులు విడుదల చేశామని చెబుతు ప్రొసీడింగ్ ఆర్డర్ చుపెట్టారని జిల్లా అధికారులను అడిగితే మాకు రాలేదని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని ఆరోపించారు.ప్రోసిండింగ్ ఆర్డర్ ఉంటే డబ్బులు రాలేదని జిల్లా అధికారులు సమాధానం చెబుతున్నారనిప్రభుత్వ అధికారులు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని సులోచన మండిపడ్డారు. బకాయిలు చెల్లించకుండా మళ్ళీ డిసెంబర్ 2 నుండి మళ్ళీ లెప్రసి సర్వేలు చేయమనడం సమంజసం కాదన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించి పిదపనే కొత్త సర్వేలు చేస్తారని, ప్రభుత్వం ఈ విషయంలో ఆశాలకు న్యాయం చేయాలని ఇందూరి సులోచన కోరారు.అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కి ఆశాలు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మమత, సుజాత, లావణ్య,పద్మ, స్వప్న, రజిత, స్వప్న,విజయ, జమున, రూప, యశోద, లక్ష్మీ, అనూష,జ్యోతి, సుశీల, భాగ్య,భాగ్యలక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

- యువకులను మోసం చేసి, ఉత్సవాలు జరుపుకుకోవడం సిగ్గుచేటు
- మట్ట పవన్ రెడ్డి బీజేవైఎం నాయకుడు



హుజురాబాద్ డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందడం జరిగిందని, దీనికి నిరసనగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకుడు మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి అనేకరకాల హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందని, ముఖ్యంగా విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్య భరోసా కింద ఇస్తానని చెప్పడం జరిగిందని, సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా యువకులను తీవ్రంగా మోసం చేశాడని పవన్ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టాడు. ముఖ్యమంత్రి అనే విషయాన్ని మరిచి చిల్లర మల్లర మాటలతో రాష్ట్ర పరువు తీస్తున్నాడని ఆరోపించాడు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని చురకంటించాడు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పవన్ రెడ్డి డిమాండ్ చేశారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో విద్యార్థులను కలుపుకొని బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించాడు.ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి,గుత్తికొండ రాంబాబు, మురహరి గోపాల్,చల్ల జగన్ రెడ్డి,చదువు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీతో ఉపాధి అవకాశాలు మెరుగు

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఏటీసీ ఏర్పాటుకు స్థల పరిశీలన

రుద్రంగి, డిసెంబర్ -4, (తెలంగాణ పత్రిక):అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల రుద్రంగి మండల కేంద్రానికి మంజూరి అయిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కోసం బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి స్థల పరిశీలన చేశారు. అనంతరం స్థానిక అయ్యప్ప స్వామి వారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలోని కేజీబీవీని వారిద్దరు కలిసి ఆకస్మికింగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఏవైనా సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్లేగ్రౌండ్ సరిగా లేదని వారు చెప్పగా, ఆటస్థలం చదును చేయాలని ఆటలకు కావలసిన సామాగ్రిని అందించాలని ఎంపీడీవోకు కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంత తవ్వాలని పేర్కొన్నారు. త్వరలోనే విద్యార్థులకు సోలార్ హీటర్ వస్తుందని తెలిపారు. అనంతరం క్లాస్ రూమ్లను పరిశీలించి స్మార్ట్ క్లాసులో పనితీరును పరిశీలించారు. పాఠశాలలో హిందీ టీచర్ లేరని తెలుసుకొని వెంటనే భర్తీ చేయాలని డీఈ వోను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులతో పలు పాఠ్యాంశాలు చదివించారు. అనంతరం వంటశాలలో బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన కూరగాయలు సరఫరా చేయాలని నిర్వాహకులకు సూచించారు. మెనూ పరిశీలించి దానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఇక్కడ వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పకుండా రండి-యేలేటి మహేశ్వర్ రెడ్డి

- ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆహ్వాన పత్రికను అందజేత



నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్ 4-తెలంగాణ పత్రిక:- ఈనెల 11వ తేదీన తెలంగాణ బీజేఎల్పి నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కుమార్తె వివాహానికి రావాలంటూ ప్రధాని నరేంద్ర మోడీకి వివాహ ఆహ్వాన పత్రికను బుధవారం ఎమ్మెల్యే సతీసమేతంగా వెళ్లి తమ ప్రథమ కుమార్తె శాన్విత పెళ్లికి వచ్చి ఆశీర్వచనాలు అందించాలని కోరారు. ఈనెల 11వ తేదీన శంషాబాద్ లోని జిఎంఆర్ అరేనా లో వివాహ కార్యక్రమం ఉంటుందని అందుకు నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు తప్పకుండా రావాలని కోరుతూ బుధవారం వివాహ ఆహ్వాన పత్రికను సతి సమేతంగా అందజేశారు.

# 4వ రోజు రాజన్న ఆలయంలో పూజలు



రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాలు చేస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్ర శ్రేయస్సును ఆకాంక్షిస్తూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సంకల్పిస్తూ.. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహా రుద్ర యాగం, చండీ హెూమం, కోడె పూజ, రుద్రాభిషేకం చేసినట్లు వేములవాడ రాజన్న ఆలయ అర్చకులు పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 04 తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ శాఖ అధ్యక్షులు ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అలాగే రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం సహాయనిది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సబండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి వారికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం లబ్ధిదారులైన కరిక పోచయ్య రూ.15000,పదిరే సుజాత రూ.35000 ల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇట్టి చెక్కులు రావడానికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బలసాని నరసయ్య గౌడ్, ఎండి సర్దార్, తల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఎండి ఆరిఫ్, నయుం మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల,టీచర్స్ ఓటరు తుది జాబితా డిసెంబర్ 30 న విడుదల



వేములవాడ, డిసెంబర్ 04 రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ దినపత్రికఎస్.రాజేశ్వర్,వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో ఈ రోజు వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వేములవాడ నియోజకవర్గం అఖిలపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో.ఎస్.రాజేశ్వర్ వేములవాడ ఆర్డీఓ సమావేశాన్ని నిర్వహించినారు. ఇట్టి సమావేశం లో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు నమోదు గడువు ఈ నెల 9 న ముగిస్తుందని,ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా నమోదైన వారి తుది జాబితా ఈనెల 30 న ప్రకటించబడునన్నారు. హర్హులైన పట్టభద్రులు మరియు టీచర్స్ తప్పని సరిగా ఓటు నమోదు చేసుకొని,ఓటు హక్కును వినియోగించుకోవాలని పట్టభద్రులను,టీచర్స్ ను ఆర్డీఓ కోరారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ డిసెంబర్ 26 వరకు ఓటరు నమోదు కార్యక్రమం యధావిధిగా జరుగునన్నారు.ఫామ్ 6,7,8, ల ద్వార ఓటరుగా నమోదు,చేర్పులు,మార్పులు చేసుకోవచ్చు నన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు తుది జాబితా జనవరి 6 న ప్రకటించడం జరుగునని ఆర్డీఓ తెలిపారు. పై సమావేశమునకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్నారపు శ్రీనివాస్ కాంగ్రెస్, పోలాస నరేందర్ బి.అర్.ఎస్, పిన్నింటి హన్మాండ్లు బి. జె.పి, సిహెచ్,రామస్వామి గౌడ్ టి.డి.పి పార్టీల నేతలతో పాటుగా ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు.

# స్తంభంపల్లి బ్రిడ్జి పూర్తి నిర్మాణానికి మోక్షం ఎప్పుడు



బోయినపల్లి, డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభం పల్లి గ్రామ సమీపాన చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రభుత్వాల అలసత్వాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్న రు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లకు సరైన సమయంలో బిల్లులు విడుదల చేయకపోవడం వల్ల ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన కాంట్రాక్టర్లు ఇప్పుడున్న పరిస్థితులలో ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవ రిస్తూ త్వర తగితన బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని పత్రిక ముఖంగా బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కుటుంబ నియంత్రణ వారోత్సవాలు విజయవంతం

సిరిసిల్ల, డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖ ఉత్తర్వుల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా వైద్యాధికారి డా.వసంతరావు,డి సి ఎస్ హెచ్ డా.పెంచలయ్య ల ఆధ్వర్యంలో మగవారికి కోత కుట్టు లేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు వారం రోజుల పాటు వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో చేయడం జరిగింది.మొత్తం 153 ఆపరేషన్లు చేసారు.ఇందులో డా.పెంచలయ్య,డా.వసంతరావు,డా.రమేష్,డా. రవీందర్ లు పాలు పంచుకున్నారు. పి హెచ్ సి ఎ ా ు ద ్ ు ృ ల ు డా.దివ్యశ్రీ,డా.సంపత్,డా.రేఖ,డా.శరణ్య,డా.అనిత,డ ా. రేణు ప్రియ,డా. వేణు మాధవ్ మరియు డా.వేణు గోపాల్ రెడ్డిలు వివిధ గ్రామాల నుండి ఏ ఎన్ ఎం లు ఆశా ల ద్వారా ఈ శిబిరానికి వ్యక్తులను తరలించారు.తొలి రోజు ఈ కార్యక్రమాన్ని ఎం ఎల్ ఎ మరియు విప్ శ్రీ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ శిబిరాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్ర స్థానంలో నిలిచింది.ఇట్టి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టరు శ్రీ సందీప్ కుమార్ మరియు ప్రాంతీయ ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది కి సూపెరిండెంట్ డా.పెంచలయ్య కృతజ్ఞతలు తెలియజేసారు.

# యువ వికాసానికి ఇందిరమ్మ రాజ్యంలో బాటలు వేసాం



- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- బస్టాండ్ వద్ద 4 ఎకరాల 31 గుంటల భూమి బస్‌డిపో కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ
- గుజరాత్ రాష్ట్రంలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చర్చకు కేంద్ర మంత్రులు సిద్ధమా
- 66 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించాం
- రాబోయే 10 సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- పేదవాడికి విద్య ఉపాధి వస్తే ఒక తరం బాగు పడుతుంది
- పెద్దపల్లి జిల్లాలో నేడు డిపో ఏర్పాటు చేశాం, రేపు రామగుండానికి విమానాశ్రయం తెస్తాం
- పెద్దపెల్లి జిల్లాలో నిర్వహించిన యువ వికాసం విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్.










**మొదటి పేజీ తరువాయి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-04 (తెలంగాణ పత్రిక)**

రాష్ట్రంలోనే యువ వికాసానికి ఇందిరమ్మ రాజ్యంలో బాటలు వేసామని, ప్రభుత్వ రంగంలోనే ఖాళీలు భర్తీ చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా మన యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణ పై దృష్టి సారించామని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా తొలగించే దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా పెద్ద కాల్వలలో నిర్వహించిన యువ వికాసం విజయోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్గ సహచరులు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగింది.యువ వికాసం విజయోత్సవ సభలో పాల్గొనేందుకు పెద్దపెల్లి జిల్లాకు విచ్చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఘన స్వాగతం పలికారు. పెద్ద కల్వలలో ఏర్పాటు చేసిన యువ వికాసం విజయోత్సవ సభకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో 1024 కోట్ల 90 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. సభా ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం పరిశీలించారు.అనంతరం గ్రూప్ 4, సింగరేణి పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ముఖ్య మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో యువతకి నైపుణ్యత అందించే దిశగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కిమ్స్ హాస్పిటల్, లక్ష్యా సంస్థ, రెడింగ్ టన్,లాజిస్టిక్ స్కిల్ కౌన్సిల్, జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్, డాక్టర్ రెడ్డి ల్యాబ్స్ ,అర్ బిందు ఫార్మా బ్లూ వీల్స్ వంటి 7 సంస్థలకు మధ్య ఎంఓయూ పూర్తి చేశారు. ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలను యువతకు చేరువ చేసేందుకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డీ.ఈ.ఈ.టి ( డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ) ను ముఖ్య మంత్రి రేవంత్ ప్రారంభించారు. విద్యార్థులకు, యువకులకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను సీఎం ఆవిష్కరించారు. అనంతరం యువ వికాస విజయోత్సవ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత సంవత్సరం ప్రజలు ఇచ్చిన విలక్షణమైన తీర్పు కారణంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.కరీంనగర్ గడ్డ నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ఆనాడు సోనియా గాంధీ ఇచ్చిన మాట మేరకు 2014 లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశామని తెలిపారు.గతంలో 2 పర్యాయాలు పాలించిన కేసిఆర్ హయాంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కేసిఆర్ మాత్రం ఎకరం పొలంలో కోటి రూపాయల ఆదాయం పొందే రహస్యం మాత్రం రైతులకు చెప్పలేదని, రైతాంగానికి ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వకపోతే పోరాటం చేసిన ప్రస్తుత ఎమ్మెల్యేను గత పాలకులు కరీంనగర్ జైల్లో బంధించారని సీఎం రేవంత్ గుర్తు చేశారు.పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, మంత్రిగా శ్రీధర్ బాబు ఉన్నారు కాబట్టే నేడు జిల్లాకు 1024 కోట్ల మంజూరు అయ్యాయని,రోడ్లు భవనాల శాఖ, సాగు నీటి పారుదల శాఖ, ఆర్టీసీ బస్సు డిపో వంటి అభివృద్ధి పనులు మంజూరు చేసుకున్నామని, స్థానిక నాయకుల ఇచ్చిన నివేదిక పరిశీలించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని అన్నారు. తుమ్మిడి హెట్టి దగ్గర బ్యారేజీ నిర్మించి ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాలకు సాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. 10 సంవత్సరాల పాలన, 10 నెలల పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని ముఖ్యమంత్రి ప్రజలను కోరారు.గత ప్రభుత్వాలు ధాన్యానికి బోనస్ ఎందుకు ఇవ్వలేక పోయాయో ప్రజలు ఆలోచించాలని, అత్యధికంగా 2 లక్షల ఎకరాలలో సన్న రకం వడ్లు పండించిన రైతులు పెద్దపెల్లి జిల్లాలో ఉన్నారు, 95 శాతం రైతుల ఖాతాలలో డబ్బులు పడ్డాయని అన్నారు.నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం సంవత్సర పాలనలో 55 వేల 143 ఉద్యోగాలు భర్తీ చేసామని, హెూం శాఖ, విద్యా శాఖ, వైద్య శాఖ, (గ్రూప్స్), రెవెన్యూ శాఖ పశ్చిమవర్ధక శాఖ పంచాయతీ శాఖ మొదలగు వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీలను నింపామని అన్నారు. నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు, దేశ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాలు పని చేశారు, ఏ సంవత్సరమైనా గుజరాత్ రాష్ట్రంలో 50 వేల ఉద్యోగాలు ఇచ్చారా? చర్చకు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సిద్ధమా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.గత ప్రభుత్వం లక్షా 2 వేల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే కూలిపోయిందని, శ్రీశైలం,నాగార్జున సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి, బీమా, కోయిల్ సాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, కాళేశ్వరం ఎలా ఉన్నాయో కేసిఆర్ చూడాలని అన్నారు.కాళేశ్వరం నుంచి చుక్క నీరు పారనప్పటికీ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడూ లేనంతగా, ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి రికార్డు సృష్టించామని అన్నారు.గతంలో ఐకేపి కేంద్రాలు తెరవమంటే ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదు, వరి వేస్తే ఉరి వేసుకోవాలని అని కర్కషంగా చెప్పింది కేసీఆర్ కాదా? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు.ప్రజా ప్రభుత్వంలో రైతులకు ప్రతి గింజ మద్దతు ధర తో పాటు బోనస్ రావడం లేదా రైతులు ఆలోచించుకోవాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల 35 వేల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని అన్నారు.స్వయం సహాయక సంఘాలను గతంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, రాబోయే 10 సంవత్సరాలలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, ఐకెపి కేంద్రాలు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, ఆర్టీసీలో కిరాయి బస్సులు వంటి ప్రతి వ్యాపారంలో మహిళల ను భాగస్వామ్యం చేస్తామని అన్నారు. గతంలో విశ్వవిద్యాలయాలను కెసిఆర్ నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విశ్వ విద్యాలయాలో వీసి లను నియమించడమే కాకుండా 11 వేల టీచర్ల నియామకం పూర్తి చేసి మారు మూల ప్రాంతాల్లోని పాఠశాలలో కూడా టీచర్లను ఏర్పాటు చేశాంమని, ప్రతి పేదవాడికి విద్యను దగ్గరికి చేసే ప్రయత్నంలో భాగంగా ఏ ప్రాంతంలో జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాలలో పాలిటెక్నిక్ కళాశాలలో లేవో పరిశీలించి మంజూరు చేస్తామని,శాతవాహన విశ్వవిద్యాలయానికి లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తున్నామని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పద్ధతి ప్రకారం చెల్లిస్తున్నాం, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం వరకు కాస్మోటిక్ చార్జీలు పెంచామని, కోటి 10 లక్షల మంది ఆడబిడ్డ ఉచితంగా బస్సు ప్రయాణం, 3700 కోట్ల ఖర్చు పెట్టామని,500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.21 నుంచి 35 సంవత్సరాలు మనిషి జీవితంలో చాలా కీలకం, కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగే యువకులకు విముక్తి కల్పించామని, 5 సంవత్సరాల కోసం ప్రజలు తీర్పు ఇచ్చారని, ఒక్క రోజుల్లోనే అద్భుతాలు జరుగుతాయా, ఏ పనికైనా ఒక పద్ధతి ఉంటుందని అన్నారు. సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నందుకు ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ప్రజా ప్రభుత్వాన్ని అభినందించాలని,ఆయన స్థాయి పెరుగుతుందని అన్నారు.గతంలో వరంగల్, రామగుండం ఆదిలాబాద్ కొత్తగూడెం లో విమానాశ్రయాలు తేలేదు, నేడు ప్రజా ప్రభుత్వం వాటి ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు.95 శాతం కులగణన పూర్తి చేసుకున్నాం, కెసిఆర్ ఎందుకు కుల గణన లలో పాల్గొనడం లేదో బీసీ సంఘాలు ప్రశ్నించాలని అన్నారు.రాజీవ్ గాంధీ మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించారు, మహిళలకు సముచితమైన స్థానం ఉండాలని అన్నారు. సిద్దిపేట జిల్లా లో కో-కోకోలా ఫ్యాక్టరీ ప్రారంభించాం, భవిష్యత్తులో మంథని ప్రాంతానికి మరో కోకోకోలా ఫ్యాక్టరీ తెస్తామని చెప్పారు.అంతకుముందు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

## "రాజా సాబ్", "హరి హర వీరమల్లు"తో ప్రేక్షకులకు మరింత దగ్గరవుతా..

- 'ఆస్క్ నిధి' ఛాట్ లో హీరోయిన్ నిధి అగర్వాల్



రెబెల్ స్టార్ ప్రభాస్ తో రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన హరి హర వీరమల్లు వంటి ప్రెస్టీజియస్ మూవీస్ లో నటిస్తోంది బ్యూటిఫుల్ హీరోయిన్ నిధి అగర్వాల్. ఈ నేపథ్యంలో ఆమె ఆస్క్ నిధి పేరుతో ఛాట్ చేసింది. పర్సనల్, కెరీర్ విషయాలపై నెటిజన్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. మూవీ లవర్స్, అభిమానులు నిధి అగర్వాల్ కు ప్రశ్నలు పంపించేందుకు ఆసక్తి చూపించారు. ప్రభాస్ తో కలిసి నటిస్తున్న రాజా సాబ్ సినిమా సెట్ లో ఎంతో సరదాగా పనిచేశామని, ఈ మూవీ టీమ్ లో ఎంతో డెడికేషన్ ఉందని నిధి అగర్వాల్ తెలిపింది. పవన్ కల్యాణ్ తో రీసెంట్ గ్గా ఓ సెల్ఫీ తీసుకున్నానని, త్వరలోనే ఆ సెల్ఫీ పోస్ట్ చేస్తానని నిధి ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చింది. తనకు తెలుగు బాగా మాట్లాడటం వచ్చు అని, కేవలం అందరికీ నమస్కారం అనే బ్యాచ్ కాదని ఫన్నీగా ఆన్సర్ చెప్పింది. పీఆర్ మెయింటేన్ చేయడం తనకు కష్టమైన పనిగా అనిపిస్తుందని పేర్కొంది. నెక్ట్ ఇయర్ తన రెండు మూవీస్ రాజా సాబ్, హరి హర వీరమల్లు రిలీజ్ అవుతాయని, ఆ రెండు చిత్రాలతో నాయికగా ప్రేక్షకులకు మరింత చేరువవుతానని ఆశాభావం వ్యక్తం చేసింది నిధి అగర్వాల్. ఈ రెండు చిత్రాలతో పాటు మరో సర్ ప్రైజింగ్ మూవీ కూడా ఉందని తెలిపింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో బకాసురుడు..?

## అధికారి కానీ అధికారే కర్త, క్రియ, కర్మ....

**రైతుల సొమ్ము బకాసురుడుగా మింగేస్తున్న వైనం**
**ట్యాబ్ ఎంట్రీ పేరుతో లారీలను సరఫరా చేపిస్తున్న ఘనుడు**
**మండల కేంద్రం జిసిసి లో చక్రం తిప్పుతున్న బకాసురుడు**
**మీడియా ప్రశ్నించినందుకే గుంపుగా దాడికి ప్రయత్నం**
**జిసిసి మేనేజర్ సాక్షిగా మీడియా గొంతు నొక్కుతున్న వైనం**
**ప్రభుత్వ కార్యాలయంలోనే కార్యక్రమాలు నడిపిస్తున్న ప్రైవేటు వ్యక్తి**
**రైతులను నిలువు దోపిడీ చేస్తున్న పట్టించుకోని మేనేజర్**
**దళారి వ్యవస్థ నడిపేది మేనేజరే అంటూ భారీ స్థాయిలో ప్రచారం**
**పంపకాలు చెడిపోతాయని పసిగట్టి దాడికి ప్రయత్నం**
**సాక్షాత్తు మేనేజర్ కార్యాలయంలోని మీడియాపై దాడి**










**మొదటి పేజీ తరువాయి**

**తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 4 అశ్వరావుపేట**

తెలంగాణ రాష్ట్రంలో రైతుకు కన్నీళ్లు పెట్టకూడదని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అటువంటి కేంద్రాలలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లో కొనసాగే విధంగా కార్య చరణ రూపకల్పన చేసి ఎంతో ప్రతిష్టాత్మక చర్యలు చేపట్టింది కానీ దీనిని కొందరు ఆసరాగా చేసుకుని రైతుల సొమ్మును బకాసురుడు మింగేసినట్టు మింగేస్తూ వచ్చిన కమిషన్ను వారు కనుసైగల్లో పనిచేసే అధికారులకు వాటాలు ఇస్తూ అమాయక రైతులను మోసం చేస్తూ ఓ సామ్రాజ్యాన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది దమ్మపేట మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘం పరిధిలోని ఆరు ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది ఇటువంటి కేంద్రంలో దమ్మపేట కేంద్రంలోని కాలదాసు. మల్కారం, లోని రాజు జగ్గారం, లోని టీ శ్రీను. గనుగులపల్లి లోని వీరభద్రం. గణేష్ పాడు లోని సురేందర్. ముద్దుల గూడెం లోని కృష్ణ. వంటి సేల్స్ మేనులే ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని సేకరించి ధాన్యం (తేమశాతం 17%) మ్యచర్ వచ్చిన వాటిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని అశ్వరావుపేట నియోజకవర్గం లో ఏ ప్రదేశంలో ఉన్న మిల్లరు ప్రతిపాదాలు ఉంటాయో ఆ మిల్లర్ కు మాత్రమే సరఫరా జరుగుతాయి. ఇటువంటి ప్రక్రియలో ట్రక్ సీట్( రైతు యొక్క వివరాలు పత్రాలు) తో ప్రభుత్వ నిబంధనలను అనుసరించిన వాహనంలో రైతుల ధాన్యాన్ని తరలించే వీలు ఉంటుంది కానీ జిసిసి కేంద్రంలోని ఓ అధికారి కానీ అధికారి కేవలం ఆన్లైన్ పేమెంట్ చేసే వ్యక్తి రైతులు పంటలు నమోదు చేసుకొని ఉన్న కొందరు రైతులను గుర్తించి వారి వద్ద ధాన్యాన్ని 1300 రూపాయలకు కొనుగోలు చేసి అట్టి ధాన్యాన్ని జిసిసి లోనే ఏదో ఒక కేంద్రం నుండి ట్రక్ సీటు నింపి ప్రభుత్వ నిబంధన కలిగిన లారీకి లోడింగ్ చేసి వాటిని మిల్లర్లకు తరలిస్తూ ఒక్కో కింటా కి 1000 రూపాయలు చొప్పున లాభం బకాసురుడులా మింగేస్తున్నాడు ఇటువంటి బకాసురుడు జిసిసి లోనే అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రోజుకి సుమారు 5 లారీల సరుకును తరలించి లక్షల రూపాయలను బకాసురుడుగా మింగేస్తున్నాడు ఇదంతా జిసిసి మేనేజర్ కనుసన్నల్లో జరుగుతుందని తేటతెల్లమవుతుంది ఇటువంటి విధానాన్ని తెలంగాణ పత్రిక ప్రతినిధి మరియు కొన్ని మీడియా ప్రతినిధులు పసిగట్టి జిసిసి మేనేజర్ ను వివరణ కోరగా కార్యాలయానికి రమ్మని కొందరు రైతులు కానీ వారు మరియు జిసిసి లో పనిచేసే ముఠామేస్త్రీలు కలిసి సాక్షాత్తు తెలంగాణ గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘం కార్యాలయం నందు జిసిసి మేనేజర్ ఛాంబర్ లోని దాడికి దిగే ప్రయత్నం కొనసాగిస్తూ మీరు మా దళారి వ్యవస్థకు అడ్డుపడుతున్నారు ఖబడ్దార్ ! మీరు మందలపల్లి దమ్మపేట వంటి ప్రాంతాల్లో తిరిగితే సహించేది లేదు ఎక్కడ తిరుగుతున్నావు ? ధాన్యంతో నీకు పని ఏంటి ? మా దళారి వ్యవస్థ నీకు సంబంధం ఏంటి ? అంటూ కేవలం ఆన్లైన్ పేమెంట్ చేసే వ్యక్తి వారిని కూడగట్టి మేనేజర్ గదిలోనే దాడికి దిగడానికి ప్రయత్నించటం కోసమెరుపు ఎంత జరుగుతున్న అశ్వరావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలంలోని మల్కారం సమీపాన ఉన్న లచ్చగూడెం వద్ద జిసిసి కనుసైకిల్లోనే దళారి వ్యవస్థ బుధవారం నాడు ప్రభుత్వ నిబంధనలు కూడిన లారీ ధాన్యాన్ని లోడింగ్ చేయడం వంటి సంఘటనలు సైతం పాపారావును మీడియా ప్రశ్నించగా మీరు మేము చేస్తున్న దళారీ వ్యవస్థను ప్రశ్నిస్తారా ! అంటూ కొందరు నా నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్ నందు కేసులు నమోదు చేయడానికి ప్రయత్నం కొనసాగించారు. ఒక ఎత్తు అయితే దళారు వ్యవస్థ నడిపించే వ్యక్తి ఆన్లైన్ పేమెంట్ చేసే వ్యక్తి దమ్మపేట జిసిసి వ్యవస్థను నడిపిస్తున్నారని తేటతెల్లమయింది .ఏది ఏమైనా దళారు వ్యవస్థ ముసుగులో రైతులు ధాన్యాన్ని బకాసురుడులా మింగేస్తున్న అధికారి కానీ అధికారిని పోషించేది ఎవరు? అసలు లక్షల రూపాయల వ్యాపారం చేసే ఆన్లైన్ పేమెంట్ చేసే వ్యక్తి వెనుక ఎవరున్నారు ? రైతే రాజ్యం. రైతు కంట కన్నీళ్లు పెట్టే పార్టీ కాదని రేవంత్ రెడ్డి పదేపదే చెబుతుంటే దళారి ముసుగులో 1300 రూపాయలకు కింటా ధాన్యాన్ని కొనుగోలు చేసి 2320 రూపాయలకు అధికారి కానీ అధికారి ఎలాగా ట్రక్ సీట్ రాసి లారీల సరుకును మిల్లర్లకు రహస్యంగా అందిస్తూ లక్షల రూపాయలను మింగేస్తున్నాడో !

తెలియని ప్రశ్నగా మిగిలిందని దమ్మపేట మండలంలోని పలు గ్రామాల గిరిజన సంఘాల నాయకులు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులైన ఐటీడీఏ పి ఓ గారు స్పందించి ఇటువంటి బకాసురులను వెంటనే విధుల నుంచి తొలగించాలని దళారి వ్యవస్థ నడిపిస్తున్న అధికారి కానీ అధికారిని వెంటనే తొలగించాలని దమ్మపేట మండల ప్రజలు కోరుకుంటున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## గజమాలతో ఘన సన్మానం

**- రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలిపిన గ్రానైట్ మార్కర్స్ అసోసియేషన్ సభ్యులు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మం: తెలంగాణ రాష్ట్ర మంత్రిగా సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని గజమాల శాలువా తో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిఅనంతరం సంఘము సమస్యలు మంత్రికి తెలియజేసిన వెంటనే సమస్యలు విన్న మంత్రి సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరి సమస్యలు తీరతాయని ఇది పేద ప్రజల ప్రభుత్వం అని ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అని అలాగే మీ మార్కర్స్ అసోసియేషన్ సమస్యలు తీర్చే బాధ్యత నాది అని తెలియజేశారు. మంత్రి వాగ్దానానికి ముగ్ధులైన సంఘ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రంలో సంఘము సభ్యులుఅదాలత్ నరేందర్ ,నునావత్ కిషన్,జానీ. నవీన్. బూర్ల కృష్ణ రహీం గిరి. రామూర్తి. రసింహరావు.భద్రం. దిలీప్. శ్రీనివాస్ వెంకటేశ్వర్లు. రమేష్, ఫయాజ్ , అన్వర్, సన్యాసిరావు, కాజా, రాజేష్ మరియు సీతారాం మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## దృఢ సంకల్పంతో అంగవైకల్యాన్ని జయించిన అంజన శ్రీ




**- నృత్య ప్రదర్శనలో బహుమతి ప్రధానం చేసిన రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

జగిత్యాల,డిసెంబర్ 04(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన బొమ్మకంటి నాగరాజు – గౌతమి కూతురు బొమ్మకంటి అంజన శ్రీ (జూనియర్ సుధా చంద్రన్) జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూచిపూడి నాట్యంతో అందరిని ఆకట్టుకుంది. రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య నాట్యాన్ని చూసి అభినందించారు. అనంతరం అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అంజనశ్రీ ని జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరేష్,మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, డాన్స్ మాస్టర్ మచ్చ దేవదాస్ పలువురు అభినందించారు.

## గట్టు ప్యాక్స్‌కు నూతన సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఎం.భీమార్జున్ రెడ్డి



డిసెంబర్, 04గద్వాల/గట్టు తెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల జిల్లా , గట్టు మండలం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్యాక్స్ నూతన సీ.ఈ.ఓ.గా ఎం.భీమార్జున్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు అయిజ ప్యాక్స్‌లో సేవలందిస్తున్న భీమార్జున్ రెడ్డికి ఇటీవల గట్టు ప్యాక్స్‌కు బదిలీ అయ్యింది ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది రైతులు ఆయనను సన్మానించి స్వాగతం పలికారు అనంతరం భీమార్జున్ రెడ్డి సీఈఓగా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీఈఓ పదవి ఖాళీగా ఉండకుండా వెంటనే భీమార్జున్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడం శుభపరిణామమన్నారు రైతులకు సేవలందించడంలో ఆయన దక్షులని ప్యాక్స్ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు రైతుల అవసరాలకు అందరూ సహకరించి పనిచేయాలని సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు రైతులు సహకరిస్తారని తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహాదేవప్ప డైరెక్టర్లు రఘుశెట్టి మహేశ్వర్ రెడ్డి సుధాకర్ గౌడ్ తిమ్మప్ప సూపర్‌వైజర్ రవి సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువత సామాజిక సేవ లో ముందు ఉండాలి



సిరిసిల్ల, డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని యువత సామాజిక సేవ లో భాగస్వాములై సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేముల స్వరూప తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు..ప్రతిష్టాత్మక సంస్థ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ( బిక్కి) ప్రకటించిన అవార్డుల్లో.. సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రేరణ స్వచ్ఛంధ సంస్థ కు ఉత్తమ సామాజిక సేవ అవార్డు రావడం చాలా గర్వకారణమని ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో చాలా చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అన్నారపు వేణుగోపాల్, వెల్దండి సాయికృష్ణ, బూర సతీష్, నీలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారానికి సబ్బని కృషి....

**- హుజూరాబాద్ రాజకీయాల్లో నిత్యం కేంద్ర బిందువుగా సామాజికవేత్త**
**- యువత క్రీడల్లో రాణించాలని సందేశం.. తన వంతుగా ఆర్థిక సాయం**
**- సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి**
**- విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు వెంకట్ ప్రయత్నాలు**
**- యువతను క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్న సామాజికవేత్త**

హుజూరాబాద్ డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక)హుజూరాబాద్ మండల పరిధిలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన సబ్బని వెంకట్.. నిత్యం వేల మందికి ఆపదలో అవసరమైన రక్తాన్ని అందించడంలో ముందుంటారు. రక్తదానంలో రారాజుగా పేరు గాంచి.. బలమైన యువ నెట్‌వర్క్ కలిగిన ..వెంకట్ హుజూరాబాద్ నియోజకవర్గ రాజకీయాల్లో నిత్యం కేంద్ర బిందువుగా మారుతున్నారు. సంప్రదాయ రాజకీయ నాయకుల మాదిరిగా కాకుండా భిన్నమైన శైలిలో ప్రజలకు మంచి చేయాలనే సదుద్దేశంతో నిత్యం ప్రజల కోసం కార్యక్రమాలు చేపడుతున్నారు ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్‌ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ "సబ్బని వెంకట్". సరికొత్త రాజకీయాలకు నాంది పలుకుతూ.. ప్రజా సమస్యలపైన తన గళం వినిపిస్తున్నారు. సామాన్యుడి 'వాయిస్'గా తన వాయిస్‌ను ప్రభుత్వానికి వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రజలకు మౌలికంగా అవసరమైన పనులు చేయాల్సిందేనని కోరుతూ.. ఆ విషయాలపై స్థానిక లీడర్లు ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నలను సంధిస్తున్నారు.

### అభివృద్ధికి అడుగులు పడాల్సిందే....



హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అడుగులు బలంగా పడాలని కాంక్షించే వ్యక్తిగా సబ్బని వెంకట్ ముందు వరుసలో ఉన్నారు. అందుకే సందర్భం దొరికిన ప్రతిసారి ప్రజల తరఫున నియోజకవర్గ అభివృద్ధికి కావల్సిన విషయాలను ప్రస్తావిస్తున్నారు. ఇటీవల హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వాస్పత్రులను సందర్శించిన వెంకట్.. కార్డియాలజిస్టు(గుండె వైద్య నిపుణుడు) ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. దాంతో పాటు హన్మకొండ, కరీంనగర్ జిల్లాకేంద్రాల మధ్యన ఉన్న హుజూరాబాద్ లో మెడికల్ కాలేజీ ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై, పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు సైతం వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు.

### వైద్యం పేదలకు భారం కాకూడదనే..

వైద్యం ప్రజలకు భారం కాకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వాలు పని చేయాలని సబ్బని వెంకట్ కోరుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులపైన సర్కారు చిత్తశుద్ధితో దృష్టి సారించాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే వైద్య సిబ్బందికి ఫిట్‌నెస్ టెస్టులు నిర్వహించాలని ప్రతిపాదించారు. సాధారణ స్కూల్ బస్సు డ్రైవర్ కు సైతం ఫిట్ నెస్ టెస్ట్ నిర్వహించిన తర్వాతనే చోదకుడిగా అవకాశం కల్పిస్తారని, ఈ నేపథ్యంలోనే ప్రజల ఆరోగ్య సంరక్షకులుగా ఉండాల్సిన ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందికి సైతం ఫిట్ నెస్ టెస్టులు ఉండాలని అంటున్నారు. దాంతో పాటు హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నాయకులు చిత్తశుద్ధితో పని చేయాలని చెప్తున్నారు. పదునైన మాటలతో ప్రజల్లో ఆలోచన రేకెత్తిస్తున్నారు. యువతలో బలమైన ఇమేజ్ కలిగిన వెంకట్.. యువతను క్రీడారంగంలో ప్రోత్సహించేందుకు తన వంతు సాయం చేస్తున్నారు. దివంగత కోచ్ లవణ్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ తన సొంత ఖర్చుతో నిర్వహించిన సబ్బని వెంకట్.. ఇటీవల హాకీ టోర్నమెంట్ నిర్వహణకు రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద యువతి మానస కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు ఇప్పించారు. తన అనుయాయుల ద్వారా సదరు యువతికి రూ.2.5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ క్రమంలోనే హుజూరాబాద్ స్థానిక ఎమ్మెల్యే, స్థానిక కాంగ్రెస్ ఇన్‌చార్జిలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీపై హితవు పలికారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యేనో, ఎంపీనో, నాయకులో అవసరం లేదని పంచాయతీ కార్యదర్శి సైతం అవి అందజేయవచ్చునని, నాయకులు, ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన విషయాలపైన మాట్లాడాలని, సంబంధిత శాఖల మంత్రుల వద్దకు వెళ్లి ప్రతిపాదనలు అందించాలని సూచించారు. కాగా, సబ్బని వెంకట్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతున్నాయి. ఎలాంటి పదవి లేనప్పటికీ ప్రజల తరఫున అభివృద్ధిని కాంక్షిస్తూ తన గళాన్ని వినిపిస్తున్న" వెంకట్" భవిష్యత్తులో నాయకుడిగా డెఫినెట్‌గా ఎమర్జ్ అవుతారని ఆయన అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తాజాగా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో గుండె వైద్య నిపుణులను నియమించాలని కోరుతూ హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహకు వినతి పత్రం సమర్పించారు. త్వరలో కార్డియాలజిస్టులను నియమిస్తామని మంత్రి హామీనిచ్చినట్టు వెంకట్ వెల్లడించారు.

# మావోయిస్టు వారోత్సవాలు....

**- నిఘా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసిన సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ కె. బాబూరావు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ గంగారం :- డిసెంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ, గంగారం మండలాల కేంద్రాలల్లో డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు జరుగుతున్న, మావోయిస్టు వారోత్సవాలను దృష్టిలో ఉంచుకొని, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు, గూడూరు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ కె. బాబురావు గంగారం, కొత్తగూడ మండలాల్లో పటిష్టమైన భద్రత నిఘా ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా ఏజెన్సీలో విస్తృతంగా వాహనాల తనిఖీ, ఆర్ఓపి, కల్వర్ట్ చెకింగ్ ను నిర్వహించారు. సంఘ విద్రోహులు, వారి కార్యకలాపాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లయితే, వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఏజెన్సీ యువత మంచి ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా, మంచి ఉద్యోగ అవకాశాలను పొంది తమ జీవితాలను బాగుపరచుకోవాలని సూచించారు. దానికి సంబంధించి ఏ రకమైన సహాయ సహకారాలు అందించడానికైన పోలీస్ శాఖ తమకు ఎల్లవేళలా సహకరిస్తుందని చెప్పారు. ప్రస్తుతం యువత డ్రగ్స్, గాంజా, గుడుంబా లాంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లోను డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, వాటి బారిన పడకుండా ఉండాలన్నారు. అలాగే స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థుల కు నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనం అందించడం ద్వారా, మరింత మంది విద్యార్థులను విద్యకు చేరువ చేయాలని, ఏజెన్సీలో అక్షరాస్యత పెంపొందేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

### తిరుమల గండి గ్రామ యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ చేసిన సిఐ, కె.బాబురావు...

ఏజెన్సీ యువతలో ఎంతోమంది మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన ప్రోత్సాహం లేక, ఆర్థిక వెనుకబాటువల్ల వారు సరైన అవకాశాలను అందిపుచ్చుకోలేక పోతున్నారని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉన్నత అవకాశాలను పొందడానికి పోలీసు వారు ఎల్లవేళలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారని సిఐ, కె. బాబురావు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు తిరుమల గండి గ్రామ యువతకు వాలీబాల్ కిట్ ను



పంపిణి చేశారు. అనంతరం యువతతో వాలీబాల్ మ్యాచ్ ఆడిన సీఐ, గ్రామస్తులతో ముచ్చటించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు శాంతి భద్రతలకు సంబంధించిన, గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్ స్పెక్టర్ రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప

**- వైస్ చైర్మన్ .పచ్చర్ల కుమార్**
**- వడ్డేపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ,సుజాత రామకృష్ణారెడ్డి**

డిసెంబర్, 04గద్వాలతెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల్ జిల్లా,అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం పైపాడు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది సన్న రకాలకు బోనస్ 500రూపాయలు తేమశాతం17 ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320 రూపాయలు సాధారణ వరి ధాన్యానికి 2300 రూపాయలు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోగలరు నాణ్యమైన ఉత్పత్తికి వడ్డేపల్లి మండలం పైపాడు గ్రామం వరి ధాన్యం పండించడంలో ఎంతో ప్రసిద్ధి గాంచింది అని అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప పేర్కొనడం జరిగింది అధికారులతో కలిసి బుధవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప మాట్లాడుతూ రైతులు పండించిన పంటను స్వయంగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలన్నారు కొనుగోలు కేంద్రం దగ్గర మధ్యవర్తులకు దళారులకు సంప్రదించకుండా నేరుగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి విక్రయించాలన్నారు కొనుగోలు కేంద్రం దగ్గర ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్ని బాబు మైనార్టీ అధ్యక్షుడు మైనుద్దీన్



జయరామిరెడ్డి గోవింద్ ఈశ్వర్ మహిళా సంఘాల వారు కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు పాల్గొనడం జరిగింది.

# నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో ట్రెక్కింగ్

**- పోచారం అభయారణ్యంలో విద్యార్థులకు అవగాహన**
**- జిల్లా డీఎఫ్ఓ ఎం.జోజీ.**

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05: తెలంగాణ పత్రిక నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో జిల్లా డీఎఫ్ఓ ఎం. జోజీ ఆధ్వర్యంలో బుధవారం ఇంజనీరింగ్ విద్యార్థులు ట్రెక్కింగ్ నిర్వహించారు. ప్రజాపాలన విజయోత్సవాలలో నాలుగు రోజులో భాగంగా బీవీఆర్ఐటీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు, అక్షర పాఠశాల విద్యార్థులతో సైక్లింగ్, ట్రెక్కింగ్ నిర్వహించారు.నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్, నర్సాపూర్ రేంజ్ సిబ్బంది సమక్షంలో అటవీ ప్రాంతం, ఇతర అటవీ కార్యకలాపాలలో అటవీ, వన్యప్రాణుల సంరక్షణ,మంటల నివారణ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన ద్వారా వివరించారు. పోచారం డిబిసిలో.వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం 2024 సందర్భంగా మెదక్ జిల్లా పోచారం వన్యప్రాణుల అభయారణ్యంలో వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బూరుగుపల్లి జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, పక్షుల పరిశీలన, వనదర్శిని, డిజిటల్ ఆవిష్కరణల గురించి వివరించారు. ఈ సందర్భంగా డి ఎఫ్ఓ, జోజి మాట్లాడుతూ. ప్రభుత్వ ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకల్లో బాగంగా బుధవారం అటవీశాఖ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవ



వేడుకలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని అయిన తెలిపారు. 9 వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ ఏ. మనోజ్ కుమార్, ఎఫ్ఎస్ఓ ఏ. స్రవంతి,బీట్ ఆఫీసర్లు రాము, ప్రియాంక,అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలి

**- కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలి**
**- రెండు సంవత్సరాల పెండింగ్ లేప్రసి సర్వేల డబ్బులు ఇవ్వాలి**
**- ఎఎన్సీ, బీపీ, షుగర్ కేసుల టార్గెట్లు పెట్టకూడదు**
**- అధికారుల వేధింపులు మానుకోవాలి**
**- ఉద్యోగ భద్రత ఇతర సౌకర్యాలు కల్పించాలి**
**- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాములు గోపాలస్వామి డిమాండ్**




**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04, (తెలంగాణ పత్రిక):**ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎఎన్సీ, బీపీ, షుగర్ టెస్టు టార్గెట్ పెట్టకూడదని, స్పూటం డబ్బాలను తేవాలని ఒత్తిడి చేయడం సరికాదని, రెండు సంవత్సరాల క్రితం లెప్రసి సర్వే చేసిన డబ్బులను ఇంతవరకు ఇవ్వకుండా మళ్ళీ సర్వే చేయమనడం దుర్మార్గమని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాములు గోపాలస్వామి పేర్కొన్నారు. ఆశా కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాముని గోపాలస్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆశాలు పది లక్షల మంది పని చేస్తున్నారని, గత 30 సంవత్సారాల నుండి కమ్యూనిటి హెల్త్ వర్కర్స్, గత 20 సంవత్సరాల నుండి ఆశాలు, ఎన్హెచ్ఎం స్కీంలో భాగంగా పనిచేస్తున్నారని, వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారని చెప్పారు. వీరంతా నిరంతరం పేద ప్రజలకు ఆరోగ్య సేవలిందిస్తున్నారని, కరోనాలాంటి మహమ్మరి కాలంలో కూడా ముందు వరుసలో ఉండి ప్రజలకు సేవలందించారని, డబ్ల్యుహెచ్ఓ అంతార్జాతీయ సంస్థ ఆశా వర్కరల్లకు గ్లోబెల్ హెల్త్ లీడర్స్ ఆవార్డును కూడ అందించిందని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రజలకు వస్తున్న సీజనల్ వ్యాధులతో పాట దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి అరికట్టడంలో, ఆస్పత్రుల్లో డెలివరీల సంఖ్యను పెంచడంలో ఆశాలు కీలక పాత్ర పోషిస్తున్నారని, ఇన్ని పనులు నిర్వహిస్తున్న ఆశాలను కేంద్ర ప్రభుత్వం నేటికి గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ, సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం దేశానికే అవమానకరం అన్నారు. గతంతో పోల్చినప్పుడు ఈ కాలంలో ఆశాలకు రోజు రోజుకు పనిభారం మరింత పెరుగుతుందని, పారితోషకాలు లేని పనులు చేయిస్తున్నారను, ఎఎన్సీ, బీపీ, షుగర్ కేసుల టార్గెట్లు పెడుతున్నారని, స్పూటం డబ్బాలను తీసుకురావడం వల్ల రోగాల బారిన పడుచున్నారని తెలిపారు. రోజుకు 12-16 గంటలు పని చేయవలసి వస్తుందని, ఆదివారం, పండుగలు, ఆనారోగ్యానికి గురైనప్పుడు కూడా ఆశాలకు సెలవులు ఇవ్వడం లేదని, ఈ పరిస్థితులు ఆశాల ఆరోగ్యం పైన తీవ్రమైన ప్రభావాన్ని



చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాల ఆరోగ్యం దెబ్బతిని చివరికి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య ఈ కాలంలో పెరుగుతున్నదని, వీటితో పాటు దేశంలోని ప్రజారోగ్య సౌకర్యాల విషయంలో ఆందోళనకరమైన పరిస్థితి కూడా ఉందని, ఆశాల సమస్యలతో పాటు ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి సరిపడా బడ్జెట్ కేటాయింపులు కేంద్ర ప్రభుత్వ పెంచకపోవడం అత్యంత బాధాకరం అన్నారు. ఒక్కో అశా వర్కర్కు పరిమితి మించి జనాభ ఉన్నదని, సిద్దిపేట ఇతర మున్సిపల్ పట్టణాలల్లో, కొన్ని గ్రామాలల్లో రెండు వేల జనభా నుండి పది వేల జనభా వరకు ఉన్నదని, దీని వల్ల పని భారంతో పాటు సరియైన సేవలు అందించలేక పోతున్నారని, కావున జనాభా పరిమితి ప్రకారం ఆశాలను పెంచాలిని డిమాండ్ చేశారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా సహాయకార్యదర్శి చొప్పరి రవికుమార్, ఇప్పకాయల శోభ, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రవీణ, అధ్యక్షురాలు మంజుల, భాగ్యలక్ష్మి, లక్ష్మి, యాదక్ష్మి, శారద, సునంద, బాలమని, అరుణ, రేణుక, భాగ్య, కవిత, లక్ష్మీ, శోభ, రజిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కర్నాల్ పల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)చేగుంట :** చేగుంట మండలం కొత్తగా ఏర్పాటు చేయునున మున్సిపాలిటీ పరిధిలోని కర్ణం పల్లి గ్రామాన్ని సందర్శించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చెయ్యబోయే మున్సిపాలిటీ పరిధిలో మీ గ్రామాన్ని కలపడం జరుగుతుందని అన్నారు, దీనికై మీ గ్రామాన్ని మీ ప్రజా అభిప్రాయన్ని తెలుసుకోవడం కోసం రావడం జరిగింది అన్నారు, ఈ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ సత్యనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్, పంచాయతీ సెక్రెటరీ, మాజీ సర్పంచ్ సంతోష్ రెడ్డి, బాల్ రెడ్డి,కుమ్మరి నర్సింలు , గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 4(తెలంగాణ పత్రిక)**హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని (ఎం జె ఎఫ్) వర్కింగ్ జర్నలిస్టులు బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ను జిల్లా కలిశారు. జర్నలిస్టుల సమస్యలపై ఎమ్మెల్యే కి వినతి పత్రం అందించారు. గత ప్రభుత్వము నుండి ఎలాంటి ఆదరణ లేనందున ఈ రాష్ట్ర ప్రభుత్వం ( ఎం జె ఎఫ్) కమిటీ కి ప్రభుత్వ స్థలంలో ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని ఇప్పుడు రాబోవు ఇందిరమ్మ పథకం వర్తింప జేసే విధంగా ఎమ్మెల్యే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో (ఎం జె ఎఫ్) మండల అధ్యక్షుడు సందెల రాజు, ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, గౌరవ అధ్యక్షులు సింగారపు బాబు, రాజారపు బిక్షపతి, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, కోడేపాక శ్రీకాంత్, పోగుల రాజకుమార్, ఎర్ర కుమార్, జన్ను అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ జిల్లాలో అన్ని సంక్షేమ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు

**సమర్ధవంతంగా పనిచేస్తుంది**
**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.**

**(తెలంగాణ పత్రిక) నవంబర్ 4** ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరోబుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చేగుంట మండలంలో కేజీబీవీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కూరగాయల నాణ్యత, పప్పు దినుసులు, విద్యార్థినిలకు వడ్డించే ఆహారపార్థాలను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థినుల సామర్ధ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 105 సంక్షేమ, రెసిడెన్షియల్, పాఠశాలలు, వసతిగృహాల్లో ,1000 అంగన్వాడి సెంటర్లు, 921 ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలుకలవని వీటన్నిటిని పటిష్ట పర్యవేక్షణకు జిల్లాస్థాయిలో అదనపు కలెక్టర్, డివిజనల్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి అన్ని సంక్షేమ పాఠశాలలతో పాటు, అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీలు నిర్వహించి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక ప్రొఫార్మాలో పాఠశాలలో ఏర్పడిన సమస్యలను పొందుపరిచి ఆ నివేదికల ఆధారంగా లోటుపాట్లను సవరించుకొని విద్యార్థులకు గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందిస్తున్నామన్నారు. ఆహార పదార్థాలు , కూరగాయలు పప్పు దినుసులు, కాలం చెల్లినవి ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని, అలాంటి వస్తువులు వాడటం వల్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో వంట ఉండే విధానంలో , వడ్డించే విధానంలో సమూల మార్పులు కనపడాలని, వంట వండిన తర్వాత ఆహార పదార్థాలను టెస్టింగ్ చేసిన తర్వాత విద్యార్థులకు వడ్డించాలని ఇలా జరిగిన పక్షంలో ఆహారంలో ఏమైనా నాణ్యత లోపిస్తే ముందుగానే గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. జిల్లాలో అన్ని సంక్షేమ పాఠశాలలు ఉన్నత పాఠశాలలు, అంగనవాడి సెంటర్లలో క్షేత్రస్థాయి



పర్యటనలు మెనూ విషయంలో విద్యార్థుల ద్వారా సానుకూల స్పందన కనబడుతుందని , పరిస్థితులన్నీ చక్కదిద్దుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలతో పాటు నాణ్యమైన మెనూ విషయంలో కూడా ఎటువంటి సమస్యలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డిఓ జై చంద్రారెడ్డి,చేగుంట తాసిల్దార్ నారాయణ, సంబంధిత కేజీబీవీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగురాలికి హెూండా యాక్టివా మూడు చక్రాల పెట్రోల్ బండిని

**అందజేసిన మాజీ జెడ్పిటిసిఇటిక్యాల కృష్ణ ప్రసాద్ యాదవ్**

**వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి (తెలంగాణ పత్రిక)04**చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి గ్రామంలో కాళ్లు లేక భూమిని పట్టుకొని నడిచే మానపాడు శ్రీదేవి తన తండ్రి పెద్ద పోషన్న అనారోగ్య కారణంగా చనిపోవడం,అదేవిధంగా వాళ్ళను పెంచి పోషించాల్సిన వాళ్ళ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న అన్న గురువయ్య లక్ష్మిపల్లి స్టేజి దగ్గర యాక్సిడెంట్ అయి చనిపోవడం,కుటుంబ భారం అంతా తల్లి ముత్తమ్మ మీద పడటం,అనాధ అయినటువంటి చెల్లెలు బయటికి వెళ్లి ఏది తెచ్చుకునే పరిస్థితి లేనటువంటి శ్రీదేవి తల్లి పై ఆధారపడటం తల్లి చేతనైన పని చేస్తూ ఊర్లో కూలినాళ్ళు చేస్తూ బిడ్డను పోషించుకుంటూ వస్తుంది.ఆ కుటుంబం యొక్క దీన పరిస్థితిని చూసిన ఉమ్మడి విపన్ గండ్ల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ మనస్సు చెల్లించి ఆమె చిన్న చిన్న పనులు చేసుకోవడం కూడా ఇబ్బందిగా ఉండడంతో వాళ్ళకి ఏదో రకంగా సహాయం చేయాలనే ఆలోచనతో కృష్ణ ప్రసాద్ యాదవ్ మరియు మిత్రుడు రేమొద్దుల ఖథాలు సహకారంతో హెూండా యాక్టివా మూడు చక్రాల పెట్రోల్ బండిని ఈరోజు ఆమెకు మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ అందజేయడం జరిగింది. ఈరోజు ఆమె కోరిక నెరవేర్చినందుకు చాలా



హ్యాపీగా ఉంది నా యొక్క దీన పరిస్థితిని చూసి నాకు ఈ రోజు మూడు చక్రాల యాక్టివా బండిని అందజేసిన కృష్ణ ప్రసాద్ యాదవ్ కి జీవితాంతం రుణపడి ఉంటానని మానపాడు శ్రీదేవి తెలిపారుఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పునూరు మాజీ సర్పంచ్ జంగ బీచుపల్లి యాదవ్, వడ్డేమాన్ బిచ్చన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇటిక్యాల భాస్కర్ యాదవ్,పాటిమీద నీలయ్య యాదవ్,సత్యనారాయణ యాదవ్, వెంకట్ రాముడు యాదవ్, కృష్ణయ్య యాదవ్,చెన్నమౌని వెంకట్ రాముడు యాదవ్, పాటిమినీ మద్దిలేటి యాదవ్,మినిగే నాగేష్ నాయుడు, గోవుల రామకృష్ణ,సంపంగి భాస్కర్, గుజ్జుల నరసింహ నాయుడు, గ్రామ వ్యూహకర్త ఇటిక్యాల సురేష్ యాదవ్, పాటిమినీ మోహన్ యాదవ్ యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.బి

# ప్రజల పక్షాన మాట్లాడితే విమర్శించడం సరికాదు

**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 04** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల పక్షాన మాట్లాడే హక్కు మాకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని ప్రతిపక్షంలో ఉన్నట్లు మాట్లాడుతూ తప్పు చేసిన వారికి శిక్షించడానికి చట్టాలు ఉన్నాయని బొల్లి రామ్మోహన్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరైనది కాదని ఎవరు మాట్లాడితే వాళ్లపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని ప్రతిపక్ష పార్టీగా ఉండి ప్రజల గురించి ప్రభుత్వాన్ని అడగడం రాజ్యాంగం మాకు హక్కు కల్పించిందని ఎప్పుడైనా ప్రజాక్షేత్రంలో నిలబడి గెలిచినారా, ప్రజల కోసం కొట్లాడినారా రెండుసార్లు జనరల్ స్థానంలో గెలిచిన మాట్ల మధు పట్ల విమర్శ చేయడం సరైనది కాదని ప్రశ్నించే వారిని వ్యక్తిగతంగా విమర్శించడం మానుకోవాలని, సిరిసిల్ల నేతన్నలు ఆత్మహత్య చేసుకుంటే మీ కేకే మహేందర్ రెడ్డి ఏం చేశారని ఇక్కడ నెలకొల్పాల్సిన యారన్ డిపోను పక్క నియోజకవర్గానికి తీసుకెళ్తే ఏం చేశారని ఏ అధికారంతో సిరిసిల్ల మానేరు వాగును కబ్జా చేస్తూ మట్టిని నింపుతున్నావో చెప్పాలని భూములు కబ్జాలు చేయడానికి ప్రజలు మీకు అధికారం ఇచ్చింరా ప్రజలు మాకు ప్రతిపక్ష హెూదా ఇచ్చారు ప్రజల గురించి మిమ్మల్ని ప్రశ్నిస్తే తప్పేంటి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా మమ్మల్ని భయపెట్టడానికి చూస్తే ఊరుకునే వాళ్ళము



కాదు అని ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టు చేయడం వ్యక్తిగత విమర్శకు పోవడం సరైన పద్ధతి కాదని బి ఆర్ ఎస్ పార్టీ నేత బొల్లి రామ్మోహన్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని బొల్లి రామ్మోహన్ వ్యక్తిత్వం అందరికీ తెలుసునని ఆయన కడిగిన ముత్యంలో బయటకు వస్తారని ఎవరు మాట్లాడితే వారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కడారి నవీన్ రెడ్డి, జీవన్, ఆసాని శ్రీకాంత్ రెడ్డి, పవన్ రెడ్డి, పూర్ణచందర్, కూతురి బాల్ రెడ్డి, రంగు అఖిల్, అప్రోచ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ యంత్రంగానికి-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు

**-జిల్లా హెూంగార్డ్స్ సంఘం**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్ 4-తెలంగాణ పత్రిక:-** హెూంగార్డుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు గాను తామంతా సంతోషంగా ఉన్నామని తెలియజేస్తూ మరియు హెూమ్ గార్డ్ అధికారుల సంక్షేమం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చూస్తున్నందుకు నిర్మల్ జిల్లా హెూంగార్డ్స్ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేసారు. ప్రజా పాలన ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల కి పుష్పగుచ్చం ఇచ్చి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఓ యూనిస్ అలి, హెూం గార్డ్ అధికారుల ఇన్చార్జి ఆర్ ఐ రమేష్, ఆర్ ఐ లు రామ్ నిరంజన్,




రామకృష్ణ, ఆర్.ఎస్ఐ లు రవి కుమార్, రాజ శేఖర్, ఎం. రవి మరియు హెూమ్ గార్డ్ అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పదవి విరమణ చేసిన గూడ శ్రీనివాస్

**- ఆత్మీయ సన్మానము చేసిన సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం నాయకులు**

**నస్పూర్, డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక):** శ్రీరాంపూర్ ఓసిపి లో బుధవారం శ్రీరాంపూర్ లో ఈపి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన గూడ శ్రీనివాస్ స్నేహశీలి మృదుస్వభావి మంచికి మారుపేరు మనసున్న మహారాజు సేవ నిరతుడు దైవభక్తి కలవాడు గూడ శ్రీనివాస్ పదవి విరమణ సందర్భంగా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో పూల బొకే అందజేసి ఘనంగా ఆత్మీయ సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, గూడ శ్రీనివాస్ పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, శేష జీవితం అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో కుటుంబ సభ్యులతో చల్లగా ఉండే విధంగా దీవించాలని ఆ భగవంతున్ని ప్రార్థించినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు జంగిరాల నారాయణ, అడిచర్ల రాజేశం,





మచ్చల రామయ్య, గోపతి లక్ష్మణ్, బిల్ల రాజయ్య, కళింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా లో ఉదయం 7:27 గంటలకు తెలంగాణ లో రిక్టర్ స్కేల్పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది:,

తెలంగాణ పత్రిక నవంబర్ 4,(ములుగు జిల్లా ప్రతినిధి )తెలంగాణ లో భాగంగా, ములుగు జిల్లా కేంద్రములో ఉదయం 7:27గం, "లకు రిక్టర్ స్కెల్ పై 5.3తీవ్రతతో భూకంపం సంభవించినది ములుగు




జిల్లా కొన్నీ చోట్ల భూకంపం తీవ్ర త కొనసాగింది నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ, గా కొనసాగింది, ఎట్టి ప్రాణహానిగాని, ప్రాణష్టం జరగలేదు,

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవందుప్పటి ,బట్టలు పంపిణీ

**సిరిసిల్ల, డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక):**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శ్రీ సత్య సాయి సేవ సమితి వారు జొర్రిగా అరుణ్ కుమార్ %ూ/ూ% సుదర్శన్ అనంత నగర్ 38 వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్టల శ్రీకాంత్ , సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు అన్నలదాస్ రాము, బింగి మురళి సహకారంతో దుప్పటి మరియు బట్టలు ఇవ్వడం జరిగింది.



# అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## సీఐటీయూ, కేవీపీఎస్ సెమినార్ లో వక్తలు

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 4(తెలంగాణ పత్రిక)**భారత రాజ్యాంగ నిర్మాత, భరతరత్న డా. బిఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. బుధవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో హసన్ పర్తి మండల సీఐటీయూ, కేవీపీఎస్ కమిటీల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించి, 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్ర భారత రాజ్యాంగం- ఎదుర్కొంటున్న సవాళ్లపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిఐటియు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, కెవిపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరయ్యారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకిక, ప్రజాస్వామ్య అందించాలని రూపొందించిన మన భారత రాజ్యాంగ 1949 నవంబర్ 26న ఆమోదించబడిన ప్రాథమిక హక్కులని తెలియజేయడం కోసం ఎస్సీ ఎస్టీ వెనుకబడిన తరగతుల ప్రజలందరికి యొక్క హక్కులు కాపాడడం కోసం నిరంతరం రాజ్యాంగాన్ని కాపాడటం కోసం అహర్నిశలు కృషిచేయాలని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 అధికరణలో మనుషులంతా సమానమే అనే 3,5 వరకు ప్రాథమికుల హక్కుల అవగాహన కల్పించకపోవడం దురదృష్టకరమని, ఇప్పటికైనా భారత రాజ్యాంగాన్ని అవగాహన చేసుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత దళితులుగా,కార్మికులుగా మనందరిపై ఉన్నదని వారు అన్నారు. అప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసిన వాళ్ళం అవుతామని వారు కోరారు సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య మాట్లాడుతూ రాజ్యాంగ పీఠికలో ఉన్న ముఖ్యమైన అతి ప్రాథమికమైన అంశాలని 75 సంవత్సరాలుగా నిరక్షరాస్యులుగా నిర్భాగ్యులుగా ఆర్థిక పునాది లేని వారిగా ఉన్న ప్రజలకి తెలియక పోవడం చాలా బాధాకరమని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్ర కలిగిన భారత రాజ్యాంగాన్ని వ్రాసిన ప్రపంచ మేధాస్ కలిగిన వ్యక్తి అంబేద్కర్ అని అక్కడికి వెళ్లి కలవండి అని కోరగా గాంధీ విదేశీ పర్యటన తిరిగి వచ్చి నిర్మాణ సభ ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా చేశారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది నాడు 395 ఆర్టికల్ 22 భాగాలుగా 9 షెడ్యూల్స్ కలిగిన తర్వాత జరిగిన మార్పులు ఇప్పటికీ 13 సార్లు సవరించడం జరిగింది. భారత రాజ్యాంగం ఏర్పడిన నాటి నుండి జరుగుతున్న న్యాయ అన్యాయాలని స్వేచ్ఛ సమానత్వాన్ని ఆర్థిక సమానత్వాకోసం ప్రతి భారత దేశంలో ఉన్న పౌరుడు సమానం అనే ఆలోచనతో ముందుకు సాగడం కోసం విద్యావంతులుగా మారడం కోసం



నిరంతరం కృషి చేస్తుంది వివేక్షత రూపాలపై నిరంతరం ఆందోళన పోరాటాలని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి రజిత, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్,సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మంద మల్లేశం, ఎర్ర నరేష్ , బొంకూరి నాగరాజ్, సంఘాల రాజు, అన్వేష్, రోహిత్, సుజాత, శ్రీలత, సందీప్, బిక్షపతి, సురేష్, దేవమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీల్లో ఈనెల 7 నుండి విజయవంతం చేయండి



డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక,చిన్నశంకరంపేట:ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా సీఎం కప్ పోటీల్లో జిల్లాలలోని చిన్నశంకరంపేట మండలాన్ని ముందు ఉంచాలని మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ%శీ% లో బుధవారం అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి నీలిమ మాట్లాడుతూ,ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మండలంలో సమర్థవంతంగానిర్వహిస్తున్నామని ఈనెల 7, 8 తేదీల్లో గ్రామ స్థాయిలో 10 నుండి 12 వ తేదీ వరకు మండల స్థాయిలో 16 నుండి 21 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఆయా కమిటీల ఆధ్వర్యంలోహా వివిధ క్రీడా అంశాల్లోహా సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నీలిమ తాసిల్దార్ అబ్దుల్ మన్నన్ మండలం ఎంపీడీవో దామోదర్ ఎస్ఐ నారాయణ ఎంఈఓ పుష్పవేని డాక్టర్ సాయి సింధు పాఠశాల హెడ్మాస్టర్ దీప్లా రాథోడ్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులు

## కేసు నమోదు చేయాలి : రైతులు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక** రైతే రాజు అంటూ ప్రతి విషయంలో రైతులను దళారులు,వ్యాపారులు మోసం చేస్తున్నారు.రైతు విత్తనాలు కొనుగోలు దగ్గర నుండి పంట చేతికి వచ్చి అమ్ముకునే వరకు రైతులు మోసపోతూనే వున్నారు.మండల పరిధిలోని నర్సాపురం గ్రామ పంచాయితీలో నలుగురు రైతులు వర్షాకాలం వరి పంట కోసం సత్తుపల్లి పట్టణంలో ఓ విత్తనాల షాపులో విత్తనాలు కొనుగోలు చేసి మోసపోయినాము అని స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయమని సబ్ ఇన్స్పెక్టర్ నీ కోరగా నెలలు గడిచినా కేసు నమోదు చేయడం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్బంగా మోసపోయిన రైతులు బుధవారం సమావేశం ఏర్పాటు చేసినారు.ఈ సందర్బంగా రైతు భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం పంట కోసం సత్తుపల్లి పట్టణం లో గల విత్తనాల షాపు నుండి 1224 రకం విత్తనాలు తీసుకొనగా వాటి బ్యాచ్ నెంబర్ కూడా మార్చి డీలర్ ఇవ్వడం జరిగింది అని పంట పండిన తరువాత చూడగా బేరుకులు ఎక్కువగా వుండటంతో వ్యవసాయ అధికారులు పంట పరిశీలన చేసి బెరుకులు శాతం ఎక్కువగా వుంది అని తేల్చిన విత్తన డీలర్ రైతులు బాధ



పట్టించుకోవడం లేదు అని అన్నారు.పంట నష్టం ఎక్కువగా వుంది అని పంట నష్టపరిహారం ఇవ్వాలి అని అడగా డీలర్ పట్టించుకోవడం లేదు అని డీలర్ వలన మోసపోయాము అని స్థానిక పోలీస్ స్టేషన్ లో గత రెండు నెలల క్రితం పిర్యాదు చేసిన ఇంత వరకు పట్టించుకోవడం లేదని కేసు నమోదు చేయకపోవడం వలన రైతులు ఆరుగాలం కష్టపడి పండించి ఆర్థికంగా నష్టపోయినాము అని ఇప్పటికీ అయిన ఉన్నత అధికారులు పట్టించుకొని కేసు నమోదు చేసి విచారణ చేసి రైతులకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో పుచ్చకాయలు సుధాకర్ రెడ్డి,గాదె సుధాకర్ రెడ్డి,చిలుకూరి లీలా కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయాలి సిపిఎం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక** విజయోత్సవం కార్యక్రమంలో సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరావుకు సమస్యలతో వినత పత్రం అందించడం జరిగింది. తాళ్ళగో మ్మూరు ఫంక్షన్ హాల్ లో నిన్న సాయంత్రం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలని అమలు చేయాలని సుందరయ్య నగర్ సమస్యలతో పాటు మండల లో ఉన్న స్థానిక సమస్యలను కూడా పరిష్కారం చేయాలని అన్నారు మహిళలకు నెలకు 2500లు అమలు కాలేదని ఉపాధి కార్మికులకు 12000 ఇంకా ఇవ్వలేదని కొత్త పెన్షన్లు అమలు చేయాలని పాత పింఛన్లకు 4000 వికలాంగులకు 6000 అమలు చేయలేదని అన్నారు అర్హత కలిగిన వారికి ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వాలని ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు ఇవ్వాలని స్థలం లేని వారికి స్థలం తో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు అదే కాకుండా ప్రభుత్వం తులం బంగారం ఆడ పడుచులకు కానుక ఇస్తానని అన్న మాటను నిలబెట్టుకోవాలని గ్యాస్ సబ్సిడీ ప్రజలకి నేరుగా 500 సబ్సిడీని ఇవ్వాలని బ్యాంకులో సబ్సిడీ డబ్బులు పడటం లేదని దీనివల్ల ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందని కౌవూలు రైతులకి



12000 వేలు ఇస్తానన్న ప్రభుత్వం అవి అమలు చేయలేదని రైతు రుణమాఫీ కానీ వారు రైతులు ఉన్నారని వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఐ.టి.సీ పి ఎస్ పి డి లో స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్ కె అబిదా, మీనా, కుమారి, బి లక్ష్మి, బి పద్మ, నాగమణి రజిత సరూప, రాములమ్మ ,మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో 8వ ఫెడరేషన్ కప్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ కు ఎన్నికైన తెలంగాణ పురుషుల జట్టు శిబిరం ముగింపు కార్యక్రమం లో

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక)**డిసెంబర్ 6/12/2024 తేది నుండి 8/12/2024 తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని కుశల్ నగర్ ,కొడుగు జిల్లాలో జరిగే 8వ ఫెడరేషన్ కప్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ కోసం ఎంపికైన తెలంగాణ పురుషుల జట్టుకు సన్నదత శిబిరాన్ని ఈనెల 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు ఏఎస్ రావు నగర్ మారుతి బాల్ బ్యాట్మెంటన్ గ్రౌండ్స్ లో సన్నదత శిబిరం నిర్వహించిఈరోజు ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండారి లక్ష్మారెడ్డి వివిధ జిల్లాల నుండి సన్నదత శిబిరానికి ఎంపికైన క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులను ఉ



ద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ జట్టును ప్రథమ స్థానంలో నిలపాలని, క్రీడల ద్వారా ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని క్రీడాకారులకు తెలిపారు, కాలనీవాసుల అభ్యర్థన మేరకు తన వంతు సహకారంగా ఏఎస్ రావు నగర్ బాల్ బ్యాడ్మింటన్ కోర్టుకు రెండు సీసీ కెమెరాలు, కాంపౌండ్ వాల్, టాయిలెట్స్,నిర్మాణంచేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష, సోమశేఖర్ రెడ్డి గారు, కొత్త రామారావు టిఆర్ఎస్ లీడర్, కాసం మైపాల్ రెడ్డి, తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి వివి రమణ,రామకృష్ణ రావు,రవీందర్ గౌడ్,వీరభద్ర రావు దుర్గయ్య,రవీందర్,సాయినాథ్ గౌడ్, సూర్యనారాయణ (సూరి), సుబ్బారావు,వివి రమణ. ప్రధాన కార్యదర్శితెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం తదితరులు పాల్గొన్నారు.

# నేడే వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

## ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో కొలువుదీరనున్న కొత్త పాలక వర్గం.

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 5** మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం ఎప్పుడు ఎప్పుడు అని చూస్తున్న రైతులకు నేడు మార్కెట్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ల ప్రమాణ స్వీకారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో అంగరంగ వైభవంగా కొలువు తీరని ఉంది. మార్కెట్ చైర్మన్ గా కోమల గ్రామానికి చెందిన హరి లింగం వైస్ చైర్మన్గా తులసి రామ్ నాయక్ లను నియమిస్తూ జడ్చర్ల ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం నేడు నవపేట వ్యవసాయమార్కెట్ ప్రాంగణంలో జరగనుంది ఈ కార్యక్రమానికి జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జిల్లా స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు గ్రామ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొంటారని చైర్మన్ లింగం తెలియజేశారు.చైర్మన్ హరి లింగం మాట్లాడుతూ...రైతుబిడ్డగా హరి లింగంకిచైర్మన్ పదవి నీ కల్పించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డికి రుణపడి ఉంటానని ఆయన మాటల్లో తెలియజేశారు. రైతులకు ఏమాత్రం నష్టం వాటిల్లకుండా పదవికి ఏమాత్రం మచ్చ రాకుండా చూసుకుంటానని హరి లింగం తన మాటల్లో తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు రామచంద్రయ్యకు జిల్లా అధ్యక్షులకు వాసు యాదవ్ కు కృతజ్ఞతలు తెలియరచుకున్నారు.వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్ మాట్లాడుతూ...ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి దుశాంత్ రెడ్డికి జిల్లా నాయకులకు మండల స్థాయి కాంగ్రెస్ నాయకులకు అధ్యక్షులకు గ్రామ అధ్యక్షులకు కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతినిగా ఉంటానని రైతులకు ఏమాత్రం నష్టం వాటిల్లకుండా రైతుబిడ్డగా వారి కన్నబిడ్డగా మసులుకుంటానని రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నా పదవికి న్యాయం చేస్తానని ప్రజలకు మాటిస్తున్నాడని అతని మాటల్లో వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాజీ డిసిసి అధికారి ప్రతినిధి దుశాంత్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు కార్యకర్తలకు అందరికీ రుణపడి ఉంటామని వారి మాటల్లో తెలియజేశారు

# తెలంగాణ మెడికల్ కౌన్సిల్

## తెలంగాణ ఔషద నియంత్రణ అధికారుల సమన్వయంతో హైదరాబాద్ ఉప్పల్ లోని నకిలీ వైద్యుల పై వరుస తనిఖీలు,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక)**తేదీ 01-12-2024 న తెలంగాణ వైద్య మండలి పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డా నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రాంతంలో ని బీరప్ప గూడా అంజలి క్లినిక్ నిర్వహించే బి. శ్రీను నకిలీ వైద్యుడి సెంటర్ లో తనిఖీ లు నిర్వహించగా అనుమతి లేకుండా పెద్ద ఎత్తున అల్లోపతి మందులు నిల్వ ఉన్నాయని గుర్తించి కౌన్సిల్ అధికారులు వెంటనే రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ కమీషనర్ కమలహాసన్ రెడ్డి %శ్రూ% గారికి సమాచారం చేరావేయగా వెంటనే స్పందించిన డ్రగ్ కంట్రోల్ అధికారులు 02-12-2024 సాయంత్రం సదరు నకిలీ వైద్యుడి



సెంటర్ పై తనిఖీలు నిర్వహించారు. శ్రీమతి అంజుమ్ అబిదా, శామీర్పేట్ అసిస్టెంట్ డైరెక్టర్, పర్యవేక్షణలో మేడ్చల్ మల్కాజి గిరి డ్రగ్ ఇన్స్పెక్టర్ బి.లక్ష్మి నారాయణ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, షామీర్పేట, బి. ప్రవీణ్ మరియు మేడిపల్లి డ్రగ్స్ ఇన్స్పెక్టర్ పి. అంబేద్కర్, అంజలి క్లినిక్, డి. నెం: 2-14-1, షాప్ నెం. . 1, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం.2, బీరప్పగడ్డ, ఉప్పల్ ఖల్సా (వి ), ఉప్పల్ (ఎం ), మేడ్చల్ - మల్కాజ్గిరి (డి ), తెలంగాణ రాష్ట్రం యాంటీబయాటిక్స్ (టాబ్లెట్లు, క్యాప్సూల్స్ ఇంజెక్షన్లు) కలిగిన అల్లోపతిక్ ఔషధాల యొక్క పదిహేడు (17) రకాల మందులు స్వాధీనం చేసుకున్నారు. బానోతు శ్రీను, పి ఎం పి ఆధీనం నుండి స్టెరాయిడ్స్, యాంటీ ఫంగల్, పెయిన్ కిల్లర్స్ మొదలైనవి చెల్లుబాటు అయ్యే డ్రగ్ లైసెన్స్ లేకుండా మరియు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940లోని సెక్షన్-18(సి)ని ఉల్లంఘించిన మందుల నిల్వ ఉంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ: రూ. 20,500/- అని మరియు ఎల్ బి నగర్ కోర్టు లో కేసు వేయనున్నారని డ్రగ్ కంట్రోల్ అధికారులు తెలియచేసారు.

# గురుకుల వసతి గృహాలపై ఆంక్షలు విధించడం సిగ్గుచేటు

**మందమర్రి టౌన్, డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక):**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పించకుండా, భయంతో గురుకుల పాఠశాలలు, వసతి గృహాల పై ఆంక్షలు విధించడం సిగ్గుచేటు అని, దుర్మార్గమని బిఆర్ఎస్, బిఆర్ఎస్వీ నాయకులు విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆదేశాల మేరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లి శ్రీనివాస్ యాదవ్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం గురుకుల బాట జిల్లా ఇంచార్జ్ సి చైతన్య పరిశీలనలో పట్టణంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను సందర్శించే ప్రయత్నం చేశారు. కానీ హాస్టల్ లోకి వెళ్లేందుకు అనుమతి లేదంటూ, హాస్టల్ గేట్లకు తాళాలు వేయడంతో బిఆర్ఎస్, బిఆర్ఎస్వి నాయకులు హాస్టల్ గేటు ముందు బైఠాయించి, ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్, పార్టీ యువజన, విద్యార్థి సోషల్ మీడియా నాయకులు బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, నాయకులు ఎండి ముస్తఫా, దాసరి నవీన్, బెల్లం అశోక్, సీపెల్లి సాగర్, అఖిలేష్ పాండే, అందె శ్రీకాంత్, రామ్ శేఖర్, తోట సన్నీ, ఎండి ఇమ్రోజ్, సంపత్, బిఆర్ఎస్ పట్టణ నాయకులు







కొంగల తిరుపతిరెడ్డి, తిరుపతి, సుధాకర్, తొగరి లింగమూర్తి, సంగర్తి సంతోష్, శేఖర్ యాదవ్ లు పాల్గొన్నారు.

# కర్నాల్ పల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**చేగుంట డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక:**మండలం కొత్తగా ఏర్పాటు చేయునున మున్సిపాలిటీ పరిధిలోని కర్ణం పల్లి గ్రామాన్ని సందర్శించి తనిఖీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్బంగా గ్రామస్తులతో మాట్లాడుతూ. కొత్తగా ఏర్పాటు చెయ్యబోయే మున్సిపాలిటీ పరిధిలో మీ గ్రామాన్ని కలపడం ప్రజా అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి మాజీ సర్పంచ్ సంతోష్ రెడ్డి, బాల్ రెడ్డి, కుమ్మరి నర్సింలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# యువ వికాసంతో నిరుద్యోగ యువతకు ఉపాధి

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక):-** ప్రభుత్వం యువ వికాసం పథకం ద్వారా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సభకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈడి దుర్గాప్రసాద్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఫోటో రవీందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు లతో కలిసి జిల్లాలో గ్రూప్-4 లో అర్హత పొందిన అభ్యర్థులతో జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి బస్సులలో బయలుదేరారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం యువ వికాసం పథకంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా చేపట్టిన గ్రూప్-4 ద్వారా జిల్లాలో 316 మంది అభ్యర్థులు అర్హత సాధించారని తెలిపారు. అర్హత పొందిన అభ్యర్థులకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగనున్న సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లా నుండి 7 బస్సులు ఏర్పాటు చేసి అభ్యర్థులతో హాజరవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రూప్-4 అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ వ్యక్తిగతంగా విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

### ఎంఎస్ఎఫ్ మెక్కాసాయి మాదిగ ఎంఎస్ఎఫ్



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 04 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వ్యక్తిగతంగా విమర్శిస్తున్న వర్గీకరణ వ్యతిరేకులారా ఖబర్దార్...తీరు మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎంఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మెక్కా సాయిమాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ..30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన యోధుడు మందకృష్ణ మాదిగ వర్గీకరణను వ్యతిరేకించే స్వార్థపరులైన కొందరు మాల మనువాదులు రిజర్వేషన్ల దోపిడీకి మరిగి 58 కులాల వాటాను ఒక్క కులమే గత 30 సంవత్సరాలుగా అనుభవిస్తూ వ్యక్తిగతంగా మందకృష్ణ మాదిగ విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రులు, సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం, ముఖ్యమంత్రులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, కుల, విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామ్యవాదులందరూ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న విషయం తెలిసి కూడా స్వార్థ బుద్ధితో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడం కోసమే స్వలాభం కోసం పరేడ్ గ్రౌండ్లో మాలల సభను నిర్వహించారని అన్నారు మందకృష్ణ మాదిగ మీద ఇలాగే అవాకులు చవాకులు పేలితే వ్యక్తిగతంగా విమర్శిస్తే జరగబోయే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# పలువురిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు





**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 04 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలువురిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి బీర్కూర్ మండలం తిమ్మాపూర్ వాస్తవ్యులు కామారెడ్డి జిల్లా మాజీ మత్స్యకార సంఘం అధ్యక్షులు సాయిబాబా తల్లి శ్రీమతి పళ్ళికొండ పోచవ్వ నిన్న అనారోగ్యంతో మరణించారు, విషయం తెలిసి ఇంటికి వెళ్లి సాయిబాబా మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పోచవ్వ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొత్తబాద్ మాజీ సర్పంచ్ సాయిలు తండ్రి మారుతి ఇటీవలే గుండెపోటుతో మరణించారు విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి సాయిలు మరియు వారి కుటుంబసభ్యులను పరామర్శించి మారుతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎంపీటీసీ బన్సి తల్లి శ్రీమతి కాత్రోత్ ఘంసి బాయి ఇటీవలే అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి కాత్రోత్ ఘంసిబాయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిదులు పోచారం వెంట ఉన్నారు.

# బ్యాంకింగ్ చట్టల సవరణ బిల్లు 2024 ఆమోదించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదములు

### చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 04 తెలంగాణ పత్రిక** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బ్యాంకింగ్ నిబంధనలలో గణనీయమైనా మార్పులకు ప్రతిపాదిస్తూ పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా మంగళవారం లోక్ సభలో ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ చట్టాల(సవరణ) బిల్లు -2024 కు ఆమోదం లభించింది సవరణ బిల్లులో ప్రధానంగా బ్యాంక్ ఖాతాదారులు తమ సాధారణ అకౌంట్లతో పాటు పిక్స్ డ్ డిపాజిట్ ల కోసం ఇకపై నలుగురు నామినీలను ఎంచుకోవచ్చు ఇప్పటివరకు బ్యాంక్ అకౌంట్ల కు ఒకరినీ మాత్రమే నామినిగా వీలు ఉండేది కోవిడ్ -19 మహమ్మారి సమయంలో తలెత్తిన సమస్య కారణంగా ఖాతాదారుడు మరణించిన తర్వాత నిధుల పంపిణీ చేసే ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు వీలుగా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ మార్పును తీసుకొచ్చింది దీంతోపాటు బ్యాంకులో డైరెక్టర్ షిప్ హెూదా కోసం కనీస వాటా పరిమితిని పెంచేందుకు బిల్లు ప్రతిపాదించింది ప్రస్తుతం ఇది 5 లక్షలు ఉండగా, ఇది దాదాపు 60 ఏళ్ల క్రితం నిర్దేశించారు తాజా బిల్లులో దీన్ని రూ. 2 కోట్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు మన చట్టబుద్ధమైన ఆడిటర్ల వేతనాన్ని నిర్ణయించడంలో బ్యాంకులకు ఎక్కువ స్వేచ్ఛను ఇస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు అలాగే ఇక మీదట డిపాజిటర్లు నలుగురు ఎంచుకునే అవకాశం ఇస్తున్నామన్నారు.

# ట్రాక్టర్ కారు ఢీ వ్యక్తి మృతి



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 04:**ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తతో వెనుక నుండి ఢీకొట్టిన కారు వ్యక్తి మృతి. షేక్ నజీర్ (42) గుంటూరు కు చెందిన వ్యక్తి వ్యాపార నిమిత్తం హైదరాబాదులో నివాస ఉంటున్నారు. బుధవారం నాడు తన సొంత కారులో హైదరాబాద్ నుండి గుంటూరు కు బయలుదేరాగా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులో ఉదయం 11 గంటల సమయంలో ట్రాక్టర్ లో ట్రాన్స్ఫార్మర్ ను తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ దిరావత్ సురేష్ ఎటువంటి హెచ్చరికలు లేకుండా రోడ్డు మధ్యలో సడన్గా ఎడమ పక్కకు ట్రాక్టర్ ను మళ్ళించగా వెనకాల నుండి వస్తున్న కారు ట్రాక్టర్ ఎనక భాగాల నుంచి ఢీ కొట్టింది కారు డ్రైవర్ పక్కన కూర్చున్న షేక్ నజీర్ కు ఎడమ కంటి పై బలమైన గాయం తగలడంతో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం నల్గొండకు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో చనిపోయాడు. మృతుని సోదరుడు షేక్ నజీర్ తండ్రి నాగుల్ మీరా ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై లోకేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### - మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో



**ముస్తాబాద్ డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత పది సంవత్సరాల కాలంలో ఎన్నడు లేని విధంగా ప్రజా ఆరోగ్యం పై పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుంది ఈ ప్రజా ప్రభుత్వం అన్నారు. ఈ బుధవారం రోజున దాదాపు 45 చెక్కుల పంపిణీ చేసి పేద మధ్య తరగతి ప్రజలకు దాదాపు 22 లక్షల రూపాయల వరకు లబ్ధి చేకూరింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పాలనలో గత సంవత్సర కాలంలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 800 కోట్ల రూపాయలకు పైగా సి ఈ ఎం ఆర్ ఎఫ్ చెక్కుల ద్వారా పేద ప్రజలకు లబ్ద చేకూర్చడం జరిగింది. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం పేద మధ్యతరగతి మరియు సకల జనులకు న్యాయం చేకూరుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ ఎంపిటిసిలు ఎస్సీ,బిసి సెల్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బోడ అఖిలకు వైద్యం అన్ని రకాలుగా తెలంగాణ ప్రభుత్వం చికిత్సలు అందిస్తుంది

### తెలంగాణ రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అఖిల కుటుంబానికి భరోసా



**(తెలంగాణ పత్రిక )నవంబర్ 4 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో** పాపన్న పేట మండలం నార్సింగి గ్రామానికి చెందిన బోడ రాజు కుమార్తె అకిల ఇంటర్ విద్యార్థికి ఇటివల ఆర్టీసీ బస్సు ప్రమాదంలో కాల్లు నుజ్జునుజ్జు అయిన విషయం తెలిసిందే. అఖిల ప్రస్తుతం హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. వైద్య శాస్త్ర చికిత్సల కోసం నార్సింగి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూంటికూర నారాయణగౌడ్ ఆద్వర్యంలో బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని కలిసి జరిగిన విషయం వివరించారు. మంత్రి దామోదర రాజనర్సింహ అఖిల అయ్యే ఆరోగ్య ఖర్చులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది కుటుంబానికి తమ పార్టీ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉటూందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హామి ఇచ్చారు. బోడ అఖిలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని నిమ్స్ వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోమంత్రిని కలిసిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పూంటికూర నారాయణగౌడ్,బోడ కుమార్, ఉప్పరి పెంటయ్య, సుధాకర్, గుమ్మడి నారాయణ తదితరులు ఉన్నారు

# అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించవద్దు

### చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి





**మందమర్రి, డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక):-**పట్టణంలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించవద్దని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం ఆయన మార్నింగ్ వాక్ లో భాగంగా పట్టణంలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని యాపల్ ప్రాంతంలో మార్నింగ్ వాక్ లో పర్యటించి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ, ప్రజల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ, అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. అనంతరం పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ టిడిపి సభ్యత్వం నమోదు నిర్వహించడం జరిగింది



బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 4 తెలంగాణ పత్రికనిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని మండలం శ్రీనగర్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి బి. విట్టల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విట్టల్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 2024-2026 సంవత్సరాల సభ్యత్వ నమోదు కార్యక్రమం అక్టోబర్ 26న విజయవాడలో ప్రారంభించినట్లు తెలిపారు. 100 రూపాయలతో ఆన్లైన్ సభ్యత్వం తీసుకునే సభ్యులు, ప్రమాదవశాత్తు మరణిస్తే, వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయలు పార్టీ పరంగా చెల్లిస్తామని విట్టల్ ప్రకటించారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో 60 లక్షల సభ్యత్వ సంఖ్య చేరుకుందని, ఇది త్వరలో కోటికి చేరుకుంటుందని తెలుగుదేశం పార్టీ అభిమాని, టిడిపి కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, చంద్రబాబు నాయుడు అభిమానులు. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వంతు సహకారం అందించాలని విట్టల్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెలగ తిలక్, హేమంత్, సాత్విక్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన





**వెల్దుర్తి నవంబర్ 04: తెలంగాణ పత్రిక**వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విజన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాల లోపు అమ్మాయిలు, 21 సంవత్సరాలలోపు అబ్బాయిలు పెళ్లి చేసుకోవద్దని బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలను నష్టాలను విద్యార్థులకు వివరించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. సమాజంలో జరుగుతున్న మైనర్ వివాహాలపై బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల చట్టాలు, బాల బాలికల అక్రమ రవాణాపై విద్యార్థులకు అవగాహన కల్పించామని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు చట్టాలపై సమాజంలో జరిగే విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, విజన్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం ఇంచార్జ్ కైలాష్, ఉపాధ్యాయులు వెంకటస్వామి, నరసింహారెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో పర్యటన

## హెలిప్యాడ్ తదితర అంశాలు పరిశీలన,అధికారులతో సమావేశం-కలెక్టర్ ఇలా త్రిపాఠి





తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 04:ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనల నిమిత్తం రానున్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్ల విషయమై ముందుగా ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్,తదితర అధికారులతో సమావేశం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే ప్రదేశాలు, అక్కడ చేయవలసిన ఏర్పాట్లు ,పో లీస్ బందోబస్తు, తదితరు అంశాలపై చర్చించారు.తర్వాత నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలకు వెళ్లి వైద్య కళాశాల ప్రారంభానికి కావలసిన ఏర్పాట్లు,విద్యార్థులతో ముఖ్యమంత్రి ముఖాముఖి,వైట్ కోట్ వేరింగ్ సెర్మనీ ఏర్పాట్లపై తగు సూచనలు జారీ చేశారు.అనంతరం స్థానిక రైతుబజార్ వద్ద శంకుస్థాపన చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం,మున్సిపల్ అభివృద్ధి పనుల శంకుస్థాపన ఏర్పాట్లు పర్యవేక్షించారు.ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లు, డయాస్, బహిరంగ సభకు హాజరయ్యే ప్రజలకు, విఐపిలకు ఏర్పాట్లు, హెలిప్యాడ్ తదితర అంశాలను పరిశీలించారు.ఆ తర్వాత ఉదయ సముద్రం ఎత్తిపోతల కింద బ్రాహ్మణ వెల్లెముల రిజర్వాయర్లోకి డెలివరీ ఛానెల్ ద్వారా నీరు వదిలెందుకు చేసిన ఏర్పాట్లు, హెలిప్యాడ్, పైలాన్ ను, అలాగే డెలివరీ ఛానల్ ద్వారా రిజర్వాయర్ లోకి వచ్చే నీటి ప్రదేశాన్ని పరిశీలించారు.అక్కడే మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి,ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఈనెల 7న జిల్లాకు రానున్నారని తెలిపారు.

ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రాహ్మణ వెల్లేముల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద బ్రాహ్మణ వెల్లెముల డెలివరీ చానల్స్ ప్రారం భిస్తారని తెలిపారు.అనంతరం దామరచర్ల మండలం వై టి పి ఎస్ యూనిట్ -2 ను ప్రారంభించనున్నారని, అలాగే మెడికల్ కళాశాల ప్రారంభం ,నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన, మున్సిపాలిటీ లో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించి అవసరమైన ముందస్తు సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగిందని,అలాగే అన్ని శాఖల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రాక కోసం అవసరమైన ఏర్పాట్లు అన్ని చేస్తున్నామని వెల్లడించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి 7 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు హెలికాప్టర్ ద్వారా బ్రాహ్మణ వెల్లేముల చేరుకుంటారని, ఆక్కడ కార్యక్రమం ముగిసిన తర్వాత వైటిపిఎస్ వెళతారని,ఆ తర్వాత ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభం,ఇతర కార్యక్రమాలకు శంకుస్థాపన,ఎం జి కళాశాల మైదానములో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని ఇందుకుగాను నల్గొండ జిల్లా పోలీస్ సిబ్బందిని, అధికారులను ఆయా



కార్యక్రమాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నూటికి నూరు శాతం బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు.అదనపు జె సి.శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఇరిగేషన్ సి ఈ అజయ్ కుమార్,ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు,నల్గొండ ఆర్డీవో అశోకె రెడ్డి,డి ఎస్ పి శివరాం రెడ్డి, రెవెన్యూ ,పోలీస్ అధికారులు , తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిది



నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:04తెలంగాణ దినపత్రిక పిల్లుట్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ మన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని. శివంపేట మండల నాయకుడు చింత స్వామి నాయిని దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ముంద్రాతి లచ్చయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ముంద్రాతి లచ్చయ్య కుటుంబానికి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు ఈసందర్భంగా ఆ లచ్చయ్య కుటుంబానికి ఆసుపత్రి ఖర్చులకు 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగిందిని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి గారికి పిల్లుట్ల టిఆర్ఎస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిల్లుట్ల గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు పిల్లి శివకుమార్ మాజీ ఎంపీటీసీ నాగమణి బాలేష్ మాజీ ఉపసర్పంచ్ బుర్ర మహేష్ గౌడ్ సంద్ర సత్యనారాయణ బుర్ర పోచ గౌడ్ డాక్టర్ సుదర్శన్ పిల్లుట్ల వార్డు మెంబర్ మోనగారి సత్యనారాయణ పిల్లుట్ల టిఆర్ఎస్ మాజీ ప్రెసిడెంట్ బబ్బూరి వెంకటేష్ పిల్లి పెద్ద వెంకటయ్య పెల్లి చిన్న వెంకటయ్య గాండ్ల రాములు గులేగారి రాములు దాసరి వీరేష్ దాసరి పోచయ్య పిల్లుట్ల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డప్పు వెంకటేష్ జన్మల గణేష్ జింక శ్రీనివాస్ చింత భాగయ్య తదితరులు పాల్గొన్నారు

## నల్ల మబ్బు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

### జిల్లా ఇంచార్జి పశువైద్యాధికారి వెంకటయ్య



నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:04 తెలంగాణ దినపత్రిక: జీవాల పెంపకం దారులు తప్పకుండా తమ గొర్రెలు,మేకలకు పీపీఆర్ వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలని జిల్లా ఇన్చార్జి పశువైద్యాధికారి వెంకటయ్య అన్నారు.మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంలో బుధవారం గొర్రెలు,మేకలకు నల్లమబ్బు వ్యాధి నివారణకు టీకాలు వేసినట్లు కౌడిపల్లి పశువైద్యాధికారి రాజు తెలిపారు.జిల్లా ఇంచార్జి పశువైద్యాధికారి వెంకటయ్య కౌడిపల్లి ప్రాథమిక పశువైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.వైద్యశాలలోని గాలికుంటు వ్యాధి నివారణ టీకాల రిజిస్టర్ తో పాటు పలు రికార్డులు పరిశీలించారు.అనంతరం నల్ల మబ్బు వ్యాధి నివారణకు సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ వ్యాధి సోకిన జీవాలు మల విసర్జన పుర్రు పోస్తూ అధిక జ్వరంతో బాధపడుతూ నిరసించిపోతాయన్నారు.ఎల్ఎస్ ఏ వీరారెడ్డి,వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య,సిబ్బంది సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మొరం మాఫియా అరికట్టాలి:ఎత్తోండ రైతులు డిమాండ్



కోటగిరి (తెలంగాణ పత్రిక)డిసెంబర్ 4.కోటగిరి మండలంలోని ఎత్తోండ గ్రామం గౌతమ్ నగర్ కాలనీ ప్రక్కన ఉన్న గుట్టలో గత 4 రోజులుగా రాత్రి పగలు అని తేడా లేకుండా అక్రమ మొరం తవ్వకాలు జరుగుతున్నాయని రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాలకి వెళ్లే దారులు తవ్వేసి రైతులకు ఇబ్బంది పెడుతున్నారని రైతులు మండిప డుతున్నారు. అక్రమ మొరం మాఫియాదారులు అమ్మకాలు చేపడుతున్నారని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు పోలీస్ శాఖ అధికారులు మొరం మాఫియాను అరికట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మొరం మాఫియాను అరికట్టని ఎడల రెవిన్యూ పోలీస్ కార్యాలయాలకు ముట్టడిస్తామని హెచ్చరించారు.

## యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నకిరేకంటి భాస్కర్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ, డిసెంబర్ 04: మిర్యాలగూడ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నకిరేకంటి భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలో నాకు సపోర్ట్ గా నిలిచి నన్ను గెలిపించిన యువజన కాంగ్రెస్ నాయకులకి,నా గెలుపు కోసం నిరంతరం నాకు సహకరించిన నల్లగొండ యం పి కుందూరు రఘువీర్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి,యన్ ఐ యస్ యు బృందానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నా మిత్రులకి, శ్రేయోభిలాషులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.



## తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను నోటీసు బోర్డులో ప్రదర్శించాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక : కొత్తగూడెం కలెక్టరేట్ : డిసెంబర్ 5 సాయంత్రంలోగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను జిల్లాలోని అన్ని తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డ్ లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తాసిల్దారులను ఆదేశించారు.బుధవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక మరియు సమగ్ర ఇంటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు,జిల్లా అధికారులు తాసిల్దారులు,ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రూరల్ గ్రామాలలో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా అండ్ రిపేర్ ప్రక్రియ పూర్తి అయిన మండలాలు ఇంకా పూర్తి కానీ మండలాలకు సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.పాల్వంచలో డేటా ఎంట్రీ పూర్తి అయిన వెంటనే ములకలపల్లి డేటా ఎంట్రీ ప్రక్రియ కు సహాయం అందించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు.అనంతరం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులను నిర్దేశిత ఫార్మేట్ ద్వారా పూర్తి చేయాలని, దరఖాస్తు తో పాటు దరఖాస్తుదారులు ఫోటో మరియు ప్రస్తుతం నివాసముంటున్న గృహం యొక్క ఫోటో పొందుపరచాలన్నారు. డిసెంబర్ 5 సాయంత్రంలోగా నిర్దేశిత ఏ బి సి లబ్ధిదారుల జాబితాను జిల్లాలోని అన్ని తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ కోర్టులో



ప్రదర్శించాలని తాసిల్దారులను ఆదేశించారు. ప్రదర్శించిన జాబితాలో అభ్యంతరాలు స్వీకరించటం కోసం గ్రామసభలు నిర్వహించాలని, గ్రామ సభలు వీలైతే గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో లేదా గ్రామాల్లోని నిరుపేద అవసాల వద్ద నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలో ఎక్కడ నిర్వహించేది తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాలు నోటీస్ బోర్డ్ లో ప్రజలకు విధంగా ప్రదర్శించాలన్నారు. గ్రామ సభలలో వచ్చిన అభ్యంతరాలపై సత్వరమే విచారణ చేపట్టి తగిన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.జిల్లాలోఅందుబాటులో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ఎలిగేడు మండల నాయకులను ముందస్తు అరెస్ట్



ఎలిగేడు, డిసెంబర్-04 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి లో జరుగుతున్న ప్రజాపాలన నిరుద్యోగ విజయోత్సవ బహిరంగ సభ ఏర్పాటు పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. బుధవారం రోజున ఉదయం టిఆర్ఎస్ బిజెపి బీఎస్పీ పార్టీల నాయకులను ముందస్తుగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగినది ఈ సందర్భంగా ఎలిగేడు మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి పలువురు నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చెప్పిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్కడ ప్రశ్నిస్తాము అని పోలీసులతోని ముందస్తుగానే అక్రమంగా అరెస్టు చేసి బంధించడం సిగ్గుచేటని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటని, రైతులకు నెలకే రూ. 7500/- రైతుబంధు ఇస్తానని మోసం చేసి ఇప్పటివరకు కూడా ఇవ్వలేదని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా రైతుబంధు పథకాన్ని తీసుకువస్తే, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నడ్డి మీద కొడుతున్నారని తెలిపారు. పాల్గొన్నవారు , ఎలిగేడు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ, మారం సతీష్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కోదాటి వెంకట రమణారావు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు.

# జయ జయహే ప్రజా పాలన

# ధూం.. ధాంగా సంబరాలు

## ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును ఆట, పాట లతో ఆవిష్కరించిన కళాకారులు

### ధూం.. ధాంగా కళా ప్రదర్శనలు

సిరిసిల్ల, డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికావొస్తున్న సందర్భంగా..బుధవారం, సిరిసిల్ల పట్టణంలోని సినారె హాల్లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకలను...లిజయ జయహే ప్రజా పాలనలిధూం.. ధాంగా నిర్వహించారు.ఈహా ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కళాకారులు చేసిన ప్రదర్శన తెలంగాణ నృత్య రూపకం, ప్రజా పాలన నాటకం, అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ జాతీయ గీతం ఆకట్టుకుంది. కళా ప్రదర్శనలు ద్వారా సామాజిక సందేశాలు ప్రజల హృదయాలకు చేరేలా చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో సేకరిస్తున్న వరి ధాన్య కొనుగోలు దొడ్లు మరియు సన్నపు ధాన్యాలకు 500 బోనస్ తదితర అంశాలపై వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సంబురాలు వీక్షకులను ఎంతగానో



ఆకట్టుకున్నాయి. ఆహ్లాదకర వాతావరణంలో సాగిన కళాయాత్రహా ప్రదర్శనలో జిల్లా కి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులూ, అలేఖ్య పుంజాలహా బృందం ఆటపాటలు, నాటికలతో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పాలనను ఆవిష్కృతం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, యువతీయువకులు,హా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం

### ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

ములుగు డిసెంబర్4 తెలంగాణ పత్రిక( ములుగు జిల్లా ప్రతినిధి ) జిల్లాలో బుధవారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాల సమయంలో వచ్చిన భూకంప తాకిడితో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 2 సెకండ్ల పాటు భూమి కంపించడంతో తాను సైతం ఆందోళనలకు గురై ఇంటి నుండి బయటకు వచ్చానని,జరిగినసంఘటనను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని అన్నారు. ప్రాణం నష్టం కానీ, ఆస్తి నష్టం గానీ జరిగిన విషయంలో వెంటనే తెలియజేయాలని అధికారులకు సూచించడం జరిగిందని వివరించారు. జిల్లాలో చిన్నచిన్న ఇండ్లున్న వారి వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు.




## ..రాష్ట్ర ప్రభుత్వం ఆటో కుటుంబాలను ఆదుకోవాలి..

# ..డిసెంబర్ 7 వ తేదీన ఆటోల బందుకు పిలుపు..

### ..బంద్ పోస్టర్ ఆవిష్కరణ....అధ్యక్షులు ఈబాదుల్లా ఖాన్ ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 4 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున డిసెంబర్ 7 శనివారం రోజున ఆటోల బంద్ లకు పిలుపునిస్తూ పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆటో యూనియన్ ఇబదుల్లా ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల మా ఆటోలు నడవకపోవడంతో మా కుటుంబాలు రోడ్డున పడ్డాయి రాష్ట్ర ప్రభుత్వం మా ఆటో కుటుంబాలను ఆదుకుంటామని చెప్పి ఇంతవరకు మా కుటుంబాల కోసం ఆలోచన చేయకపోవడంతో డిసెంబర్ 7న ఆటో బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది ఈబంద్ నేపథ్యంలో ప్రతి ఒక్క ఆటో కార్మికులు పాల్గొనాలి మా బందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతున్నామని ఇబదుల్లాఖాన్ అన్నారు ఈ కార్యక్రమంలో ఆటో యూనిట్ సభ్యులు బాలకృష్ణ దేవయ్య బద్రి అశోక్ రాజారాం ప్రభాకర్ మహేష్ తో పాటు ఇతరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ వాగ్దానాలపై బీజేపీ నేతల ఛార్జ్ షీట్ విడుదల

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలం



నిజామాబాద్ : (తెలంగాణ పత్రిక):జిల్లా ప్రతినిధి. డిసెంబర్04: బుధవారం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దినేష్‌పటేల్ కులాచారి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడిరాకేష్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై చార్జిషీట్‌ను విడుదల చేశారు. చెప్పడం ద్వారాఅసెంబ్లీ ఎన్నికల్లో 100 రోజుల్లో 6 హామీలు ఏడాదిలో 66 హామీలు అని. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. అని బీజేపీ నేతలు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లో కొత్త విమానాశ్రయాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందని, జక్రాన్‌పల్లిలో విమానాశ్రయం నిర్మిస్తామని చాలా ప్రభుత్వాలు ఎన్నో ఏళ్లుగా చెబుతున్నాయి. జక్రాన్ పల్లిలో విమానాశ్రయ నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నిస్తున్నాం. అధికారంలోకి రాగానే బోధన్ షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని చెప్పినా ఇప్పటి వరకు నిజామాబాద్ జిల్లాలో 2,75,000 మంది రైతుల్లో 70 వేల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. ఇప్పటికీ రెండు లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ధాన్యంతోపాటు అన్ని రకాల ధాన్యాలకు నామమాత్రంగా 500 రూపాయల బోనస్ అందజేసిందని బీజేపీ నేతలు.. రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా కింద ఎకరాకు 15000 ఇవ్వకుండా రైతులను మోసం చేశారు. 12వేలు రైతులకు అందజేస్తామని, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రైతుకు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో బంజరు భూములకు రైలుమార్గం కల్పిస్తామని హామీ ఇచ్చింది. అయితే ఇప్పటి వరకు ఏ ఒక్క వ్యక్తికి కూడా వృథా భూములు ఇవ్వలేదన్నారు. మంచిప్ప రిజర్వాయర్ రీడిజైన్ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 1.5 టీఎంసీల రిజర్వాయర్‌ను 3.5 టీఎంసీలకు పెంచడాన్ని నిరసిస్తూ మంచిప్ప గ్రామంతోపాటు చుట్టుపక్కల ఉన్న ఏడు తండాల ప్రజలు సేవ్ మంచిప్ప పేరుతో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ రీడిజైన్‌ను వెనక్కి తీసుకుంటాం. వాగ్దానం చేశారు. ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాలేదు. (తమ ప్రభుత్వం రాగానే రైతులు భూములు పోకుండా అండగా నిలుస్తామని ఇచ్చారు కానీ.. దాని గురించి కన్నెత్తి చూడలేదు) ద్వారా జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. కాళేశ్వరం పథకం ప్యాకేజీలు.మహాలక్ష్మి – ఆడ పిల్లలకు నెలకు 2500 రూపాయలు ఇప్పటి వరకు ఇవ్వలేదు.ఆసుపత్రులకు అందని ఆరోగ్యశ్రీ బకాయిలు, పేదలకు అందని చిట్టా వైద్యం ఫలాలు ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే రెండు లక్షల నియామకాలు చేపడతామని చెప్పినా నోటిఫికేషన్ రాలేదు. ఇప్పటివరకు విడుదలైంది. గత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్లకే నియామక పత్రాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రికి బంగారం హామీ ఎక్కడిదని ప్రశ్నించారు.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డె మోహన్ రెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి. గద్దె భూమన్న.ఇప్పకాయల కిషోర్. బద్దం కిషన్. స్వామి యాదవ్, పద్మారెడ్డి, కొండా ఆశన్న, పుట్ట వీరేంధర్ తదితరులు పాల్గొన్నారు

# హరీష్ రావుపై రాజకీయంగా ఎదుర్కోలేకే అక్రమ కేసులు. ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 04: తెలంగాణ పత్రిక :రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతూ, అనునిత్యం ప్రజల కోసం పరితపిస్తూ,ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్న మాజీ మంత్రి ఉద్యమ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరిశరావుపై అక్రమ కేసులు పెడుతున్నారని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టినకేసులకు భయపడే నాయకుడు హరీష్ రావు కాదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు రైతులకు ఇచ్చిన హామీలు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ,రైతు భరోసాను అమలు చేయకుండా మాట తప్పారని ఆయన అన్నారు. చీల్చి చెండాతున్న మాజీ మంత్రి హరీశ్ రావు ప్రజల పక్షాన మాట్లాతున్నందున ఈఅక్రమ కేసులు బనాయించి భయ భ్రాంతులకు గురి చేస్తే భయపడే ప్రసక్తే లేదన్నారు. జైలులో పెట్టాలని చూస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు.ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజలే హరీష్ రావును కాపాడుకుం టారన్నారు. ప్రభుత్వం ఎంత అణగదొక్కాలని చుస్తే అంత ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పకడ్బందీగా నిర్వహించిన పరాఖ్ నేషనల్ అచీవ్మెంట్ పరీక్ష



శంషాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 04,తెలంగాణ పత్రిక.. భారత విద్య మంత్రిత్వ శాఖ, ఎన్సీఈఆర్టీ ఆధ్వర్యంలో పరక్ రాష్ట్రీయ సర్వేక్షణ్ (2024), దేశవ్యాప్తంగా నమూనా–ఆధారిత విద్యా సర్వే , తెలంగాణలోని అన్ని పాఠశాలల్లో బుధవారం నాడు నిర్వహించారు .ఈ సర్వే లో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్కుడ, తెలంగాణ మోడల్ స్కూల్ పాలమాకుల,ప్రాథమిక పాఠశాల పాలమాకుల,ప్రాథమికోన్నత పాఠశాల చిన్న గొల్లపల్లి పాఠశాలల్లో 3,6,9 తరగతుల విద్యార్థులకు పరాఖ్ నేషనల్ అచీవ్మెంట్ పరీక్ష 2024 నిర్వహించారు. అకాడమిక్ ప్రావీణ్యాన్ని మాత్రమే కాకుండా విద్యార్థుల అభ్యసన, అభివృద్ధిని ప్రభావితం చేసే సామాజిక భావోద్వేగా సందర్భోచిత కారకాలను అంచనా వేయడానికి, పాఠశాల విద్యా వ్యవస్థ యొక్క నాణ్యత, ప్రభావాన్ని ఖచ్చితంగా ప్రతిబింబించే డేటాను సేకరించాలని లక్ష్యంగా రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ ఎంపిక చేసిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు, ఎన్సీఈఆర్టీ ఎంపిక చేసిన అబ్జర్వర్ లు ఈ పరీక్ష నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ డి. రాంరెడ్డి పరీక్ష నిర్వహణ కోసం అన్ని వసతులు కల్పించారు. స్థానిక మండల విద్యాధికారి లక్ష్మణ్ అన్ని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరక్ రాష్ట్రీయ సర్వేక్షణ్ (2024), దేశవ్యాప్తంగా నమూనా–ఆధారిత విద్యా సర్వే లో శంషాబాద్ మండల పరిధిలోని పాఠశాలలు ఎంపిక కావడం పైన హర్షంవ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కంప్లేస్ హెడ్ మాస్టర్ కిష్టా రెడ్డి,అబ్జర్వర్ రేష్మ, మహేశ్వరి,శ్రీలత,కిషోర్ సింగ్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తా

## ఫరూక్ నగర్ మండల లంబడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా పాత్ల వత్ సంతోష్

## అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ కు ధన్యవాదాలు



తెలంగాణ పత్రిక :–షాద్ నగర్ డిసెంబర్4:గిరిజనుల హక్కుల కోసం వారి కి న్యాయమైన డిమాండ్ల కోసం ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో మండలంలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరిగిన అలుపెరుగని పోరాటం కొనసాగిస్తానని ఫరూక్ నగర్ మండల నూతన (ఎల్ హెచ్ పి ఎస్) అధ్యక్షునిగా, వెలిజర్ల గ్రామానికి చెందిన పాత్లవత్ సంతోష్ నాయక్ ను ఎన్నుకొని రాష్ట్ర అధ్యక్షులు రాంబాల నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ నాయక్ మాట్లాడుతూ.బుధవారం షాద్ నగర్ పట్టణంలోని కేకేఆర్ కన్వెన్షన్ హాల్ లో ( ఎల్ హెచ్ పి ఎస్) మండల కమిటీ అధ్యక్షులు గా ఎన్నికైనందుకు రాష్ట్ర కమిటీ సభ్యులకు తన నియమాకానికి సహకరించిన రాంబల్ నాయక్ తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన జాతి ప్రజల కోసమే ఏర్పడిన ఎల్ హెచ్ పి ఎస్ కమిటీలో తనకు మండల పదవి అప్పజెప్పినందుకు సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ విప్లవాలకు కేరఫ్ అడ్రస్ గా మారిందని ఆయన గుర్తు చేశారు. రాంబల్ నాయక్ నేతృత్వంలో రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరిగిన గిరిజనులకు అండగా ఎల్ హెచ్ పీ ఎస్ ఉంటుందని తెలిపారు. కష్టపడి పని చేసిన వారిని గుర్తించి ఇలాంటి పదవులు అప్పజెప్పినందుకు సంతోష్ నాయక్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన నియమితులైన ఉపాధ్యక్షుడిగా నేనవత్ శివరాజ్ నాయక్, పాత్ల వాత్ ఆంజనేయులు , ప్రధాన కార్యదర్శిగా జటావత్ వినోద్, వెంకటేష్ నాయక్, సురేష్ నాయక్, కార్యదర్శిగా నేనవత్ శ్రీనివాస్, ఆంగోత్ శివశంకర్, కేతావత్ రాజేందర్ నాయక్, కోశాధికారిగా పాత్ల వత్ దేవేందర్ , లౌద్య శ్రీను పాలవత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దొడర్న విద్యుత్ సబ్ స్టేషన్‌కి 3కోట్ల 54 లక్షల నిధుల మంజూరు

## - ఎమ్మెల్యే రామారావు పాటిల్-మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణ రావు పాటిల్ -ఇచ్చింది ఎవరూ..!? ఇంతకీ తెచ్చింది ఎవరూ..!?- సందిగ్ధంలో ఆయా పార్టీల కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు







నిర్మల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4 (భైంసా) తెలంగాణ పత్రిక:– ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సమస్య పరిష్కారం కోసం కుబీర్ మండలంలోని దొడర్న గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి 3కోట్ల 54 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే రామరావు పాటిల్ తెలియజేశారు. 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే ఆ ప్రాంత రైతులకు విద్యుత్ పరంగా సమస్య తీరుతుందన్నారు. సమస్యను ప్రభుత్వానికి విన్నవించడంతో సబ్ స్టేషన్ మంజూరు అయినట్లు ఎమ్మెల్యే లెటర్ చూయించారు. కాదు మేం అనడం వల్లే వచ్చింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కుబీర్ మండలంలో దొడర్న గ్రామానికి అనుబంధంగా దాదాపు మరో 6 గ్రామాలు ఉంటాయి అవి తాండాలుగా విడిపోయి ఉండడం వల్ల అక్కడి రైతులకి విద్యుత్ అంతరాయం కలుగుతుందన్న నేపథ్యంలో గతంలో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి సమస్యను సంబంధిత శాఖ మంత్రికి తెలియజేయడంతో ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు. దాంతోపాటు రానున్న రోజుల్లో 132 కెవి లైన్ సైతం ఆ గ్రామం వైపు వచ్చే అవకాశం ఉందని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో కలిసి దిగిన ఫోటోతో బుధవారం నిధులు మంజూరు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డికి సైతం ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని సోషల్ మీడియాలో వచ్చిన వార్త ఇది. లేదు మా కృషి వల్లే ముధోల్ నియోజకవర్గం లో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ తమ గోడును సంబంధిత శాఖ మంత్రి మరియు అధికారులకు తెలపడం ద్వారానే సబ్ స్టేషన్ మంజూరైనట్లు కుబీర్ మండల కాంగ్రెస్ నాయకులు చెప్పుకొస్తున్నారు. ఇంతవరకు అంత బాగానే ఉన్నప్పటికీ అసలు ఎవరు ఎవరి కోసం తీసుకొచ్చారు ఎవరు ప్రజల సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు అనే కోణంలో ఆలోచిస్తే మాత్రం ఎవరికీ అంతుచిక్కని ప్రశ్నలాగా ఉండిపోయే అంశంలో కనిపిస్తోంది. ఎందుకంటే ఒకవైపు నియోజకవర్గంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఎమ్మెల్యే మరోవైపు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నారాయణరావు పటేల్ మరోవైపు తాజా మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ఇలా మూడు వర్గాలుగా ఉంటూ తమ క్యాడర్ను కాపాడుకుంటూ ప్రజలకు ఎలాగోలా చేరువ అవ్వాలని ఉద్దేశంతో పనులు చేస్తున్నట్లు కనిపిస్తోంది కానీ నిజానికి ఒకే ప్రాజెక్టు నిధులపై ముగ్గురు నాయకులు మేమంటే మేమని చెప్పుకోవడం వల్ల నియోజకవర్గం లోని పలువురు కార్యకర్తలు ప్రజలు సైతం అయోమయానికి గురవ్వక తప్పడం లేదు అని నాయకుల వద్ద ఉన్న కార్యకర్తలే అంటుండడం మరో విడ్డూరం.

# ఆంగరంగ వైభవంగ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ



శంషాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 04, తెలంగాణ పత్రిక.. మహేష్ గురు స్వామి ఆధ్వర్యంలో ఆర్బీ నగర్ అధ్యక్షుడు నరేందర్ గౌడ్ గురు స్వామి 18వ మహా పడిపూజ శంషాబాద్ మున్సిపాలిటీలోని ఎంఎంఆర్ గార్డెన్ లో భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడింది.ముఖ్య అతిథిగ శ్రీ శ్రీ గిరీష్ నాయర్ గురు స్వామి పాల్గొన్నారు .
అయ్యప్ప నామస్మరణ, ప్రత్యేక పూజలు, మంత్రోచ్చారణ.ఉగ్ర నరసింహుడు, శివపార్వతులు, హనుమంతుడు వంటి దేవతామూర్తుల వేషధారణలు భక్తులను ఆకట్టుకున్నాయి. నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. "డబ్బు సంపదల కంటే మంచి కుటుంబం దేవుడిచ్చిన గొప్ప వరం. 18 సంవత్సరాల మాలధా రణ పూర్తి చేసిన గురుస్వాములను సత్కరించడం నా అదృష్టం. నా తల్లిదండ్రులు, అన్నవదినమ్మలంటే నాకు గౌరవం అని అన్నారు . పూజ అనంతరం అన్న వితరణ కార్యక్రమం,నిర్వహించబడింది.భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేసారు.ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్. గణేష్ గుప్తా, మార్కెట్ నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పిల్లన గోవిల సంజయ్ యాదవ్, కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. నరేందర్ గౌడ్ గురు స్వామి సన్నిధానస్వాములు నాయకత్వంలో, శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి మహా పడిపూజ విజయవంతమైంది, ఇది భక్తులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# 7 తేదీన సీఎం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కు రాక

## సీఎం పర్యటన సందర్భంగా ఏర్పాట్లు

## పరిశీలన-సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 04:దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో రెండు యూనిట్‌లో విద్యుదుత్పత్తిని ఈ నెల 7న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.సీఎం పర్యటన నేపథ్యంలో పవర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్థానిక సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలసి ఏర్పాట్లను పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను పూర్తి చేసి 4వేల మెగావాట్ల విద్యుత్తును గ్రిడ్డు కు అనుసంధానం చేస్తామని చెప్పారు యాదాద్రి పవర్ ప్లాంట్ స్టేషన్ లోని పవర్ యూనిట్ 2లో అవుతున్న విద్యుత్ ఉత్పత్తిని జాతికి అంకితం చేసే కార్యక్రమం సీఎం చేతుల మీదుగా జరగనుందన్నారు రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ ప్లాంట్ ను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ చొరవతోనే పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు వేగంగా జరిగాయన్నారు.ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నదని, భవిష్యత్తు లో కోతలు లేని రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు స్థానిక అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.ఎల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# హాస్టళ్లలో మౌళిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కరించాలి




సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 04:గురుకులాలు,సంక్షేమ హాస్టళ్ళు, ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని,అక్టోబర్ 31 వ తేదిన పెంచిన మెస్ చార్జీలను పూర్తిస్థాయిలో అమలుచేస్తూ నాణ్యమైన భోజనం,మంచినీరు అందించాలని, హాస్టళ్లలో మౌళిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కరించాలని,అద్దె భవనాలలో కొనసాగుతున్న వసతిగృహాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (పిడిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన అనంతరం అదనపు కలెక్టర్ పి రాంబాబు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవి ,శ్రావణ్, ప్రియదర్శిని, వెన్నెల, విగ్నేష్, బన్ని, ప్రేమ్ కుమార్, అరుణ్, వరుణ్ లు పాల్గొన్నారు.

## భూమి కదలిక పై ఉలికిపడ్డ జనం



### వాజేడులో కదిలిన భూమి

వాజేడు తెలంగాణ పత్రిక డిసెంబరు 4. వాజేడు మండల ప్రజలు బుధవారం ఉదయం ఏడు గంటల 27 నిమిషాల లో భూమి కొన్ని సెకన్లతో పాటు ఊగిన భూమి చూసి కొందరి ఇళ్లల్లో వస్తువులు కింద పడిపోగా ఇండ్లపై రేకులు భయంకరంగా శబ్దం వేయడంతో ప్రజలు ఆందోళనతో ఇంట్లో ఉన్న వారంతా బయటికి పరుగులు తీశారు. ప్రతిరోజు ఉదయమే ఇండ్ల పైకి కోతులు వస్తున్నాయేమో అందరూ భావించినప్పటికీ భూమి కంపించినతో ఆందోళన చెందారు. ఊగిన భూమిని చూసి పలువురు ఏమవుతుందో అని ఒకేసారి ఉలిక్కిపడ్డ జనం. చెట్లు, రేకులు చెట్లు, కంపించాయి అనే భయంతో వాజేడు ప్రజలు భూకంపమా? సునామీనా అని ప్రజల్లో భయాందోళన చెందుతున్నారు.

## భారత ఆహార సంస్థ నూతన డివిజనల్ మేనేజర్ గా సువీన్ కుమార్



తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 04:భారత ఆహార సంస్థ, ఉమ్మడి నల్గొండ జిల్లా డివిజనల్ మేనేజర్ గా అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం నుండి బదిలీపై వచ్చిన సువీన్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సెప్టెంబర్ నెల నుండి ఇన్చార్జి డివిజనల్ మేనేజర్ గా వ్యవహరిస్తున్న హీరా సింగ్ రావత్ నుండి బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. కాగా, సువిన్ గతంలో కొద్దికాలం పాటు జిల్లా ఇన్చార్జి డివిజనల్ మేనేజర్ గా పనిచేశారు. సంస్థ ఏజీఎం (క్యూ సి), డా. రాఘవేంద్ర సింగ్, ఇతర సీనియర్ అధికారులు నూతన నూతన డిఎం కు సాదరంగా స్వాగతం పలికారు. నల్గొండ జిల్లా ఆహార భద్రత సంస్థ మేనేజర్ కేఎన్కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వృక్ష పరిచయ క్షేత్రంలో తెలంగాణ సీఎం,





శేరిలింగంపల్లి నియోజకవర్గం డిసెంబర్ 4,తెలంగాణ పత్రిక: శేరిలింగంపల్లి డివిజన్ లోగల బోటానికల్ గార్డెన్స్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రజా విజయోత్సవంను పురస్కరించుకుని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ వారు ఏర్పాటుచేసిన వృక్ష పరిచయ క్షేత్రంలో భాగంగా బోటానికల్ థీమ్ పార్క్ వర్చ్యువల్ వైల్డ్ లైఫ్ సఫారీ అండ్ ఫౌండేషన్ ఫర్ ఫారెస్ట్ అండ్ ఈకో టూరిజం డెవలప్మెంట్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , దేవాదాయ మరియు అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ , జీహెచ్ఎంసీ మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి , శేరిలింగంపల్లి శాసనసభ్యులు శ్రీ అరేఖపూడి గాంధీ మరియు తదితర డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ .

## అటవీ కార్యాలయ సముదాయాలు, బీట్ ఆఫీసర్స్ క్వార్టర్స్ ను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని, జిల్లా కలెక్టర్ పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక :కొత్తగూడెం : ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎఫ్డిసి) కార్యాలయాల సముదాయాలు, బీట్ ఆఫీసర్స్ క్వార్టర్స్ ను హైదరాబాద్ నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో అటవీ కార్యాలయ సముదాయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి కిష్టా గౌడ్ టీజీఎఫ్డిసి. కొత్తగూడెం డివిజన్ మేనేజర్ జి. చంద్రమోహన్, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు "ఎమ్మెల్యే శంకర్" తప్పిదమే

- షాద్ నగర్ మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడి
- ఏడాదిలో ఏం సాధించి.. విజయోత్సవాలు చేస్తున్నారో చెప్పాలని కాంగ్రెస్ కు బిజెపి డిమాండ్
- డిజైన్లు మార్చితే కేంద్రంతో సంప్రదించాల్సిన పనిలేదా..?
- ఇష్టం వచ్చినట్లు మార్చుకుంటూ పోతే జరిగిన పనులకు డబ్బులు చెల్లించేది ఎవరు..?
- పనులను నిలిపివేశారు ఎలా మొదలు పెట్టేది తెలుసా..?

తెలంగాణ పత్రిక:- షాద్ నగర్ డిసెంబర్ 4 పార్లమెంట్ సభ్యుల హక్కులు, అధికారాలు లేదా గౌరవాన్ని దెబ్బతీసే ఏదైనా చర్యకు తగిన ప్రతిఫలం అధికారులు అనుభవించక తప్పదని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ అధికారులు అమృత్ 2 కార్యక్రమం విషయంలో పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ ను ఆహ్వానించకుండా అవమానించారని షాద్ నగర్ బిజెపి సీనియర్ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి, చెట్ల వెంకటేష్, మల్చాలం మురళి, మోహన్ నాయక్, వంశీ, రిషికేష్, లస్కర్ నాయక్, సుధాకర్ అప్ప, ఇస్నాతి శ్రీనివాస్ తదితరులు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడారు. లగచర్ల ఘటనలో ప్రభుత్వం ఎంపీ డీకే అరుణ ఆందోళనతో వెనక్కి తగ్గిన తర్వాత ప్రభుత్వం మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాల్లో రాజకీయంగా ఎంపీ అరుణమ్మను అణగదొక్కే కుట్ర చేస్తుందని విమర్శించారు. ఇందులో భాగంగానే షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో నిన్న జరిగిన అమృత్ 2 కార్యక్రమానికి ఉద్దేశపూర్వకంగా డీకే అరుణకు సమాచారం ఇవ్వకుండా అవమానించారని విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ బాధ్యత లేకుండా వ్యవహరించాలని పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో పార్లమెంటు నిధుల ద్వారా చేపట్టే కార్యక్రమాలు వాయిదా వేయాల్సిన అవసరం అధికారులకు లేదా అని ప్రశ్నించారు. బాధ్యత గల ఎంపి హక్కులకు మర్యాదలకు భంగం కల్పించాలని పార్లమెంటులో ప్రివిలైజేషన్ మోషన్ కు ఎంపీ డీకే అరుణ సిద్ధమయ్యారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజాప్రతినిధుల చేతుల్లో అధికారులు కీలుబొమ్మలుగా ఉంటే దాని పర్యావసరం కూడా ఎలా ఉంటుందో తెలుసుకోవాలని హెచ్చరించారు. పార్లమెంటు పరిధిలో ఎంపీ డీకే అరుణమ్మ ను పాలనపరంగా మరోవైపు రాజకీయపరంగా ఆమె ఉన్నతిని తగ్గించే విధంగా ప్రభుత్వం కుట్ర వేసిందని అన్నారు. అందులో భాగంగానే కేంద్ర నిధులు అమలవుతున్న పథకాల్లో కూడా ఎంపీకి సమాచారం లేకుండా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

**ఏడాదిలో ఏం సాధించారు..?**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిందని ఏడాదిలో ఏం సాధించారని విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. ముఖ్యంగా కొన్నీ అంశాలపై బిజెపి రాజీలేని పోరాటం చేయబోతుందని ప్రకటించారు. ముఖ్యంగా ఎంత మంది రైతులకు రుణమాఫీ పూర్తి చేశారని ప్రశ్నించారు. ఒక్క కేశంపేట కెనరా బ్యాంకు లోని 1100 మంది రైతులకు రుణమాఫీ కాలేదన్న విషయం ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. ఏడాదిలో ఒక్క కుటుంబానికైనా డబుల్ బెడ్ రూమ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందా..? రైతులకు బోనస్ ఇస్తానని చెప్పి ఇచ్చారా..? గృహాలు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు చెల్లిస్తామన్నారు చెల్లించారా..? 500 రూపాయలకే గ్యాస్ ఇస్తానన్నారు ఇచ్చారా..? యువకులకు ఉద్యోగ భృతి ఇచ్చారా..? మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు ఇచ్చారా..? వృద్ధులకు పింఛన్లు ఇచ్చారా..? ఏమిచ్చారని విజయోత్సవాలు చేసుకుంటున్నారో ప్రజలకు వివరించాలని అన్నారు. గత ప్రభుత్వం చేసిన పనులను శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుకుంటూ కాంగ్రెస్ ఏడాదిలో కాలక్షేపం చేసిందని అసలు కాంగ్రెస్ పార్టీకి విజయోత్సవాలు ఎందుకని బిజెపి నిలదీసింది. చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు ఎమ్మెల్యే తప్పిదమేనని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గత ప్రభుత్వం రైల్వే బ్రిడ్జి పనులను ప్రారంభిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక డిజైన్లు మార్చాలని పనులను నిలిపివేశారని విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. బ్రిడ్జి పనులు అర్ధాంతరంగా నిలిపివేసిన తర్వాత మళ్లీ ఎలా మొదలు పెట్టాలో ఎమ్మెల్యేకు తెలుసా అని విష్ణువర్ధన్ రెడ్డి కరాకండిగా ప్రశ్నించారు. డిజైన్లు మార్చితే ఇప్పటికే మొదలుపెట్టిన పిల్లర్ల పనులకు డబ్బులు ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. డిజైన్లు మార్చితే కేంద్ర ప్రభుత్వంతో లేదా పార్లమెంటు సభ్యులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. కానీ పనులను నిలిపివేసి ప్రజలకు ఇబ్బందులు సృష్టించారని అనవసరంగా అక్కడ ఏం చేయాలో ఎలా మొదలు పెట్టాలో తెలియక ఇప్పుడు అర్థం కాని పరిస్థితి ఎమ్మెల్యేగా నెలకొందని నేరుగా సమాధానం చెప్పారు. ప్రతి పనికి ఒక నిబంధన ఉంటుందని దాని ప్రకారమే ముందుకు సాగాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఎంపీ డీకే అరుణమ్మ తో సంప్రదింపులు జరిపి ఎమ్మెల్యే మాట్లాడితే సమస్య ఎలా పరిష్కారం అయ్యే అవకాశాలు లేకపోలేదని ఆయన సమాధానం చెప్పారు. ఇవన్నీ పట్టకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా వందల కోట్ల నిధులు మంజూరు చేస్తున్నాం నెల లోపట బ్రిడ్జి కడుతున్నామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు ఎందుకు వదిలేశారు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి, చెట్ల వెంకటేష్, మల్చాలం మురళి, మోహన్ నాయక్, వంశీ, రిషికేష్, లస్కర్ నాయక్, సుధాకర్ అప్ప, ఇస్నాతి శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గణేష్, విజయ భాస్కర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు..




## చంద్రుగొండ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చిన్నంశెట్టి మహేష్ భారీ మెజార్టీతో గెలుపు

చంద్రుగొండమండలండిసెంబర్04 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వ రావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలో చంద్రుగొండ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా చిన్నం శెట్టి మహేష్ భారీ మెజార్టీ తో గెలుపొందారు.... తన సమీప ప్రత్యర్థి మక్కా ప్రశాంత్ కి. 830 ఓట్లు రాగా.. చిన్నంశెట్టి మహేష్ కి మొత్తం 1316 ఓట్లు పోలయ్యాయి. 486 ఓట్ల మెజార్టీతో గెలిచారు. చెన్నం శెట్టి మహేష్ విజయం సాధించిన సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు... మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి ,మండల నాయకులు నల్లమోతు రమణ , నన్నక సంపత్ , ద్రోణపల్లి చలపతి,తుమ్మలపల్లి సురేష్,నున్న వెంకటేశ్వర్లు,గాదె శివప్రసాద్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కేశ బోయిన నరసింహారావు, గానుగాపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్రావు పొన్నెబోయిన బిక్షమయ్య, మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు,ఎస్ డి రసూల్, ఇస్లావత్ రుక్మిణి, బడుగు శంకర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చాపలమడుగు రాములు, నన్నక అప్పారావు,ద్రోణపల్లి ముకేశ్



చౌదరి,రాయల రమేష్,వేముల కోటి, కళ్యాణి శంకర్,భోగి సైదయ్య,మెకానిక్ చారి,తోపు రాము,నడ్డి రవి,సుదర్శన్, ఆళ్లవెంకటేశ్వరరావు,బానోత్ రాములు,వీరయ్యానాయక్,బడుగు గణేష్,కుక్కమూడి తిరుపతి,కుక్క ముడి లక్ష్మణ్,జిగురు మహేష్,కనకం మహేష్ తదితరులు మహేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బంగ్లాదేశ్ హిందువుల రక్షణకై సంఘీభావ సభకు హాజరైన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక ఇటీవల కొంతకాలంగా బంగ్లాదేశ్లో మన హిందువులపై మన హిందూ దేవాలయాల పై జరుగుతున్న అత్యాచారాలకు అగత్యాలకు వ్యతిరేకంగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ దగ్గర నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు రామంతపూర్ డివిజన్ బిజేపి అధ్యక్షులు బండారు వెంకటరావు డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమార స్వామి, ఉలుగొండ నారాయణదాసు, డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వేముల తిరుపతయ్య, శాగ రవి, కందకట్ల దయానంద రెడ్డి, విశ్వకర్మ సెల్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ దర్శనాల సుధాకర్, హబ్సిగూడ డివిజన్ మహిళా నాయకురాలు రాగి లతా రెడ్డి, సాదినేని గీత, పాల్గొనడం జరిగింది,

## పీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయండి. మండల ప్రత్యేక అధికారి నీలిమ

చేగుంట డిసెంబర్ 04: తెలంగాణ పత్రిక: చిన్నశంకరంపేట మండల కేంద్రంలో బుధవారం ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మండల ప్రత్యేక అధికారి నీలిమ. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా ఈనెల 7న జరిగే సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లాలలో చిన్నశంకరంపేట మండలాన్ని ముందు స్థానంలో ఉంచే విధంగా పోటీలు నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులకు మండల ప్రత్యేక అధికారి నీలిమ సూచించారు.. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి నీలిమ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మండలంలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఈనెల 7, 8 తేదీల్లో గ్రామ స్థాయిలో 10 నుండి 12 వ తేదీ వరకు మండల స్థాయిలో 16 నుండి 21 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఆయా కమిటీల ఆధ్వర్యంలోహా వివిధ క్రీడా అంశాల్లోహా సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్



మన్నన్, ఎంపీడీవో దామోదర్, ఎస్సై నారాయణ, మండల విద్యాధికారి పుష్పవేని , మండల వైద్యాధికారి డాక్టర్ సాయి సింధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా రాథోడ్ నాయక్, అధికారులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ 6 రోజుల హుండీ లెక్కింపు



వేములవాడ, డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక): రాజన్న ఆలయ 6 రోజుల హుండీ ఆదాయం రూ.1కోటి,34లక్షల,45 వేల,031 రూపాయలు.(1,34,45,031, రూపాయలు)బంగారం: 173 గ్రాముల 000 మిల్లి గ్రాములు వెండి: 011 కిలోల 000 గ్రాములు హుండీ లెక్కింపులో కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి , ఏసీ కార్యాలయ పరిశీల కులు సత్యనారాయణ, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ మరియు హెూమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు. ఇట్టి హుండీ కౌంటింగ్ నందు లలిత సేవా సమితి వారు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా డా. కౌడగాని వెంకటేష్

తెలంగాణ పత్రిక. రాజన్న సిరిసిల్ల. డిసెంబర్ 04: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 13 మండలాల పరిధిలో 9,314 ఓట్ల మెజారిటీతో భారీ విజయం అందుకున్న డా. కౌడగాని వెంకటేష్. రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని కోసం జరిగిన ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బోయిన్ పల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన కౌడగాని వెంకటేష్ తొమ్మిది వెయిల మూడు వందల పద్నాలుగు ఓట్లతో భారీ విజయం కైసావం చేసుకున్నారు . ఈ సందర్భంగా కౌడగాని వెంకటేష్ మాట్లాడుతూ, సోదర భావంతో తోడు నిలిచిన నాయకులకు, యువకులకు, మిత్రులకు,ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇంతకు పూర్వం తాను కాంగ్రెస్ పార్టీ కోసం వివిధ హెూదాలలో పార్టీలో కీలకంగా పని చేశారని తెలిపారు. 2008 నుంచి 02 జూన్ 2014 వరకు తెలంగాణ మలి దశ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యమన్నారు. 2013 లో రత్నంపేట గ్రామ 7వ వార్డ్ మెంబర్ గా గెలిచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశం చేసి,2014 నుంచి 2017 వరకు బోయిన్ పల్లి మండల యూత్ అసోసియేషన్ లో మండల ఇంచార్జీగా చేశామన్నారు. 2017 నుంచి 23 మార్చ్ 2019 వరకు NSUI యూత్ కాంగ్రెస్ లలో 24 మార్చ్ 2019 నుంచి 6 డిసెంబర్ 2020 వరకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా,చేసిన అనుభవం ఉందన్నారు.7 డిసెంబర్ 2020 నుంచి 9 డిసెంబర్ 2022 వరకు



రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా రాజన్న జిల్లాలోని 13 మండలాల యువకుల ఓట్లతో ప్రత్యక్ష ఎన్నిక ద్వారా విజయం సాధించామన్నారు.10 డిసెంబర్ 2022 నుంచి 19 జూలై 2023 వరకు రాష్ట్ర కార్యదర్శి గా, ఆచార్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంఛార్జి గా, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి గా కొనసాగుతూ యూత్ జోడో బూత్ కార్యక్రమంలో రాష్ట్రంలోనే 3వ స్థానం, రాజీవ్ గాంధీ క్విజ్ పోటీల నమోదులో చురుగ్గా పాల్గొనటం మరియు ఎలక్షన్ మేనేజ్మెంట్ కార్యక్రమాల్లో పాల్గొనటంతో,20 జూలై 2023 నుంచి 04 డిసెంబర్ 2023 వరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేసామని చెప్పుకొచ్చారు.

# ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలి

## రాష్ట్ర ఉద్యాన మరియు పట్టుపరిశ్రమల శాఖ సంచాలకులు షేక్ యాస్మిన్ భాష

నంగునూరు/ సిద్దిపేట, డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక): రైతులకు లాభం చేకూర్చేలా ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమలు శాఖ సంచాలకులు షేక్ యాస్మిన్ భాష అధికారులను ఆదేశించారు. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండలం నర్మెట్ట గ్రామ పరిధిలోగల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వకంగా స్వాగతం పలుకుతు మొక్కను అందజేశారు. 62 ఎకరాల విస్తీర్ణం లొ సుమారు 300 కోట్ల నిర్మాణ వ్యయంతో ఆయుల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడుతున్నట్టు, ప్రాంగణం నుండి నిర్మాణ దశలు, డిజైన్ ల గురించి మరియు ఆయిల్ తయారయ్యే విధానం, ఎక్కడెక్కడ ఏఏ నిర్మాణాలు జరుగుతున్నాయనే పూర్తి సమాచారాన్ని మ్యాప్ ద్వారా నిర్మాణాల ఏర్పాటు ప్రదేశాలను చుపిస్తు క్షేత్ర స్థాయిలో ఆయిల్ ఫ్రెడ్ ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 40%పనులు సైతం పూర్తైనట్లు తెలిపారు. మిషనరి సామాగ్రి మొత్తం తీసుకువచ్చినట్లు మీషనరి ఫిట్టింగ్ పూర్తి అవుతే దాదాపు ప్యాక్టరీ నిర్మాణం పూర్తవుతుందన్నారు. ఇప్పటివరకు ఓవర్ హెడ్ ట్యాంక్, ల్యాబ్ స్టోరేజ్ బిల్డింగ్, ఫాం పౌడ్ నిర్మాణాలు పుర్తైయ్యాయని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉద్యాన మరియు పట్టుపరిశ్రమల శాఖ సంచాలకులు షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టర్లు ఫ్యాక్టరీ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తు తమ కేటాయించిన పనులను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని చెప్పారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట దిగుబడి మొదలవుతున్న క్రమంలో ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా పూర్తి చేస్తే రైతులకు లాభం చేకూర్చేలా ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయుల్ పాం రైతుల వ్యవసాయ క్షేత్రాలను తరచూ సందర్శించి మంచి పంట వచ్చే విధంగా రైతులను మోటివేట్ చేయాలని అధికారులకు సూచించారు. కొత్త రైతులను వెతకడమే కాకుండా ఇదివరకు ఆయిల్ పాం రైతులను ఆయా సంవత్సరాల వారిగా పంట వచ్చే రకాన్ని మరియు ఆయిల్ ఫామ్ పంట కోత, చీడ పీడ నుండి నివారణ చర్యల గూర్చి తెలిపేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు తెలుపాలని సూచించారు. అనంతరం ఆయిల్ ఫ్రేడ్ కర్మాగార ఆవరణలో మామిడి మొక్కను నాటారు. కొండపాక మండలం బందారం గ్రామంలోని రైతు అమ్మన రాజిరెడ్డి 40 ఎకరాల భూ విస్తీరంలో బీర మరియు కాకరకాయ పంట సాగును క్షేత్రస్థాయిలో సందర్శించారు. బీర, కాకరకాయలను చూస్తు మైమరిచిపోయారు. రైతు అత్యంత ఆదర్శప్రాయంగా ఉద్యానవన శాఖ వారి సూచనల ప్రాయంగా పంటను అత్యంత లాభదాయకంగా ఆర్గానిక్ పద్ధతిలో ఈ పంట సాగు చేస్తున్నట్టు అధికారులకు తెలిపారు.



బీర మరియు కాకరకాయ పంటలను మేలిరైకమైన ఎరువుతో దాదాపు రోజుకు 6టన్నుల దిగుమతితో రైతు లాభం ఆర్జిస్తున్నాడని, రోజు 30మందీ లెబర్ తో పనిచేస్తున్నారనీ తెలిపారు. ఇంత అద్భుతంగా పంటను పండిస్తున్నటువంటి రైతును అభినందించారు. వీరి వెంట హార్టికల్చర్ జాయింట్ డెరైక్టర్ రామలక్ష్మి, , జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, టిజి ఆయుల్ ఫ్రెడ్ జనరల్ మెనెజర్ సుధాకర్ రెడ్డి, ఇంజనీర్ శ్రీకాంత్ రెడ్డి అధికారులు తదితరులు ఉన్నారు.

## భూమి పట్టా చేపిస్తానని చెప్పి పలుమార్లు డబ్బులు వసూలు చేసిన గుగ్గిళ్ళ తిరుపతి,పై కేసు నమోదు :చందుర్తి ఇన్స్పెక్టర్





చందుర్తి, డిసెంబర్ 04.(తెలంగాణ పత్రిక): గతంలో కూడా శీలం పద్మ శీలం హనుమక్క మధ్యన వారసత్వం గా వచ్చిన భూమి, వివాదంలో ఉండగా మధ్యలో పెద్ద మనిషి తనంగా వచ్చిన గుగ్గిళ్ళ తిరుపతి శీలం పద్మనే లక్ష రూపాయలు ఇస్తేనే నీ పేరు పై భూమి రిజిస్ట్రేషన్ చేపిస్తానని, లేదంటే భూమి నీకు రాకుండా చేస్తానని బెదిరించిగా ఇట్టి విషయమై కేసు నమోదు అయినట్టు సి.ఐ ఒక ప్రకటనలో తెలిపారు.మరియు పై విదంగా ఎవరైనా మధ్యవర్తిత్యం లేదా పెద్దమనిషి గా వ్యవహరించి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని సి.ఐ వేకంటేశ్వర్లు తెలిపారు .గుగ్గిళ్ళ తిరుపతి బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో గాని సర్కిల్ కార్యాలయం లొ గాని నేరుగా సంప్రదించగలరని కోరారు.

## అటవీ సంరక్షణపై అవగాహన సదస్సు





మంగపేట,డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక):మంగపేట మండలం కోమటిపల్లి శివారులో ముక్కిడి పోచమ్మ దేవాలయం వద్దా అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ సంరక్షణ అటవీ అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలు వన్యప్రాణి సంరక్షణ గురించి గుత్తికొయ గూడెం ముక్కుడు పోచమ్మ శాంతి నగర్ గ్రామంలో ప్రజలకు వివరిస్తూ చుట్టుప్రక్కల అటవీలోకి వచ్చే ప్రజలు భక్తులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని అటవీ సంపద మనది మన అందరిదీ అటవీ పెరిగితే వర్షాలు బాగా కురుస్తాయి అందుకని అటవీలో అగ్ని ప్రమాదాలు జరగకుండా అందరం అటవీని కాపాడుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మండల అటవీ శాఖ డిప్యూటీ అధికారి పి కోటేశ్వర్ బీట్ అధికారులు ప్రశాంత్ కుమార్ శ్రీలత నవీన్ బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల పట్ల ప్రేమతో మెలగాలి





తుంగతుర్తి : డిసెంబర్ 4.( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి: దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమతో మెలగాలని నాగారం మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం రోజున నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, అనంతరం వారికి ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు దయ, ప్రేమతో మెలగాలన్నారు. దివ్యాంగులను ప్రోత్సహించి వారు ఎదుగుదలకు సహకరిం చాలన్నారు. వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడాలన్నారు. వికలాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కలిపించి వారందరిని సమాజ అభివృద్ధిలో భాగం చేయాలన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మారయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం జ్ఞానేశ్వర చారి, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం రాందాస్ నాయక్, విజయ నగర్ కాలని హెచ్ఎం ఉమ మహేశ్వరీ, సిడబ్ల్యూ ఎస్ఎన్ స్పెషల్ టీచర్ మీనా, మండల ఐఈఆర్పి బాషా ,నాగారం మండల కార్యదర్శి చంద్రశేఖర్, నాగారం పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, రమేష్, మీనా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం నర్సాపూర్ ఎమ్మెల్యే

నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:04( తెలంగాణ దినపత్రిక )హాస్పిటల్ నిమిత్తం ఖర్చుల కొరకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సహకారంతో కౌడిపల్లి కి చెందిన జోగిపేట రాజు గౌడ్ కి 52500 చెక్కును అందజేసిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గారెడ్డి,పోల నవీన్,సందీప్ ,సారా ప్రతాప్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ కౌడిపల్లి మండలం టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహ ఏర్పాటుకు సహకరించడం అభినందనీయం

సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 04:మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్ గా అనేక పదవులకు 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఆర్థిక మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య వన్నెతెచ్చారని హైదరాబాదులో ఏదైనా మంచి ప్రదేశాన్ని గుర్తిస్తే అక్కడ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులో కొనిజేటి రోశయ్య మెమోరియల్ ఫోరం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన మూడవ వర్ధంతి కార్యక్రమం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయనకు నివాళులు అర్పిస్తూ ప్రకటించడం అభినందనీయమన్నారు. పాలక, ప్రతిపక్షంలో ఉన్న మాటల చతురతతో అందర్నీ



ఆకట్టుకునే గొప్ప మహనీయుడు రోశయ్య అన్నారు. అందరికీ అజాతశత్రువుగా ఉంటూ వ్యక్తిగత స్వార్థం లేకుండా పనిచేయడం వల్లే ఆయనకు అనేక పదవులు వరించాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయని , వర్ధంతి సభలో కార్పొరేషన్ కు నిధుల ప్రస్తావన తీసుకు రాకపోవడం పేద ఆర్యవైశ్యులకు కొంచెం బాధాకరమే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించి పేద ఆర్యవైశ్యులకు ఆర్థిక భరోసా కల్పించాలన్నారు.

## చెట్లు కూలడానికి భూకంపానికి ఎలాంటి సంబంధం లేదు

- ప్రజలు బయాఆందోళన చెందవద్దు చెందవద్దు.
- అమ్మవార్ల దీవెనలతో జిల్లాలో ఎలాంటి నష్టం జరగలేదు.
- శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

ఏటూరునాగారం డిసెంబర్4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరోబీ సమ్మక్క సారలమ్మ దీవెనలతోనే బుధవారం ఉదయం సంభవించిన భూకంపంతో జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగలేదని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. బుధవారం సాయంకాలం తాడ్వాయి మండలం లోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దర్శించుకున్నారు. అనంతరం మేడారంలోని అమ్మవార్ల పూజారులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 4న దట్టమైన అటవీ ప్రాంతంలో టోర్నోడు కారణంగా వేలాది చెట్లు నేలమట్ట కావడానికి ఈరోజు ఉదయం జరిగిన భూకంపానికి ఇలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. భూమిలో జరిగిన కొన్ని చర్యల వలన భూకంపం వస్తుందని, భూమిపైన జరిగిన కొన్ని చర్యల వలన చెట్లు కూలిపోతాయని తెలిపారు. రెండు సంఘటనలు ములుగు జిల్లాలోని జరగడంతో జిల్లా ప్రజల ఆందోళన చెందుతున్నారని ఇలాంటి సంఘటన జరగడం సహజమని అన్నారు. బుధవారం ఉదయం 7 గంటల 27 నిమిషాల సమయం లో 6 సెకండ్ల నుండి 8 సెకండ్ల మధ్యన భూకంపం సంభవించిందని దీంతో జిల్లాలో జరిగిన నష్ట వివరాలను తెలుసుకోవడం కోసం అన్ని శాఖల అధికారుల అప్రమత్తం చేయడంతో పాటు పూర్తి వివరాలను తీసుకోవడం జరిగిందని, ఒకచోట



పాక్షికంగా ఇల్లు దెబ్బ తిన్నట్లు అధికారులు వివరించారని తెలిపారు. ఈరోజు ఉదయం జరిగిన సంఘటనతో తాను సైతం తన ఇంటి నుండి బయటకు వచ్చానని, ఇలాంటి సంఘటన జరిగిన సమయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అధికారులకు తెలియజేయాలని అన్నారు. కలెక్టర్ వెంట మేడారం ఈవో రాజేందర్, అమ్మవార్ల పూజారులు పాల్గొన్నారు.

## మాట నిలుపుకున్న సీఎం రేవంత్ రెడ్డి

### ఉప్పల్ నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు

**"సూపర్ సక్కర్" తో అండర్ గ్రౌండ్ ట్రంక్ లైన్ల క్లీనింగ్ పనులు**
**గ్రేటర్ లో తొలి సారిగా సూపర్ సక్కర్ తో పనులు,**
**పనులు ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక) సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపడుతూ సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ సర్కిల్ లో నెలకొన్న డ్రైనేజీ సమస్య గురించి నాడు ఎంపీగా రేవంత్ రెడ్డి గారు ఉన్నప్పుడు జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం లో లేవనెత్తారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. భారీగా నిధులను కేటాయిస్తున్నట్టుగా తెలిపారు. అందులో భాగంగానే సూపర్ సక్కర్ తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ట్రంక్ లైన్ల క్లీనింగ్ పనులను చేపట్టేలా కావాల్సిన నిధులను మంజూరు చేయించారన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లోనే తొలి సారిగా నూతన టెక్నాలజీతో డ్రైనేజీ ట్రంక్ లైన్ల క్లీనింగ్ కార్యక్రమం ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టినట్టుగా చెప్పారు. ఉప్పల్ సర్కిల్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీల మరమ్మతులు, ట్రంక్ లైన్ల క్లీనింగ్, తదితర పనులకు రూ. 8 కోట్లు మంజూరు అయిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఉప్పల్ నల్ల చెరువు నుంచి రామంతాపూర్ లోని రామ్ రెడ్డి నగర్ వరకు ఉన్న ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులను బుధవారం రజితాపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సిజిఎం ప్రాజెక్ట్స్ సుజాత,జిఎం వసంత,జిఎం సంతోష్ కుమార్,డిజిఎం రజనీకాంత్ రెడ్డి,మేనేజర్





సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ తుమ్మల దేవి రెడ్డి .తెలకల మోహన్ రెడ్డి. లూకాస్.మంద మురళి కృష్ణ రెడ్డి. రత్నం.,నాగి రెడ్డి ,కడప నర్సింగ్ రావు .వర్కల మధన్ గౌడ్ . అస్లాం. నవీన్ యాదవ్.సందీప్.అలీం..ఉప్పల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారం అరుణ్ పటేల్ .సుబ్బా రెడ్డి తుమల రాజేందర్ రెడ్డి.అలుగుల అనిల్. అల్వాల్ భాస్కర్.వల్లి. ఖాజా మౌలానా. అన్వర్ పాషా. అఫ్జల్. కంచ మీద శీను. బుల్లెట్ అశోక్ .బాకారం అరుణ్ బుడగ మల్లేష్.మధుసూదన్ రెడ్డి.శ్రీనివాస్ ,పాల్గొన్నారు

## ఫీజు రీయంబర్స్ మెంట్ ఎత్తేసే కుట్ర

**- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ ఎత్తేసే కుట్ర చేస్తుందని బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నీల నాగరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు వేలాదిమంది విద్యార్థులతో మరో ఉద్యమం చేపట్టకతప్పదని హెచ్చరించారు. పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్,స్కాలరుషిప్ బకాయిలు 5000 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు బకాయిలు చెల్లించకుండా ఎత్తివేసే కుట్రలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ, గురుకుల, కస్తూర్బా సంక్షేమ హాస్టళ్లలో 1200 మంది విద్యార్థులు కల్తీ భోజనం తిని అస్వస్థతకు గురయ్యారని,అందులో సుమారు 40 మంది విద్యార్థులు చనిపోయిన ప్రభుత్వం సరియైన చర్యలు చేపట్టకపోవడం శోచనీయం అన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, ఎస్.దయాకర్, ప్రవీణ్, నిరంజన్, యోగేష్, సచిన్, బాలరాజ్,రాజేందర్,శ్రీధర్, మోహన్,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## గామా ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకి ఆర్థిక భరోసా



గంగాధర డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక) :గామ ఫౌండేషన్ సిఇఓ దుర్గా ప్రసాద్ ఆదేశాల మెరకు గంగాధర మండలంలోనీ నారాయణ పూర్, మల్లాపూర్, మంగపేట గ్రామాలలో గామా ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకి ఆర్థిక భరోసా లో భాగంగా బుదవారం నాడు గామా ఫౌండేషన్ ప్రాజెక్ట్ డెరైక్టర్ జోగు (నర్సయ్య)పౌలు, గామా ఫౌండేషన్ చొప్పదండి ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్ ఆధ్వర్యంలో ఒక్కోక కుటుంబానికి 1000 రూపాయలు చొప్పున 30000 వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, ఎమ్ సి ఓ గజ్జెల సతీష్, అఖిల్, అనిల్, గంగాధర్, చిరంజీవి మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెన్ అండ్ ఉమెన్ జట్ల ఎంపిక:ముఖ్య అతిధి ఎస్సై అంతిరెడ్డి

సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 04సూర్యాపేట జిల్లా చింతలపాలెంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 4వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ సూర్యాపేట జిల్లా జట్ల ఎంపికలను సూర్యాపేట జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఉస్మాన్ షేక్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సెలక్షన్స్ కు సూర్యాపేట జిల్లా నలుమూలల నుండి పాల్గొన్న 60 మందికి పైగా స్త్రీ మరియు పురుష క్రీడాకారులు పాల్గొన్నారు. చింతాలపాలెం గ్రామానికి చెందిన ఎల్ఐసి సొందుమియా క్రీడాకారులకు భోజన ఏర్పాట్లు చేశారు. సూర్యాపేట జిల్లా మహిళా జట్టుకు 18 మందిని, పురుష జట్టుకు 18 మందిని ఎంపిక చేసారు



# ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేల రూపాయలు పిక్సీడ్ వేతనం నిర్ణయించాలి





– ఉద్యోగ భద్రత కల్పించాలి కే చంద్రశేఖర్ సిఐటి యూ జిల్లా కన్వీనర్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4: ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేల రూపాయలు పిక్సీడ్ వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కన్వీనర్ కే చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటి ఆధ్వర్యంలో ఆశాలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్సడ్ వేతనం18 వేల రూపాయలు ఇవ్వాలని, తదితర సమస్యల పై కోఠిలో జరిగిన ధర్నాలో ఇప్పటి ప్రభుత్వం చాలా సమస్యలను పరిష్కరిస్తామని, దానికి ప్రత్యేకంగా కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వాన్ని తగిన ప్రతిపా దనలు పంపి విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డైరెక్టర్ హామీ ప్రకారం అక్టోబర్ తొమిదిన ఆశా వర్కర్ల నిర్వహిక సమ్మెను విరమిం చారు. సమస్యలు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేద న్నారు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి గత 15 రోజుల సమ్మె కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో పొం దుపరిచిన హామీలు విభజన చలో కోఠి లో కమిషనర్ గారు ఇచ్చిన హామీ లు వెంటనే అమలు చేయాలాన్నారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలకు చెల్లించాలని, ప్రస్తుతం ఇస్తున్న పారితోషకాల్లో సగం పెన్షన్ ఇవ్వాలని, ప్రతి ఆదివారం సెలవు ఇవ్వాలన్నారు. పండుగ సెలవులు కల్పించాలని, ఆశలకు ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనం పాటు కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని, ఆశలకు 6నెలల వేతనం కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి, ఏఎన్ఎం పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం, జీఎం పోస్టుల ప్రమోషన్ కల్పించాలన్నారు. వెయిటేజ్ మార్కులు వెంటనే నిర్ణయించాలి గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రస్తుత సెలవులు ప్రకటిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి వెంటనే చెల్లించాలన్నారు. 2002, 2003, 20024 సం" ఇప్పుడు చేసిన సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి, జిల్లా అధికారులు ఆశలతో స్కూటీమ్ డబ్బులను కట్టించకూడదని పైనుండి నిర్దిష్టమైన సర్కులర్ జారి చేయాలన్నారు. ఇప్పటివరకు లేని హాస్పిటల్లో వెంటనే ఆశలకు రెస్టురూమ్ ఏర్పాటు చేయాలన్నారు. పాత సర్కులర్ గార్డెన్స్కు భిన్నంగా ఏఎంసీ, పిఎంసి తదితర టార్గెట్స్ పెట్టే విధానం రద్దు చేయాలని, ఆశాలకు ఇష్టం లేని పనులు చేయించ రాదు అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కే రాజనర్సు, ఆశా వర్కర్స్ యూనియన్అధ్యక్షులు ఇంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశ్రీ, నాయకులు గంగవని, నర్శీం, కామేశ్వరి, మమత, పద్మ, శశికళ, కవిత, భాగ్యలక్ష్మి, అనిత, సావిత్రి, సుజాత, అమల, విజయ, మంజుల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ హిందువుల పై దాడులు అమానుషం:వై ఎస్ ఆర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక) భాగ్యనగర్ హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ హిం దువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఈ సందర్భంగా వైఎస్ఆర్ స్పందన ప్రపంచంలో హిందూయేతర మతస్తుల అన్ని విషయాల్లో స్పందించి మానవ హక్కులు,అహింస పాఠాలు వల్లెవేసే కాంగ్రెస్ కమ్యూనిస్టు మేదావులు బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అత్యంత పాశవికమైన దాడులపై మాత్రం నోరు పెదపకపోవడం నీచమైన అంశం, బంగ్లాదేశ్ లో నిరుపేదల కడుపునింపిన ఇస్కాన్ కు చెందిన చిన్మోయ్ దాస్ ను అక్రమంగా అరెస్టు చేయడం వారి కుటిల నీతికే చెందింది. నోబెల్ శాంతి బహుమతి పొందిన వ్యక్తి నేతృత్వంలో ఉన్న దేశంలోనే శాంతికి విఘాతం కలగడం మంచిది కాదు.ఆఖరికి మానవ



హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతూ కనీసం న్యాయవాదులను కూడా వాదించే అవకాశం ఇవ్వకుండా చేయడం బంగ్లాదేశ్ మతోన్మాదులకు చెల్లింది.. ఇప్పటికైనా ఐక్యరాజ్య సమితి తో కలిసి బంగ్లాదేశ్ లో శాంతి స్థాపనకు పౌర సమాజం కృషి చేయాలి.

# కర్ణాటకలో 8వ ఫెడరేషన్ కప్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ కు ఎన్నికైన తెలంగాణ పురుషుల జట్టు శిబిరం ముగింపు కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 6/12/2024 తేది నుండి 8/12/2024 తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని కుశల్ నగర్ ,కొడుగు జిల్లాలో జరిగే 8వ ఫెడరేషన్ కప్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ కోసం ఎంపికైన తెలంగాణ పురుషుల జట్టుకు సన్నదత శిబిరాన్ని ఈనెల 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు ఏఎస్ రావు నగర్ మారుతి బాల్ బ్యాట్మెంటన్ గ్రౌండ్స్ లో సన్నదత శిబిరం నిర్వహించిఈరోజు ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండారి లక్ష్మారెడ్డి వివిధ జిల్లాల నుండి సన్నదత శిబిరానికి ఎంపికైన క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ జట్టును ప్రథమ స్థానంలో నిలపాలని, క్రీడల ద్వారా ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని క్రీడాకారులకు తెలిపారు, కాలనీవాసుల అభ్యర్థన మేరకు తన వంతు సహకారంగా ఏఎస్ రావు నగర్ బాల్ బ్యాడ్మింటన్ కోర్టుకు రెండు సీసీ కెమెరాలు, కాంపౌండ్ వాల్, టాయిలెట్స్,నిర్మాణంచేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో



స్థానిక కార్పొరేటర్ శిరీష, సోమశేఖర్ రెడ్డి గారు, కొత్త రామారావు టిఆర్ఎస్ లీడర్, కాసం మైపాల్ రెడ్డి, తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి వివి రమణ,రామకృష్ణ రావు,రవీందర్ గౌడ్,వీరభద్ర రావు దుర్గయ్య,రవీందర్,సాయినాథ్ గౌడ్, సూర్యనారాయణ (సూరి), సుబ్బారావు,వివి రమణ. ప్రధాన కార్యదర్శితెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలను నివారించడంలో విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 04ప్రతి బుధ వారం సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు బుధవారం సూర్యాపేట ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ సైబర్ మోసాలను నివారించడంలో యువత విద్యార్థులు ప్రథమంగా అవగాహన కలిగి ఉండాలని ఇంట్లో తల్లిదండ్రులకు పెద్దలకు చదువుకొని వారికి వివరించాలని తెలిపారు. డబ్బును లక్ష్యంగా సైబర్ మోసగాళ్లు ఫోన్ కాల్స్ ద్వారా మెసేజ్ ద్వారా సోషల్ మీడియా లింక్స్ ద్వారా ప్రజలను సంప్రదించి బహుమతులు, ఉచితాలు ఆశ చూపి ఆర్థిక నష్టాలు కలిగిస్తున్నారని ఎవరైనా ఫోన్ ద్వారా లేదా,ఎస్ఎంఎస్ ల ద్వారా ఇంస్టాగ్రామ్,ఫేస్బుక్, వాట్సప్ ఇలాంటి సోషల్ నెట్వర్క్ ల ద్వారా సంప్రదించి ఆఫర్స్ ఉన్నాయంటూ బురిడీ కొట్టించి మభ్యపెట్టి మాయ చేస్తారని అన్నారు. ఇలాంటి వాటికి స్పందించి వ్యక్తి గత బ్యాంక్ ఖాతా వివరాలు చెప్పవద్దనీ నగదు బదిలీ చేయవద్దన్నారు. ఓఎల్ఎక్స్ నందు ఏవైనా వస్తువులు వాహనాలు తక్కువ ధరకు ఉన్నాయనీ అంటే నమ్మి నిర్ధారణ చేసుకోకుండా డబ్బులు చెల్లించవద్దనీ కేవలం కస్టమర్ కేర్ ను సంప్రదించి




డబ్బులు చెల్లించవద్దనీ లోన్ యాప్ ల ద్వారా వ్యక్తిగత రుణాలు తీసుకోవద్దనీ ఏటీఎం కార్డ్స్ క్రెడిట్ కార్డ్స్ వివరాలు అపరిచితులకు తెలపవద్దన్నారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లు గుర్తిస్తే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించి కేసు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ వి కళాశాల యాజమాన్యం విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పుష్ప -2 సినిమా రిలీజ్ సందర్భంగా ఉప్పల్ లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ సంబరాలు

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్, డిసెంబర్ 4( తెలంగాణ పత్రిక):పుష్ప -2 సినిమా రిలీజ్ సందర్భంగా ఉప్పల్ శ్రీకృష్ణ థియేటర్ లో బుధవారం సాయంత్రం రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ చలనచిత్ర రంగ పరిశ్రమలోనే పుష్ప-2 రి కార్డు సాధించి చరిత్రలోనే నిలిచిపోయిందని పేర్కొన్నారు.

పుష్ప-2 దేశ వ్యాప్తంగా రిలీజ్ అయి సినీ పరిశ్రమలో చరిత్ర సృష్టించి నటుడిగా అల్లు అర్జున్ తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్నారని, జాతీయ అవార్డు అందుకున్న ఏకైక నటుడికి మరో మైలురాయి పుష్ప-2 నిల్చుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత అధ్యక్షులు బోరంపేట జయకృష్ణ, డీజే.సాయి ,పెద్దబాబు, దేవేంద్ర చౌదరి, బన్నీ ఫ్యాన్స్ మామిళ్ల రాజు,సాయి,సందీప్ తోపాటు పెద్ద ఎత్తున అల్లు అర్జున్ అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తెలంగాణ ఔషధ నియంత్రణ అధికారుల సమన్వయంతో హైదరాబాద్ ఉప్పల్ లోని నకిలీ వైద్యుల పై వరుస తనిఖీలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక):తేదీ 01-12-2024 న తెలంగాణ వైద్య మండలి పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డా నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రాంతంలో ని బీరప్ప గూడా అంజలి క్లినిక్ నిర్వహించే బి. శ్రీను నకిలీ వైద్యుడి సెంటర్ లో తనిఖీ లు నిర్వహించగా అనుమతి లేకుండా పెద్ద ఎత్తున అల్లోపతి మందులు నిల్వ ఉన్నాయని గుర్తించి కౌన్సిల్ అధికారులు వెంటనే రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ కమీషనర్ కమలహాసన్ రెడ్డి %శ్రూ% గారికి సమాచారం చేరావేయగా వెంటనే స్పందించిన డ్రగ్ కంట్రోల్ అధికారులు 02-12-2024 సాయంత్రం సదరు నకిలీ వైద్యుడి సెంటర్ పై తనిఖీలు నిర్వహించారు. శ్రీమతి అంజుమ్ అబిదా, శామీర్పేట్ అసిస్టెంట్ డైరెక్టర్, పర్యవేక్షణలో మేడ్చల్ మల్కాజి గిరి డ్రగ్ ఇన్స్పెక్టర్ బి.లక్ష్మి నారాయణ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, షామీర్పేట, బి. ప్రవీణ్ మరియు మేడిపల్లి డ్రగ్స్ ఇన్స్పెక్టర్ పి. అంబేద్కర్, అంజలి క్లినిక్, డి. నెం: 2-14-1, షాప్ నెం. . 1, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం.2, బీరప్పగడ్డ, ఉప్పల్ఖల్సా (వి ),ఉప్పల్ (ఎం ), మేడ్చల్ - మల్కాజ్గిరి (డి ), తెలంగాణ రాష్ట్రం యాంటీబయాటిక్స్ (టాబ్లెట్లు, క్యాప్సూల్స్ ఇంజెక్షన్లు) కలిగిన



అల్లోపతిక్ ఔషధాల యొక్క పదిహేడు (17) రకాల మందులు స్వాధీనం చేసుకున్నారు. బానోతు శ్రీను, పి ఎం పి ఆధీనం నుండి స్టెరాయిడ్స్, యాంటీ ఫంగల్, పెయిన్ కిల్లర్స్ మొదలైనవి చెల్లుబాటు అయ్యే డ్రగ్ లైసెన్స్ లేకుండా మరియు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940లోని సెక్షన్-18(సి)ని ఉల్లంఘించిన మందుల నిల్వ ఉంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ: రూ. 20,500/- అని మరియు ఎల్ బి నగర్ కోర్టు లో కేసు వేయనున్నారని డ్రగ్ కంట్రోల్ అధికారులు తెలియచేసారు.

# పాత పాల్వంచ మైసమ్మ తల్లి దేవాలయం వ్యవస్థాపకులు వంగమద్ది రాములు అంతిమయాత్ర లోపాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక :పాల్వంచ : పాత పాల్వంచ గడియకట్టలోని మైసమ్మతల్లి దేవాలయం వ్యవస్థాపకులు వంగమద్ది రాములు మంగళవారం రాత్రి మరణించారు. బుధవారం పాత పాల్వంచ గడియకట్టలోని రాములు స్వగృహంలో ఆయన భౌతికకాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం పాత పాల్వంచలోని స్మశానవాటిక వరకు జరిగిన అంతిమయాత్రలో కొత్వాల పాల్గొన్నారు.సూరిబాబు దశదిన కర్మల్లో పాల్గొన్న కొత్వాల పాత పాల్వంచ నివాసి, చర్చి ఫాస్టర్ పొదిల సూరిబాబు ఇటీవల మరణించారు. బుధవారం ఆయన దశదిన కర్మ సందర్భంగా కొత్వాల పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు. సంతాపసభలో కొత్వాల మాట్లాడి ఆయన కుటుంబ సభ్యులకు



ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి: బిచ్కుంద మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో బుధవారం మండలానికి సంబంధించిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అందజేశారు అనంతరం పెద్ద కొడప్గల్ మండలం కస్లబాద్ గ్రామానికి చెందిన లబ్దిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్ల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి విజవంతంగా సంవత్సరం పూర్తి అయ్యిందని అన్నారు. పేద ప్రజలు, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పరిపాలన కొనసాగిందని తెలిపారు. ఏడాది కాలంలో జుక్కల్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అదేవిధంగా రాబోయే రోజుల్లో అభివృద్ధి చెందిన నియోజకవర్గాలకు ధీటుగా జుక్కల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని తెలిపారు.. జుక్కల్ నియోజకవర్గాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల తర్వాత బిచ్కుంద మున్సిపాలిటీ ప్రకటన వెలువడుతుందని చెప్పారు.. అదేవిధంగా బిచ్కుంద చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని తెలియజేశారు.. మద్నూర్ నుండి రుద్రూర్ మీదగా బోధన్ వరకుNH 161BB%నేషనల్ హైవే నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో జుక్కల్ నియోజకవర్గాన్ని రెవిన్యూ డివిజన్ గా అప్ గ్రేడ్ చేస్తామని అన్నారు..



లెండి, నాగమడుగు ప్రాజెక్టులు ఏడాది కాలంలో పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందిస్తామని పునరుద్ఘాటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం పెద్ద కొడప్గల్ మండలం పోచారం గ్రామంలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ చౌకధర దుకాణాన్ని (రేషన్ షాప్ ) ప్రారంభించారు..

# కేంద్ర ప్రభుత్వ పథకాల రుణాలను షరతులు లేకుండా అందజేయాలి

## కొత్తగూడ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- కేంద్ర ప్రభుత్వ పథకాలతో అందించే రుణాలను ఎలాంటి షరతులు లేకుండా, లబ్ధిదారులకు అందజేయాలని కొత్తగూడ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు. ఈ రోజు కొత్తగూడ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్ కు, బీజేపీ కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన, ముద్ర యోజన లోన్స్, పీఎం. విశ్వకర్మ రుణాలు, తదితర రుణాలను అర్హులైన ప్రతి ఒక్కరికి, ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చెయ్యాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి, మురళి మాట్లాడుతూ.. చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు చేస్తున్న వారికీ ఆర్థికంగా తోడ్పాటు అందించడానికి, వారి వ్యాపారం పెంచుకోవడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బ్యాంకులకు అనుసంధానం చేస్తూ, ముద్ర యోజన, మరి కులావృత్తుల వారికీ పీఎం. విశ్వకర్మ తదితరుల పథకాల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఏజెన్సీ మండలం అయిన కొత్తగూడ లో వివిధ కారణాలతో, కేంద్ర ప్రభుత్వ పథకాలను బ్యాంక్ అధికారులు నిరుకార్చొద్దని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులందరికి అందేలా బ్యాంక్ అధికారులు కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా, మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ తుడుందెబ్బ మహాసభల జిల్లా ఇంచార్జి గా సిద్దబోయిన సంజీవ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మహాసభల, మహబూబాబాద్ జిల్లా సమన్వయ ఇంచార్జి గా, జిల్లాలోని కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన, సిద్దబోయిన సంజీవ్ ను నియామకం చేసినట్లు తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ బుర్స పోచయ్య ప్రకటించారు. సిద్దబోయిన సంజీవ్ ఉమ్మడి రాష్ట్రం లో ఏర్పాటు నుండి తుడుందెబ్బ కార్యకర్త గా, నాయకునిగా చురకైన పాత్ర పోషిస్తూ, సంఘ నియమావలికి కట్టుబడి పనిచేస్తూనందున, ఆయన గత 27 ఏళ్లుగా తుడుందెబ్బ నిర్మాణంలో పని చేస్తూ, ఆదిలాబాద్ బాద్ నుండి శ్రీకాకుళం వరకు, సుపరిచితునిగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బలో కొనసాగుతున్నందున, ఆయనకు ఈ భాద్యతలు ఇస్తున్నట్లు తెలిపారు. ఇట్టి ఎన్నికను ఉద్దేశించి సంజీవ్ మాట్లాడుతూ.. తన పై పెట్టిన ఈ బాత్యతను సక్రమంగా వినియోగించుకుంటూ, ఉద్యమ నిర్మాణానికి కట్టుబడి పని చేస్తానని, రాష్ట్ర నాయకత్వం నాకు ఈ భాద్యతలు ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియచేస్తున్నానని తెలిపారు.



# విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సాధించాలి

## శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 04:మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్ని విభాగాల అధికారులు, ఎంఈఓ లు గురుకులాల ప్రిన్సిపల్స్ తో నిర్వహించిన ప్రత్యేక సమావేశం నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న గురుకులాలు, ప్రభుత్వ హాస్టల్స్ పై ప్రత్యేక అబ్జర్వేషన్ చేయాలి.దానికోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి అని అధికారులకు ఆదేశించారు.అలానే విద్యార్థులకు స్రైన పౌష్టిక ఆహారం అందించకపోయిన పరిసరాలు శుభ్రంగా లేకపోయిన నిర్వాహకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరిబాబు ఎంపీడీవోలు ,ఎంఈఓ లు గురుకు లాల ప్రిన్సిపల్స్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విజయానికి తొలి మెట్టు సయ్యద్ హుస్సేమ్, మోహన్ నాయక్






డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక) చేగుంటకాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసి విజయానికి మారుపేరుగా మార్చిన దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నూతనంగా విజయం సాధించిన సయ్యద్ ఉస్సామ్ మొద్దీన్ మరియు చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా విజయం సాధించి ఎన్నికైన మోహన్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేస్తూన చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ,కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు వడ్ల నవీన్ మండల్ జనరల్ సెక్రెటరీ, కొండి శ్రీనివాస్, ఎండి ముజామిల్, వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,

# క్వారీల్లో పనులు షురూఐతే చెప్పండి..

## అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టెప్పొ

### మహాలక్ష్మి,కీర్తన,మోహన్ గ్రానైట్స్ తనిఖీ..

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి/నెల్లికుదురు డిసెంబర్ 4:పూర్వ నెల్లికుదురు మండలం ప్రస్తుత ఇనుగుర్తి మండలానికి చెందిన చిన్ననాగారం రెవిన్యూ శివారు మీట్యా తండా సమీపంలోని మహాలక్ష్మి, కీర్తన,మోహన్ గ్రానైట్స్ క్వారీలను జిల్లా ఆదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టెప్పో బుధవారం విజిట్ చేశారు.క్వారీల లో కలియతిరి పనులు నడిపిస్తున్నారో లేదో పరిశీలించారు. సంబంధిత క్వారీలను షురూ చేస్తే తక్షణమే ఆయా తహసీల్దార్లకు సమాచారం అందించాలని స్థానిక పంచాయతీ కార్యదర్శుల ను అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో నెల్లికుదురు తాసిల్దార్ కోనిచింతల రాజు,ఎంపీ ఓ పద్మ, ఇనుగుర్తి ఉప తాహసిల్దార్ ఆకుల



రవి,ఆర్ఐ లు అబ్దుల్ రహమాన్,నరసింహ రావు, చిన్ననాగారం మీట్యా తండా పంచాయితీ కార్యదర్శులు వేద రాజేశ్వర్,రమాదేవి పాల్గొన్నారు.

# విద్యార్థుల కనీస సామర్థ్యాలను పరిశీలించిన ఎంఈఓ

దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్04(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభునిపల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను బుధవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా దేశ వ్యాప్త ఎంసిఆర్టీ ఆధ్వర్యంలో రాష్ట్రీయ సర్వేక్షన్ 2024 లో భాగంగా ప్రతి నాలుగు నెలలకోసారి విద్యార్థుల కనీస సామర్థ్యాల పరిశీలనను నిర్వహిస్తుందన్నారు.ఇందులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పద్మనాభుని పల్లి,అప్పనపల్లి, దుబ్బాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల , రామక్కపేట గురుకుల పాఠశాల, దుబ్బాక శ్రీవాణి హై స్కూళ్లల్లో విద్యార్థులకు అవసరమైన కనీస విద్య ప్రమాణాలు కోసం 3 మాసాల నుంచి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయ బృందం




కృషిని తాను అభినందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇద్దరు ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు, ఒక అబ్సర్వర్ ఉన్నారు.

# అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## అవినీతి నిరోధక శాఖ ఇన్స్పెక్టర్ ఎస్ ఏ కె జిలాని




తెలంగాణ పత్రిక ప్రతినిధి 5 మహబూబ్నగర్ జిల్లా. సమగ్ర శిక్ష సమావేశం మందిరంలో అవినీతి రహిత దినోత్సవం సందర్భంగా అవినీతి ప్రజాస్వామ్యాన్ని ఆర్థిక వ్యవస్థను ఎలా బలహీనపరుస్తుంది అనే అంశం పైన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీబీ ఇన్స్పెక్టర్ ఎస్ఏకే జిల్లాని గారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి అవినీతి సమాజాన్ని ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా బలహీన పరుస్తోంది తెలుసుకొని అవినీతి లేని సమాజాన్ని నిర్మించడానికి ప్రయత్నం చేయవలెనని సూచించినారు. చేయాల్సిన పని చేయకుండా చేయకూడని పనులు చేయడమే అవినీతి అని చెప్తూ విద్యార్థులు నీతి, నిజాయితీగా ఉండవలెనని సూచించినారు. ఎవరైనా అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని చేయవలసిన పనికి లంచం అడిగితే నిర్భయంగా అవినీతి నిరోధక శాఖను సంప్రదించవలనని టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేయవచ్చునని ఈ సందర్భంగా తెలియజేసినారు. అవినీతి నిరోధక వారోత్సవాలు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని విద్యార్థి దశ నుంచే విద్యార్థులందరికీ నిజాయితీగా జీవించడానికి కావలసిన జీవన విధానం ను చక్కటి క్రమశిక్షణ అలవర్చుకోవడాని కావాల్సిన అలవాట్లు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిబి ఇన్స్పెక్టర్ లింగస్వామి సమగ్ర శిక్ష సీఎంఓ బాలు యాదవ్ బైకాని, విద్యా శాఖ సూపరింటెండెంట్ శంభుప్రసాద్ మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ సింగ్ పాల్గొన్నారు.



# పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీరేట్లను పెంచాలి

**- రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలి**

**- కామ్రేడ్ మోడం మల్లేశం -ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ )తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**

నర్సంపేట డిసెంబర్ 4( తెలంగాణ పత్రిక ప్రతినిధి) మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో దుగ్గొండి మండలం గిర్నిబాగులోని బస్టాండ్ సెంటర్ ముందు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీ రేట్లు పెంచాలని, అలాగే రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, తదితర డిమాండ్స్ తో ధర్నా నిర్వహించతాము జరిగినది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం హాజరై ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది. ప్రధానంగా గతంలో యాజమాన్యాలతో హమాలీ కార్మికులు చేసుకున్న రేట్ల ఒప్పందం డిసెంబర్ 21 తో ముగుస్తున్నందున మళ్లీ నూతన రేట్ల ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఉన్నది. ప్రస్తుత పరిస్థితులలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి ఉన్నాయి. మరోవైపున ప్రభుత్వ విద్య, వైద్యం కనీస సౌకర్యాలు లేక పేదలకు అందని ద్రాక్ష లాగా మిగిలిపోయింది. దానితో ప్రైవేట్ విద్య, వైద్యుల దోపిడి విచ్చలవిడిగా పెరిగిపోయినది. దీని మూలంగా కార్మికులు నిరంతరం శ్రమించిన కానీ పిల్లలకు మంచి చదువులు చదివించుకోలేక, మంచి వైద్యం అందించుకోలేక, కనీసం రెండు పూటలా తిండి పెట్టలేని పరిస్థితులు కార్మికులకు ఎదురవుతున్నాయి. దీనికి తోడు పాలకులు తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల మూలముగా కార్మిక వర్గం నిరంతరం శ్రమ దోపిడికి గురి అవుతున్నది. ప్రధానంగా కేంద్రంలోని బిజెపి సర్కార్ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత, కరోనా సమయంలో అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న, అనేకమంది కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం జరిగినది. ఇది కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టకరమైనటువంటిది. కార్మిక హక్కులను హరించే విధానము. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మిక కోడులను రద్దుచేసి గత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాము. కార్మికులకు




పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల పాత రేట్లపైన 50 శాతం పెంచి ఇవ్వాలి, రైస్ మిల్లులలో దిగుమతికి ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచుల మూలంగా, ఒక్కో బస్తాలో 80 కేజీల నుండి 90 కేజీల వరకు నింపుకొని రావటం వలన, హమాలీ కార్మికులకు దిగుమతుల సందర్భంగా, మరియు బెడ్లకు వేసే సందర్భముగా, బట్టి పోసే సందర్భముగా అధిక బరువు మోయలేక అనారోగ్యాల పాలై తమ జీవితాలు దుర్భరమవుతున్నాయి. కావున వెంటనే ఈ ప్లాస్టిక్ బస్తాలను నిషేధించాలి, కార్మికులు పనిచేసే ప్రదేశాలలో త్రాగునీటి సౌకర్యం, విశ్రాంతి కోసం షెడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల తదిత సౌకర్యాలను కల్పించాలి, 50 సంవత్సరములు నిండిన ప్రతి హమాలీ కార్మికుడికి నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలి, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకువచ్చి కనీస వేతనాలు, ఆరోగ్య బీమా సౌకర్యములు కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలి, అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు సీపతి పోషాలు రవికుమార్, చిరంజీవి, కొమురన్న, కట్టన్న, బాబు, సోనె బోయిన ఐలయ్య, మల్లేష్, రాములు, సదానందం, లింగన్న, మైపాల్, మాస్ కుమార్, రాజేందర్, శరత్, రాజశేఖర్, నరేష్, కిట్టు, ప్రభాకర్ రాజు, శంకర్, రాజు, రవి, సుక్క వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జీ పి ఎ టీ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**-డిసెంబర్ 17న జరిగే పెన్షనర్స్ డే విజయవంతం చేయాలి**

**-రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరాస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్**

హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక) స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ వరంగల్ జిల్లా శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు అధ్యక్షతన బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో జరుగగా.., పరిశీలకులుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరాస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో అన్ని యూనిట్ ల కార్యకర్తలకు జిల్లా శాఖలో ప్రాతినిధ్యం వుండాలని చర్చించడం జరిగింది. అలా ఏర్పాటు చేసిన జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే,డైరీ ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. డిసెంబర్ 17 న పెన్షనర్స్ డే కార్యక్రమం తుమ్మ వీరయ్య ఆధ్వర్యంలో కాశీబుగ్గ యూనిట్ లో నిర్వహించుటకు ముందుకు రావటం జరిగింది. ఆ కార్యక్రమాన్ని జిల్లా శాఖ పక్షాన విజయవంతం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. 2025 డైరీ కి సంబంధించిన ఆవిష్కరణ కార్యక్రమం వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించాలని ,ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల ను ట్రెజరీ అధికారులను ఆహ్వానించాలని, దీనికి సంబంధించి అన్ని యూనిట్ ల బాధ్యులతో తేది 17-12-2024 న ఒక కమిటీ వేసుకొని, భాద్యతలు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నారు. యూనిట్ బాధ్యులు కూడా ఆర్థికంగా, హార్దికంగా సహకరించాలని విజ్ఞప్తి చేయడం చేశారు. ఈ సమావేశంలో టి పురుషోత్తం (రాష్ట్ర ఉపాధ్యక్షులు), యస్ రాజయ్య(రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ), యన్ సదానందం జిల్లా ప్రధాన కార్యదర్శి, యన్ రవీందర్ జిల్లా సహా అధ్యక్షులు అన్ని యూనిట్ శాఖలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తలు హాజరై,జిల్లా శాఖను పునర్ వ్యవస్థీకరిస్తూ, దిగువ సూచించిన విధంగా ఏర్పాటు చేయమైనది. ఇందులో గౌరవ అధ్యక్షులుగా తుమ్మ వీరయ్య, అధ్యక్షులుగా కర్రు సుధీర్ బాబు, సహా అధ్యక్షులుగా యన్ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా యన్ సదానందం లతో పాటు..ఉపాధ్యక్షులు: పి షణ్ముఖా చారి(వరంగల్), ఎ వనజ (నర్సంపేట), కె వీర కుమార స్వామి(వరంగల్),ఎం కె



మొయినుద్దీన్(వరంగల్), సి హెచ్ అమరేంద్ర స్వామి(వరంగల్), జి సాంబయ్య (వరంగల్), ఎం డి మదార్ సాహెబ్ (కాశి బుగ్గ),ఎ కుమార స్వామి ( ఖిలా వరంగల్ మండలం),డి వెంకటనారాయణ (మట్వాడ) కార్యదర్శులు: సి హెచ్ సారంగ పాణి ( నర్సంపేట), పి పెద్దయ్య (వర్దన్నపేట), జి నరసింహా రాములు (ఫోర్ట్ వరంగల్), కె సురేందర్ ( నర్సంపేట), ఎ భిక్షపతి (మట్వాడ), గునిగంటి రమేష్ (గూడూరు), కె మధుసూదన్ రావు (కాశి బుగ్గ),కూనమల్ల సారంగపాణి (పైడిపల్లి) ఆర్గనైజింగ్ కార్యదర్శులు: కె లక్ష్మయ్య (నర్సంపేట),ఆకుల విజయ్ కుమార్ ( వరంగల్), జి హరి ప్రకాశ్ (వరంగల్), కె డేనియల్ (కాశి బుగ్గ),వి రవీందర్ (ఖిలా వరంగల్ మండలం), కె కుమార స్వామి (మట్వాడ),ఎం వీర శేఖరం (ఫోర్ట్ వరంగల్)లను ఎన్నుకున్నారు.

# పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశారు..!?

బీజేపీ ప్రోగ్రాం కమిటీ ఇన్చార్జ్ రాజేష్ బాబు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్ 4-తెలంగాణ పత్రిక:- నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ లో కాంగ్రెస్ మోసాలపై బుధవారం బిజెపి పార్టీ చార్జిషీట్ ను బీజేపీ ప్రోగ్రాం కమిటీ ఇంచార్జి రాజేష్ బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడాతూ.. మాజీ ఎమ్మెల్యే విట్ఠల్ రెడ్డి 10 సంవత్సరాలలో కాళేశ్వరం 28 ప్యాకేజీ పనులను పూర్తి చేయించలేదని దుయ్యబట్టారు. ఎడ్ బిడ్, వడ్తల్, గ్రామాలకు కాళేశ్వరం నీళ్లు తీసుకొస్తా అని హామీనిచ్చిన మాజీ ఎమ్మెల్యే పూర్తిగా మరిచిపోయారన్నారు. తన పదివి కాలంలో నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేయలేక పోయారని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గంపై లేని ప్రేమ ను చూపటం సరికాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు సిసి రోడ్ల కోసం మంజూరు చేస్తే, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మభ్యపెడుతున్నారని ఆరోపించారు. తన పదవి కాలంలో చేసిన పనులపై బహిరంగ చర్చకు మాజీ ఎమ్మెల్యే రావాలని సవాల్



విసిరారు. మాజీ ఎమ్మెల్యే విట్ఠల్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ఆయన ఆరోపణలు గుప్పించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు నర్సాగౌడ్, మోహన్ రేడ్డి, రాంచందర్, దత్తాద్రి, శ్రీనివాస్, రవి , ముత్యం, శ్యామ్ రావు, సాయిరాం, అంబర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:04( తెలంగాణ దినపత్రిక )సతి తో ఆత్మ పతితో పరమాత్మ గోర్ సంస్కృతి బుక్, ఆవిష్కరణ చేయడం జరిగింది,"గిరిజన జన సమితి"తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వినోద్ నాయక్" గోపాల్ మహారాజ్, మాట్లాడుతూ ఈనెల 12-12-2024,న మెదక్ జిల్లా అల్లాదూర్ మండలం లోని "మహా భోగ్ బండార్"కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో బంజరా నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు " కార్యక్రమానికి మాత్రులకు ఆహ్వానం చేయడం జరిగింది నీ అన్నారు ఈ కార్యక్రమంలో బలరాం నాయక్ "గిరిజన జన సమితి, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



# వర్గీకరణతోనే మాదిగ ఉప కులాలకు సామాజిక న్యాయం

- ఏక సభ్య కమిషన్ కు విన్నవించిన ఎమ్మార్పీఎస్ నాయకులు





**నంగునూరు, డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక):**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వల్ల మాదిగ మాదిగ ఉప కులాలకు సామాజిక ఆర్థిక న్యాయం అందుతుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు లింగంపల్లి శ్రీనివాసు మాదిగ, మల్లిగారి యాదగిరి మాదిగ, సామ్రాట్ ప్రకాశ్ మాదిగ , చేబర్తి యాదగిరి మాదిగ, నాగభూషణం, సంతోష్ మాదిగ, బాబు మాదిగ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన చైర్మన్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై బహిరంగ విచారణ చేపట్టింది. కమిషన్ ముందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు హాజరై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉప కులాలకు సామాజిక ఆర్థిక న్యాయం జరగాలని ఉద్దేశంతో షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా మందకృష్ణ ఆధ్వర్యంలో ఉద్యమం జరుగుతున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని ఏక సభ్య కమిషన్ చైర్మన్ కు విన్నవించారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనం అందించాలి

**మునగాల – ప్రతినిధి, డిసెంబర్ 4, ( తెలంగాణ పత్రిక )**సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మునగాల మోడల్ స్కూల్ నందు మధ్యాహ్న భోజనంను మునగాల తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారమే అందించాలని ఆదేశించారు. బియ్యంలో ఎలాంటి పురుగులు లేకుండా చూసుకోవాలని, కూరగాయలు ఎప్పటికప్పుడు తీసుకురావాలని ఆదేశించినారు. వంటశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు వడ్డించడానికంటే ముందే స్కూల్లోని పనిచేసే ఒక టీచర్ చే ప్రతి రోజు పరిశీలించి సరిగా ఉంటేనే రిజిస్టర్లో నమోదు చేసిన తదుపరి మాత్రమే విద్యార్థులకు వడ్డించాలని తెలిపినారు. మంచి నీరు కూడా సరఫరా చేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ప్రిన్సిపాల్ కి సూచించారు.



కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సైదయ్య గౌడ్, ఆర్ ఐ రామారావు, టీచర్లు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిది నర్సాపురం ఎమ్మెల్యే

**నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:04( తెలంగాణ దినపత్రిక )** పిల్లుట్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ మన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది శివంపేట మండల నాయకుడు చింత స్వామి నాయిని దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముంద్రాతి లచ్చయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ముంద్రాతి లచ్చయ్య కుటుంబానికి నేనున్నానంటూ భరోసా ఈయడం జరిగింది లచ్చయ్య కుటుంబానికి ఆసుపత్రి ఖర్చులకు 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది మన నర్సాపూర్ శాసన సభ్యురాలికి పిల్లుట్ల టిఆర్ఎస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో పిల్లుట్ల గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు పిల్లి శివకుమార్ మాజీ ఎంపీటీసీ నాగమణి బాలేష్ మాజీ ఉపసర్పంచ్ బుర్ర మహేష్ గౌడ్ సంద్ర సత్యనారాయణ బుర్ర పోచ గౌడ్ డాక్టర్



సుదర్శన్ పిల్లుట్ల వార్డు మెంబర్ మోనగారి సత్యనారాయణ పిల్లుట్ల టిఆర్ఎస్ మాజీ ప్రెసిడెంట్ బబ్బూరి వెంకటేష్ పిల్లి పెద్ద వెంకటయ్య పెల్లి చిన్న వెంకటయ్య గాండ్ల రాములు గులేగారి రాములు దాసరి వీరేష్ దాసరి పోచయ్య పిల్లుట్ల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డప్పు వెంకటేష్ జన్మల గణేష్ జింక శ్రీనివాస్ చింత భాగయ్య జై కేసీఆర్.

# జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పొందినందుకు శాలువా సన్మానం

- పి శ్రీనివాస్ చారి

**ముస్తాబాద్ డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక)**ముస్తాబాద్ మండల్ నామాపూర్ గ్రామంలో ఆదర్శ పాఠశాలలో టీజీటీ సైన్స్ టీచర్ గా పనిచేస్తున్న పి శ్రీనివాసచారి జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పొందిన సందర్భంగా పాఠశాలలో ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందము సత్కరించి అభినందించారు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరసింహరాజు అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# గ్రూప్ 4 విజేతలకు శుభాకాంక్షలు

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 04:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్ 4 విజేతలకు కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకునేందు మిర్యాలగూడ నుంచి బయలుదేరిన గ్రూప్ 4 కి ఎంపికైన అభ్యర్థులకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జెండా ఊపి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన సంవత్సరం లోనే వేల ఉద్యోగ అవకాశాలు కలిపించి నిరుద్యోగులకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిబాబు ఎంఈఓ లావూరి




బాలు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరు పాల్గొన్నారు.

# ఎటురునాగారంలో బస్ డిపో ఏర్పాటుకు చేసిన సీతక్కకు రుణపడి ఉంటాం

జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మెంబర్ నరేందర్

**మంగపేట డిసెంబర్ 04 తెలంగాణ పత్రిక** ఏటూరునాగారం నూతన



బస్సు డిపో ఏర్పాటుకు అన్ని విధాలుగా సహకరించి ఏటూరునాగారం మంగపేట,కన్నాయిగూడెం,వాజేడు,మండలాల సుదూర మారుమూల గ్రామాల్లో చిరస్తాయి సంతోషాన్ని నింపిన మంత్రి సీతక్క కి జిల్లా కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ కి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మెంబర్ మురుకుట్ల నరేందర్ ధన్యవాదాలు తెలిపారు ఏజెన్సీప్రాంతం లో ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురు చూస్తున్న బస్సు డిపో మంజూరుని ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడ్డ అతి తక్కువ కాలములో నెరవేర్చడం మంత్రి సీతక్క



గొప్పతనానికి చిత్తశుద్ధి కి నిదర్శనం అని పరిసర ప్రాంత ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచి పోయే సంతోషమని అన్నారు బస్సు డిపో వల్ల మారుమూల ప్రాంతాల ప్రజలకు రవాణా మార్గం సులబతరంగా ఉంటుందని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులకు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు.

# ఎస్ సి రిజర్వేషన్లను వర్గీకరించొద్దు

-ఏక సభ్య కమిషన్ కు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకుల విజ్ఞప్తి

**నంగునూరు, డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక):**రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం ఉభయ సభల్లో ఆమోదం పొందిన బిల్లును రాష్ట్రపతి అమోదిస్తేనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు గుడిమల్ల సతయ్య, ర్యాకం శ్రీరాములు, అల్లిబిల్లి నర్సింగరావు, పోతుల మోహన్, దార స్వామి, మండల సుమన్, కరికే పర్శరాములు, కరికే ప్రభాకర్ కోరారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ శమీమ్ అక్తర్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాట సమితి నాయకులు కమిషన్ ముందు




హాజరై వినతి పత్రం అందజేస్తూ ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఐక్యంగా ఉన్న దళితులను విడదీయాలని చూస్తున్నారని చెప్పారు. రిజర్వేషన్ల వర్గీకరణ పేరుతో దళితుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని వాపోయారు.

# న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసిన కత్తి కార్తీక





**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్04 (తెలంగాణ పత్రిక):**దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూ%శీ%పల్లి మండలం నగరం, బొప్పాపూర్, పలు గ్రామాలకు చెందిన మహమ్మద్ సన, వాణి, నాగలక్ష్మి, రుచిత, భవాని, భావన గర్భిణిలకు టీమ్ కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీర సారెలతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక బుధవారం న్యూట్రిషన్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా కత్తి కార్తీక మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా ఉండాలని తల్లి ప్రసవ సమయంలో తల్లి బిడ్డ క్షేమంగా ఉండి తల్లి ఆరోగ్యంతో పండంటి బిడ్డకు క్షేమంగా ప్రసవించాలన్నారు. ఈ కార్యక్రమం గట్టి సంకల్పంతో చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి డైరెక్టర్ సిద్దిరాములు, తిరుపతి, సాయాగౌడ్, మహేందర్, దుబ్బరాజం, కామేజి అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# అబిస్ట ఆంజనేయ ఆలయంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది

**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 04 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలో తడ్కోల్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో శ్రీ అబిస్ట ఆంజనేయ ఆలయంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది కమిటీ నెంబర్స్ గౌరవ అధ్యక్షులు శంకర్ వర్మ అధ్యక్షులు,లింగాల రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులు నీలి హనుమాన్లు,ఎడ్ల మహేష్ కుమార్,సెక్రెటరీ దూడం భూషణ్,వడ్ల హనుమన్లు క్యాషియర్ సమాల రఘు



దేవేందర్ సెట్ ముఖ్య సలహాదారులు సాకలి మహేష్,సుదర్శన్ గౌడ్,లింగాల కృష్ణారెడ్డి,తిరుమల్ రెడ్డి పూసల రాజు వాటర్ శ్రీనివాస్ రెడ్డి,మెడికల్ రాజు,ధనుంజయ్,లక్ష్మ గౌడ్,ఏషాల బాలరాజ్,బోయిని హనుమాన్లు,బత్తుల మోహన్,ఉప్పల సుమన్,చిన్న,సంగమేష్,కిరాణా,సుదర్శన్ రెడ్డి,నాగరాజ్ ఈ నూతన కమిటీకి కాలనీవాసులు మరియు కమిటీ మెంబర్స్ ప్రతి ఒక్కరు సహకరించగలరు కోరుతున్నాము తదితరులు పాల్గొన్నారు.

# మునగాల మండలంలో స్వల్ప భూకంపం

**మునగాల – ప్రతినిధి, డిసెంబర్ 4, (తెలంగాణ పత్రిక )**మునగాల మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో బుధవారం ఉదయం 7: 25 గంటలకు మూడు సెకండ్ల పాటు భూమి కంపించింది. ఇంట్లో ఉన్న ప్రజలు భయాందోళనలతో అయోమయానికి గురై ఒక్కసారిగా బయటకు వచ్చారు. స్వల్ప భూకంపాలు సర్వసాధారణమని భూమిలో ఉన్నటువంటి పొరలు సర్దుబాటుకు గురవుతాయని, వాటిని టెక్ టానిక్స్ ప్లేట్స్ అంటరాని శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు.




# అక్కరకు రాని అభివృద్ధి పనులు



గోదావరిఖని: అధికారులు, పాలకుల అనాలోచిత అభివృద్ధి పనులతో రామగుండం ప్రజలకు పాట్లు తప్పడం లేదు. అవసరమైన చోట పనులు చేపట్టకుండా.. అవసరం లేనిచోట చేపట్టడంతో ప్రజాధనం వృథా అవుతుంది. రామగుండం నగరపాలికలో గత రెండు దశాబ్దాల్లో ఇలా రూ.కోట్ల పనులు జరిగాయి. ఈ ప్రాంతాభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తే వాటిని సక్రమంగా వినియోగించి ప్రజలకు సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు స్థానిక అవసరాలను గుర్తించకుండా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పూర్తి చేసిన నిర్మాణాలను వినియోగంలోకి తేవడంలో వారు నిర్లక్ష్యం చూపుతున్నారు. పలు నగరపాలిక భవనాలు వినియోగానికి నోచుకోకుండానే శిథిలమౌతున్నాయి. సుమారు ఏడేళ్ల క్రితం నగరపాలక కూరగాయల మార్కెట్పైన రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.1.1 కోట్లతో రేకుల షెడ్లు నిర్మించారు. కూరగాయల వ్యాపారులు అభ్యంతరం వ్యక్తం చేసినా పట్టించుకోలేదు. శిథిల కూరగాయల మార్కెట్ భవనానికి అవసరమైన మరమ్మతులు చేసి వ్యాపారాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలనే వినతులను ఏమాత్రం పట్టించుకోని పాలకవర్గం పై అంతస్తులో నిర్మాణాలు చేపట్టింది. ఇదేమంటే నగరంలో రోడ్లపైన అమ్మకాలు చేపట్టే చిరు వ్యాపారులను మార్కెట్ పైఅంతస్తులోకి తరలిస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదు. కింది అంతస్తులోనే వ్యాపారాలు లేక ఇబ్బంది పడుతుండగా పై అంతస్తులోకి వెళ్లి కొనుగోలు చేసే పరిస్థితులు్లేవు. నగరపాలిక ప్రాంతంలోనే అతి పెద్ద వారాంతపు సంత గోదావరిఖనిలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు రూ.4 కోట్లతో నగరంలోని వారాంతపు సంతల్లో షెడ్లు నిర్మించారు. ఇందులో నగరంలోని వారాంతపు సంతల్లో దాదాపుగా సరిపోయే రీతిలో షెడ్లు నిర్మాణం చేపట్టగా గోదావరిఖనిలో మాత్రం అయిదో వంతు గద్దెలపైన మాత్రమే షెడ్లు వేశారు.

# కాలుష్యం చెర.. వీడేదెన్నడు?

జగిత్యాల:నీటి వనరులు, భూగర్భ జలాలను మురుగు నీరు కలుషితం చేస్తోంది. మురుగునీటిని శుద్ధి చేయడం, రీసైకిల్ చేసిన జలాన్ని సమీపంలోని నీటి వనరుల్లోకి వదిలే దిశగా స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 పథకం కింద రాష్ట్రంలోని అన్ని పురపాలికల పరిధిలో సీవరేజ్ ట్రీట్మెంటు ప్లాంటు(ఎస్టీపీ)లు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఎస్టీపీల నిర్మాణం కోసం తమవంతు వాటాగా 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం కింద నిధులు కేటాయించేలా పథకానికి రూపకల్పన చేసింది. ఉమ్మడి జిల్లాలో సిరిసిల్లలో అప్పటికే పనులు ప్రారంభం కాగా మిగతా 13 మున్సిపాలిటీల పరిధిలో ఎస్టీపీలు ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వ హయాంలో అంచనాలు రూపొందించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి రెండేళ్లు దాటుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. పరిపాలన అనుమతులు, రాష్ట్ర వాటా కింద నిధులు కేటాయింపులో జాప్యం ప్రధాన కారణంగా నిలుస్తోంది. ఎస్టీపీల ఏర్పాటు కోసం పట్టణ జనాభా ఆధారంగా రోజుకు సగటున వినియోగించిన నీటిని లెక్కిస్తారు. ఒక వ్యక్తి రోజుకు సగటున 135 లీటర్ల నీరు వినియోగిస్తారని అంచనా. వినియోగించిన నీరు కాలువల్లో ప్రవహిస్తూ శివారు ప్రాంతాలకు చేరేలోపు ఇంకిపోవడం, ఆవిరి అవుతుంటుంది. ఇదంతా 30 శాతం వరకు ఉంటుండగా, తక్కిన మురుగునీటి అంచనాకు అనుగుణంగా ఎంత



సామర్థ్యంతో ఎస్టీపీ నిర్మించాలనేది ఖరారు చేస్తారు. ఇందుకోసం పట్టణంలో కాలువల ద్వారా మురుగునీరు ప్రవహిస్తున్న ప్రాంతాలను గుర్తిస్తారు. ఎస్టీపీ నిర్మించేందుకు, సామర్థ్యానికి అనుగుణంగా 2 నుంచి 3 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరిస్తారు. కాలువల ద్వారా వచ్చిన మురుగునీటిని ఎస్టీపీలోకి తరలించేందుకు వీలుగా అనుసంధాన( ఇంటర్సెప్షన్) పైపులైన్ నిర్మిస్తారు.

## కత్తి కార్తిక ఫౌండేషన్ కు కన్స్యూమర్ ఫోరం అభినందనలు.



దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్04(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గంలో కత్తి కార్తీక పౌండేషన్ ఆధ్వర్యంలో " తొలిసురి ఆడబిడ్డ రూ.5000 ఫిక్స్ డిపాజిట్లను, మా ఇంటి మహాలక్ష్మి" గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను తన సొంత ఖర్చుతో బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ఆసరాగా నిలవడం ఎంతో అభినందనీయమని కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కుంబాల రవీందర్ అన్నారు.ఈ మేరకు తన కార్యాలయంలో కన్స్యూమర్ ఫోరం సభ్యులతో కలిసి శాలువాతో సన్మానించారు నియోజకవర్గం ప్రజలకు చేస్తున్న సేవలకుగాను భవిష్యత్ లో కత్తి కార్తీక ఉన్నత స్థాయి పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్త దేవి రెడ్డి, కవి గాయకులు బండమీది మల్లయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు దుబ్బాక పర్శారాములు తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సంగమేశ్వర్ గౌడ్



టేక్మాల్ ప్రతినిధి డిసెంబర్ 04: తెలంగాణ పత్రిక : టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వరుసగా 2వ సారి మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కుసంగి గ్రామానికి చెందిన సంగమేశ్వర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఇటీవల యువజన కాంగ్రెస్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా సంగమేశ్వర్ గౌడ్ ఘన విజయం సాధించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ. నాపై నమ్మకంతో రెండవసారి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారికి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు త్రిష దామోదర గారికి ,టేక్మాల్ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ గారికి,మండల సీనియర్ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అజహార్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 04, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గజ్వేల్ పట్టణానికి చెందిన హాజహార్ 11,552 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గతనెలలో ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా అజహార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన శాయశక్తులకు కృషి చేస్తానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు యువతతో కలిసి ముందుకు సాగుతామన్నారు.

## నల్ల మబ్బు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి జిల్లా ఇంచార్జి పశువైద్యాధికారి వెంకటయ్య

నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:04( తెలంగాణ దినపత్రిక )జీవాల పెంపకం దారులు తప్పకుండా తమ గొర్రెలు,మేకలకు పీపీఆర్ వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలని జిల్లా ఇన్చార్జి పశువైద్యాధికారి వెంకటయ్య అన్నారు.మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంలో బుధవారం గొర్రెలు,మేకలకు నల్లమబ్బు వ్యాధి నివారణకు టీకాలు వేసినట్లు కౌడిపల్లి పశువైద్యాధికారి రాజు తెలిపారు.జిల్లా ఇంచార్జి పశువైద్యాధికారి వెంకటయ్య కౌడిపల్లి ప్రాథమిక పశువైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యశాలలోని గాలికుంటు వ్యాధి నివారణ టీకాల రిజిస్టర్ తో పాటు పలు రికార్డులు పరిశీలించారు.అనంతరం నల్ల మబ్బు వ్యాధి నివారణకు సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నా రు.ఈ వ్యాధి సోకిన జీవాలు మల విసర్జన పుర్రు పోస్తూ అధిక జ్వరంతో బాధపడుతూ నిరసించిపోతాయ న్నారు.ఎల్ఎస్ ఏ వీరారెడ్డి,వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య,సిబ్బంది సుజాత తదితరులు పాల్గొన్నారు.



# భోజన విషయంపై అస్సలు రాజీపడేది లేదు

- జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి
- మండలంలోని పలు పాఠశాలలో తనిఖీలు
- భోజన కార్మికులు మెమోను పాటించాల్సిందే





జగదేవపూర్, డిసెంబర్ 04, (తెలంగాణ పత్రిక): పాఠశాలల్లో విద్యాపరమైన నాణ్యతతో పాటు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలోనూ అస్సలు రాజీపడేది లేదని సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఆయన జగదేవపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. అదే విధంగా జాతీయ స్థాయిలో బుధవారం నిర్వహించిన పరఖ్ విద్యాసర్వే పరీక్షకు సంబంధించిన కేంద్రాలైన ప్రాథమికోన్నత పాఠశాల దౌలాపూర్, ప్రాథమిక పాఠశాల మాంధాపూర్ లతో పాటు ప్రాథమిక పాఠశాల తీగుల్, కొండాపూర్, బిజి వెంకటాపూర్, బచ్చులగూడ, జగదేవపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో దాదాపుగా ఖాళీలను పూర్తిచేసినందున ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలన్నారు. గతంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన సర్వేలో మన రాష్ట్రం దిగువ స్థాయిలో వుందని, ఈసారి మన రాష్ట్ర ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి మాదిరి పరీక్షలు నిర్వహింపచేసి విద్యార్థులను చైతన్య పరచామన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పరాఖ్ విద్యా సర్వేలో మంచి ఫలితాలను ఆశి స్తున్నామన్నారు. సందర్శించిన అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన అమలును పరిశీలించి ఉపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు సూచనలు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మెనూ ఖచ్చితంగా పాటించాల న్నారు. మధ్యాహ్న భోజనం విషయంలో నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. తీగుల్, పాఠశాలలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించి ఉ పాధ్యాయులను అభినందించారు. పాఠశాలలో గత పది సంవత్సరాలుగా చదువులో వెనకబడిన విద్యార్థులకు ఉచితంగా బోధన చేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు తొందురు గోపాల్ రెడ్డిని అభినందించి సన్మానించారు. సందర్శనలో జిల్లా విద్యాధికారి వెంట మండల విద్యాధికారి మాధవరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయద్దు



వాంకిడి : విద్యార్థినుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయవద్దని ఆసిఫాబాద్ ఎ మ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. వాంకిడిలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. వంటగది, స్టాక్ రూంతో పాటు ఆర్వో వాటర్ ప్లాంట్లో పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హెచ్ఎం శ్రీనివాస్‌ను ఆదేశించారు. ఆమె వెంట తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, వాంకిడి మాజీ జడ్పీటీసీ అజయ్‌కుమార్, పీఏఎంసీ చైర్మన్ జబోరే పెంటు, మాజీ సర్పంచ్‌లు సరస్వతి, అయూబ్, బండే తుకారాం, భీమ్‌రావ్, మధుకర్, కొట్నక శంకర్, వార్డెన్, సిబ్బంది తదితురులు ఉన్నారు. వాంకిడిలోని బాలిక ఆశ్రమోన్నత పాఠశాలలో పరిశుభ్రత పాటించి విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సిబ్బందిని ఐటీడీఏ పీ వో ఖుష్బూ గుప్తా ఆదేశించారు. సోమవారం ఆమె పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనం, వైద్య సేవలపై ఆరాతీశారు. ఆయిల్‌ఫుడ్ అందించవ ద్దని, పౌష్టికాహారం అందించాలని వార్డెన్‌కు సూచించారు. ప్రతిరోజూ వంటగది, స్టోర్ రూ మ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉం డేలా చూడాలన్నారు. పాఠశాల చుట్టూ మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. అనంతరం మంచిర్యాల జిల్లాలోని మాక్స్ కేర్ ప్రైవేట్ దవాఖానకు వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో వారం క్రితం వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురైన 30 మంది విద్యార్థినులు చికిత్స పొందుతుండగా గత రెండు మూడు రోజుల్లో మరో 30 మంది వరకు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వాంకిడి ప్రభుత్వ దవాఖానాలోనే సోమవారం 18 మంది, ఆశ్రమోన్నత పాఠశాలలో ఆరుగురు విద్యార్థినులు చికిత్స పొందుతున్నారు. మరికొంతమందిని ఆసిఫాబాద్, కాగజ్ నగర్, మంచిర్యాల, హైదరాబాద్ దవాఖానల్లో చికిత్స పొందుతున్నారు. ఇందులో శైలజ, మహాలక్ష్మి, జ్యోతిక ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. దీంతో మిగతా విద్యార్థినులు భయాందోళనకు గురై ఇంటిబాట పడుతున్నారు. ఆశ్రమంలో 590 మంది విద్యార్థినులు ఉండగా ప్రస్తుతం 95 మంది మాత్రమే ఉన్నారు. బయట ఫుడ్ తెచ్చుకొని తినడం ఇలా జరిగిందని హెచ్ఎం, వార్డెన్‌లు చెబుతుండగా నాణ్యత లేని రంగు మారినా భోజనం తిన్న తర్వాతే అస్వస్థతకు గురైనట్లు విద్యార్థినులు తెలిపారు. ఐదు రోజులైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎలాంటి రిపోర్టు ఇవ్వకపోవడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# పక్షం రోజుల్లో సర్వే పూర్తి..

నిర్మల్,: నిర్మల్ జిల్లాలో ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించేందుకు అధికారులు సిద్ధం అవుతున్నారు. సర్వే నిర్వహణ కోసం అవసరమైన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. ఈ సర్వేలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బందితోపాటు ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వారిని పూర్తి స్థాయిలో భాగస్వాములను చేయనున్నారు. అత్యవసర శాఖలను మినహాయించి, మిగతా అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందిని సర్వే కోసం వినియోగించుకోవాలని తాజాగా ఉ న్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. దీంతో సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2,24,487 ఇండ్లు ఉండగా, ప్రస్తుత లెక్కల ప్రకారం 20 శాతం అదనంగా 2,69,384 ఇండ్లు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. ఆయా ఇండ్లను సర్వే చేసేందుకు 1,796 మంది ఎన్యూమరేటర్లు, 179 మంది సూపర్‌వైజర్లను నియమించారు. ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యూమరేషన్ బ్లాకుగా ఏర్పాటు చేసి దానికి ఒక ఎన్యూమరేటర్‌ను కేటాయించారు. అలాగే సమాచార సేకరణ, పర్యవేక్షణ బాధ్యతలను సూపర్‌వైజర్లు నిర్వర్తిస్తారు. ఎన్యూమరేటర్లు నిర్వహించిన సర్వే వివరాలను సూపర్‌వైజర్లు ర్యాండమ్‌గా తనిఖీ చేసి ఏవైనా లోటుపాట్లు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారాన్ని అందించి వాటిని సరి చేస్తారు. అయితే ఈ సర్వేలో ప్రధాన, ఉప ప్రశ్నలతో కలిపి మొత్తం 75 అంశాలకు సంబంధించిన వివరాలను సేకరించనున్నారు. సేకరించిన కుటుంబాల వివరాలను మండల స్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయనుండడంతో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న వారు,



ఇంకా మిగిలిన అర్హుల వివరాల లెక్క తేలనున్నది. ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలకు ఈ సర్వే కీలకం కాబోతున్నది. కాగా.. ఈ సర్వేను ఈ నెల 6 నుంచి ప్రారంభించి పక్షం రోజుల్లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సమగ్ర సర్వే పూర్తి చేసిన ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యులకు సంబంధించిన సర్వం వివరాలు నమోదు కానున్నాయి. ఇందుకోసం 8 పేజీలతో కూడిన ఫార్మాట్‌లో 56 అంశాలకు సంబంధించిన వివరాలను సేకరించాల్సి ఉన్నది. వాటి ఆధారంగా ఇంటి యజమాని నుంచి పూర్తి వివరాలు తీసుకోనున్నారు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే జరుపగా మళ్లీ పదేండ్ల తర్వాత ప్రస్తుత ప్రభుత్వం ఇంటింటి సర్వే చేయతలపెట్టింది. ఒక వంటగదిని ఆధారంగా చేసుకుని దాని పరిధిలో నివసిస్తున్న కుటుంబ సభ్యులందరినీ కలిపి ఒక కుటుంబంగా గుర్తించనున్నట్లు అధికారులు తెలిపారు.

# అట్టహాసంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



ఉట్నూర్ : గిరిజనులలో సహజ సిద్ధమైన క్రీడాబలం ఉంటుందని ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ అన్నారు. స్థానిక కుమ్రం భీం ప్రాంగణంలో ఐదవ రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాలను ఖానాపూర్, బోథ్ ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, అనిల్ జాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనులు ప్రకృతిలో జీవిస్తారని అందుకే వారికి సహజ సిద్ధమైన బలం ఉంటుందన్నారు. దానికి తోడ్పాటు అందిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. రాష్ట్రం నుంచి జాతీయ స్థాయిలో 47 మంది క్రీడాకారులు పథకాలు సాధించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఏజెన్సీలో జాతర్ల, ఉట్నూర్ క్రీడా పాఠశాలల ఏర్పాటుకు కృషి చేశానన్నారు. ఇటీవల జాతీయస్థాయిలో క్రీడలకు సంబంధించిన కమిటీలో తనకు సభ్యత్వం ఉందని దానిని ఉ పయోగించుకుని మరిన్ని ఏర్పాట్లు చేసే అవకాశాలు పరిశీలిస్తానన్నారు. క్రీడాకారులు ఉన్నత లక్ష్యాలతో కష్టపడితే విజయాలు సాధిస్తారన్నారు. అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏజెన్సీలో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు అధికారులు ప్రపోజల్స్ పంపాలన్నారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. క్రీడాకారులు ఉద్యోగాలు సాధించేందుకు రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. తాము చదువుకునే సమయంలో తిండికి కష్టంగా ఉండేదని పేర్కొన్నారు. కానీ.. నేటి ప్రభుత్వాలు క్రీడాకారులకు మంచి పౌష్టికాహారంతోపాటు షూ వరకు అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సభ్యురాలు ఈశ్వరీబాయి, ఏపీవో వసంత్‌రావు, డీడీ చందన, ఉట్నూర్ డీఎస్పీ నగేందర్ గౌడ్, జిల్లా క్రీడాధికారులు పార్థసారథి, రమేశ్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వరలహరి కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఘంటసాల జయంతి

తెలంగాణ పత్రిక ప్రతినిధి 5 మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా ప్రమాణంలో గల దేవాలయంలో సరళ హరి కల్చరల్ అకాడమీ మ్యూజిక్ టీచర్ మేకల శ్రీనివాస్ చే నిర్వహించబడిన ఘంటసాల జయంతి అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతకాలం ఘంటసాల పాట ఉంటుందని తన పాట ద్వారా ఆయన భావితారాలకు అందించిన భాషనే ఆయన పాట నిలిచి ఉన్నంతకాలం తెలుగు నిలిచి ఉంటుందని పాశ్చాత్య వివాహంలో కొట్టుమిట్టాడుతున్న నేటి తరం వారు ఘంటసాల పాటల ద్వారా తెలుగు భాష మాధుర్యాన్ని,తెలుసుకోగలుగుతున్నారని తెలియజేశారు. అయినా ఓ గొప్ప మానవతావాది సినీ నేపథ్య గాయకుడు తెలుగు తల్లి గారాల సుపుత్రుడు అని తన జీవితమే ఒక సందేశంగా జీవించాడు అని తెలుగు భాషలోని తీయదనాన్ని ఆలపించినవాడు శాస్త్రీయ సంగీతానికి ఉన్నతమైన గౌరవాన్ని తీసుకొచ్చిన ఘనుడు ఘంటసాల అని ఆయన మాటల్లో పొగిడారు. ఈ కార్యక్రమంలో. స్వరలహరి కల్చరల్ అకాడమీ మ్యూజిక్ టీచర్ మేకల శ్రీనివాస్, డీకే ఆంజనేయులు జంగన్న ఈ వీరభద్రయ్య ,భాగన్న గౌడ్ అధ్యక్షులు. రామచంద్రయ్య పల్లెర్ల,రామ్మోహన్,మాధవాచారి చంద్రశేఖర్ శ్రీశైలం శైలజ అనురాధ నాగలక్ష్మి గీతాంజలి అనుష శిరీష అరుణ తదితరులు పాల్గొన్నారు

## నర్సాపూర్ నియోజకవర్గంలో అయ్యప్ప స్వామి మహా బడిపూజ కార్యక్రమం లో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్



(తెలంగాణ పత్రిక) నవంబర్ 4 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరోమెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి క్షేత్రంలో ఇమాంపూర్ గ్రామానికి చెందిన బక్క సత్యనారాయణ గౌడ్ గురు స్వామి నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి నర్సాపూర్ మండలం ముసాపేట్ గ్రామంలో మోహన్ దాస్ గౌడ్ గారి కుమారుడి తొట్టేల మహోత్సవంలో పాల్గొన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, రుస్తుంపెట్ ఎంపిటిసి అశోక్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మాత్, ఆంజనేయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యాడాది ప్రజా పాలన పై విజయోత్సవాల సాంస్కృతిక సారథి కళాయాత్ర



తుంగతుర్తి : డిసెంబర్ 4.( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి : తుంగతుర్తి మండలంలోని సూర్యాపేట జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు మాట్లాడుతూ. తుంగతుర్తి మండలం. రామన్నగూడెం. గాజులగూడెం. దేవునిగుట్ట తండ. గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కు గ్యాస్ సిలిండర్ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు రైతుకు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత కరెంటు యువతకు ఉద్యోగాలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు. ఈ కార్యక్రమంలో. గ్రామపంచాయతీ సెక్రటరీలు, వెంకటేశ్వర్లు,క్రాంతి కుమార్, సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు,గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు,పాలకుర్తి శ్రీకాంత్, దప్పు శంకర్, పోలేపాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపాంగి రాధ, మల్లెపాక శిరీష, గ్రామపంచాయతీ సిబ్బంది,మూడుగ్రామల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## దాడులతో అవినీతిపరుల గుండెల్లో గుబులు

కుమ్రం భీం ఆసిఫాబాద్ : అక్రమ సంపాదనకు అలవాటు పడి ప్రజలను లంచాల కోసం వేధిస్తున్న అధికారుల్లో ఏసీబీ దాడులు దడ పుట్టిస్తున్నాయి. వరుసగా జరుగుతున్న దాడుల్లో లంచాలు తీసుకున్న అధికారులు పట్టుబడు తున్నారు. ఈ అంశం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. జిల్లాలోని జైనూర్ మండలం పోచ్చంలొద్ది గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తిరుపతి(తహసీల్దార్) తో పాటు కార్యదర్శి శేఖర్ రూ.12వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఒకేసారి ఇద్దరు అక్రమార్కు లు ఏసీబీకి పట్టుబడడం ఇదే మొదటిసారి. ఉపాధి పనుల్లో నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ నుంచి రూ.12వేల లంచం తీసుకుంటున్న ఘటనలో తహసీల్దార్‌తో పాటు గ్రామకార్యదర్శి ఏసీబీకి చిక్కడం రెవెన్యూ శాఖలో సంచలనం రేపింది. 6 నెలల క్రితం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పని చేస్తున్న రాజ్యలక్ష్మి ఒకరికి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు రూ.25వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. జిల్లాలో నిర్మించిన జాతీయ రహదారికి సంబంధించి భూ నష్టపరిహారం చెల్లింపులో జరిగిన అక్రమాలపై ఏసీబీ అధికారులు విచారణ చేపట్టి దాదాపు రూ.4కోట్ల అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో ఆరుగురిపై కేసు నమోదు చేశారు. దహేగాం మండలంలో 2013లో అప్పటి తహసీల్దార్ అమృతసాగర్, 2016లో మరో తహసీల్దార్ విశ్వంబర్ లంచాలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు.